సాహితీ
గత వారంలో ప్రచురితమైన పుస్తకాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కేరళలోకి ప్రవేశించిన రాహుల్ పాదయాత్ర 5లో

వచ్చేనెల పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగం

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

11-9-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 222, పేజీలు : 10+6 వెల : 8.00

# పటిష్టంగా సహకార బ్యాంకులు

## ప్రతి రైతు భరోసా కేంద్రానికి ఒక్కో ప్రాథమిక సహకార పరపతి సంఘం

### గ్రామ స్థాయిలో కంప్యూటరీకరణ : సిఎం జగన్




**విజయవాడ, .సెప్టెంబరు10 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సహకార సంఘాలు కీలకంగా మారనున్నాయి. గ్రామాల్లో స్థిరమైన వాణిజ్య వ్యవస్థగాను రూపొందించే దిశలో ప్రభుత్వ కార్యచరణ చేపట్టింది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ వ్యవసాయ పరపతి సంఘాలను తీర్చిదిద్దుతుంది. సమాచార, పౌరసంబంధాలు, సహకార శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి గ్రామీణ వ్యవస్థలో సహకార బ్యాంకింగ్ రంగాన్ని పటిష్టంగా రూపొందించాలని సిఎం జగన్ అధికార యంత్రాం గానికి కీలకాదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంలో ఆయన దాదాపు మూసివేత దిశకు చేరుకున్న కొన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు పూర్వవైభవం తీసుకుని రావాలని సీఎం జగన్ ఆదేశించారు గ్రామాల్లో సహకార పరపతి సంఘాలను బలోపేతం చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఆప్కాబ్ పరిధిలో శక్తివంతంగా ఉన్న జిల్లా సహకారబ్యాంకులతో పాటుగా, దాదాపుగా నిర్వీర్యమవుతున్న బ్యాంకులకు పూర్వవైభవాన్ని తీసుకుని రావాల్సి వుంది. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సహకార బ్యాంకుల్లో అనూ హ్యంగా సాంకేతిక వ్యవస్థ వినియోగం పెరగాలన్నారు. ఈ వ్యవస్థను సునాయాసంగా వినియోగించుకునే దిశలో రైతులకు అవగాహన కలిగించాలనా న్నరు. సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డిసిసిబిలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు. మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.

గతంలో అధికారులు అందించిన నివేదికలను అను సరించి 45శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని 49శాతం మండలాలకు డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్కు అనుసంధానం లేకుండా పోయిం దని గుర్తించామన్నారు. అధికారులు ఈ నివేదికలకు అనుగుణంగా ఎటువంటి చర్యలు తీసుకున్నది, తాజా పరిస్థితులపై కచ్చితమైన ప్రగతి నివేదికలు కావాలనా ఒనరు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్థితిలో ఉండటం సరికాదన్నారు. ఈ వ్యవస్థను పరిపుష్టం చేసి, సహకార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఇందుకు వీలుగా పీఏసీఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు. పీఏసీఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించా లన్నారు. ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సి వుందన్నారు.

రాష్ట్రంలో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను పట ిష్టంగా రూపుదిద్దే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే కార్యరంగాన్ని సిద్ధం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నూతన జీవనాన్ని అందించడంద్వారా మంచి ఫలితాలను సాధించా లని భావిస్తోంది నష్టాల్లో ఉన్న పలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చేందుకు చర్యలుచేపట్టింది. సహకార బ్యాంకింగ్ వ్యవస్థను గ్రామీణ వ్యవసాయరంగానికే పరిమితం కాకుండా, స్థిరమైన. నికర లాభాలతోకూడిన వాణిజ్య వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ≫2



## బ్రిటన్ రాజుగా కింగ్ ఛార్లెస్-3

### ఆధికారికంగా ప్రకటించిన ప్రీవీ కౌన్సెల్

### సార్వభౌమత్వ పరిరక్షణకు కట్టుబడి ఉంటానన్న కింగ్

### హాజరైన కొత్త ప్రధాని లిజ్‌ట్రస్, ఛార్లెస్ కుటుంబ సభ్యులు

**లండన్, సెప్టెంబరు 10:** బ్రిటన్‌రాజుగా ప్రిన్స్ ఛార్లెస్‌ను ప్రకటించారు. కింగ్ ఛార్లెస్3గా ఆయన్ను బ్రిటన్ కొత్త రాజుగా రాజరిక ప్రవేశమండలి శనివారమే ప్రకటించింది. తల్లి రెండో ఎలిజబెత్‌రాణి చనిపోవడంతో వెనువెంటనే వారసుడు చార్లెస్‌ను రాజుగా ప్రకటించారు. శతాబ్దాలుగా వస్తున్న బ్రిటన్ రాజరిక సాంప్రదాయంలో బ్రిటన్‌రాజే సార్వభౌమాధికారిగా ఉంటారు. 73 ఏళ్ల ఛార్లెస్ సింహాసనం అధిష్ఠించేందుకు రాజుగా ప్రమాణంచేసారు. బ్రిటన్ సార్వభౌమత్వపరిరక్షణకు కట్టుబడి ఉంటానని, తన విధులు, ≫2



## సిపిఎస్ రద్దుపై రెండు నెలల్లో ప్రభుత్వ నిర్ణయం

### - మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులకు ఆమోద యోగ్యమైన దిశలోనే ప్రభుత్వం పెన్షన్ విధానాన్ని అమలు చేస్తోందని విద్యాశాఖా మంత్రి, సిపిఎస్ రద్దుపై ఏర్పాటైన మంత్రుల కమిటీ సభ్యులు బొత్స సత్యనారా యణ స్పష్టం చేసారు. ఈ సిపిఎస్ రద్దుపై ప్రభుత్వ నిర్ణయాన్ని రెండు నెలల్లో వెల్లడి చేస్తామన్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతని తెలిపారు. ఉద్యోగులకు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామన్నారు. పెన్షన్ విధా నంలో ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల అమలుకు సాధ్యమైనంత వరకు కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు తమ పార్టీ ఇచ్చిన 100 హామీల్లో సీపీఎస్ రద్దు ఒకటన్నారు. ఇచ్చిన హామీలన్నింటిని నెరవే ర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిపిఎస్‌కు ప్రత్యామ్నాయంగా జీపీఎస్‌ను ప్రతిపా దించామన్నారు. ఈ విషయంలో ఉద్యోగుల అభి ప్రాయాలకు గౌరవమిస్తామన్నారు. సిపిఎస్‌పై తాము తొందరపడి హామీ ఇచ్చామన్నారు. అయిన ప్పటికి ప్రభుత్వం సిపిఎస్ రద్దు వాగ్దానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశాన్ని ఈ ఏడాది చివరి నాటికి పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగులను, ఉపాధ్యాయులను రెచ్చగొట్టేందుకు విపక్షాలు విఫల యత్నాలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తోందన్నారు.

# మళ్లీ అమరావతి మహోద్యమం

## వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మళ్లీ మూడు రాజధానుల బిల్లు?



**సచివాలయం సెప్టెంబర్10, ప్రభాతవార్త:** ఈ నెల 15నుంచి జరగనున్న అసెంబ్లీసమావేశాల్లో మూడు రాజధానులపై బిల్లు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్టు తెలుస్తోంది. తాజాగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి కొడాలి నానిచేసిన వ్యాఖ్యలు బలం చేకూరు స్తున్నాయి. మరోవైపు 29 గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడానికి ఈ నెల 12 నుంచి గ్రామ సభలు నిర్వహించాలంటూ ప్రభుత్వం నోటిఫికేషన్‌ఇచ్చింది. గతంలోనూ మూడు రాజధా నుల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టే మందు తాడే పల్లి, మంగళగిరి, తుళ్లూరు మండలాలను కలిపి కార్పోరేషన్‌గా ఏర్పాటు చేస్తామంటూ గ్రామ సభలు నిర్వహించారు. మరోవైపు రాజధాని అమరావతి రైతులు ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగిం చాలని.. రాజధానిని అభివృద్ధి చేయాలంటూ అమరావతి టు అరసవల్లి పాద యాత్రకు ఈ నెల 12 నుంచి శ్రీకారం చుట్టారు. ఇదే సందర్భంలో అమరావతి పాదయాత్ర ఉత్త రాంధ్రలోని ప్రధాన ప్రాంతాలమీదుగా సాగనుంది. ఈతరుణంలో ఉత్త రాంధ్ర వాసులు అమరావతి మద్దతుదారులపై భౌతికదాడులకుదిగే అవకాశం ఉందనేసాకుతో పాద యాత్రకు అనుమతులకు నిరాకరించింది. దీంతో రైతులు రాష్ట్ర న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో షరతులతో కూడిన అనుమతలు ఇచ్చింది.

గతంలో న్యాయస్థానం టు దేవస్థానం పేరుతో అమరావతి నుంచి తిరుమతి వరకు రాయల సీమలోని పలు ప్రాంతాల మీదుగా పాదయాత్రను చేసి అమరావతి రైతలు తమ వాదనను బలంగా తీసుకెళ్లారు. ఇప్పుడు కూడా కోస్తాంధ్ర జిల్లాలను కలుపుకుంటూ ఉత్తరాంధ్ర వరకు అమరావతి రైతులు తమ వాదనను వినిపించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో అసెంబ్లీ సమావేశాల్లోనే మరోసారి మార్పులతో కూడిన సమగ్రమైన బిల్లును తీసుకొచ్చి మూడు రాజధానులపై వెనక్కి తగ్గబోమని స్పష్టం చేసే అవకాశం ఉంది. ప్రత్యేక రాష్ట్రంగా విడిపోయి 8 సంవత్సరాలు గడిచిన ప్పటికి రాష్ట్ర రాజధాని విషయంలో స్పష్టత రాకపో వడంపై న్యాయస్థానం ఇప్పటికే పలుమార్లు హెచ్చరించింది. మూడు రాజధానులు అంటూ వైఎస్సార్సీ ప్రభుత్వం కూడా మూడేళ్ల నుంచి ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇతర రాష్ట్రాలలోనినగరాలకు ధీటుగా మనం ఒక ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసుకోలేకపోతున్నా మని రాష్ట్ర ప్రజలు సైతం పెదవివిరుస్తున్నారు. రాజధానిపై ఇన్ని పరిణామాల మధ్య రాజధాని అంశం ఎటు దారితీయనుందో అని ప్రజలు గందరగోళానికి గురువుతున్నారు.

### పలువురు ఐఎఎస్‌ల బదలీ..

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మరోపర్యాయం కార్యనిర్వాహణ పరంగా కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. స్టేట్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్‌గా గిరిజా శంకర్, పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా అరుణ్‌కుమార్‌లు బదిలీ అయ్యారు. జీఏడీ కార్యదర్శి పోలా భాస్కర్‌కు ఎపి ప్రభుత్వం అదనపు బాధ్యతలను అప్పగించింది.



## ఉత్తరకోస్తాలో విస్తారంగా వర్షాలు

### బలపడిన అల్పపీడనం

**విశాఖపట్నం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఉన్న అల్పపీడనం శుక్రవారం బలపడి తీవ్ర అల్పపీడనంగా రూపాం తరం చెందిందని, ఇప్పుడు పశ్చిమ మధ్య, అనుకుని వాయువ్య బంగాళాఖాతం వద్ద ఉత్తర ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీర ప్రాంతం వద్ద తీవ్ర అల్పపీడనంగా బలపడిందని, దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపో ఆవరణం వరకూ విస్తరించి ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ తీవ్ర అల్పపీడన ప్రభావంకారణంగా రానున్న 24 గంటల్లో దక్షిణ ఒడిశా- ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరానికి దగ్గర ఉన్న వాయువ్య అనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీద వాయుగుండంగా మారి మరింత బలపడే అవకాశముందని పేర్కొంది. అల్పపీడన ద్రోణి ఇప్పుడు తూర్పు మధ్య అరే బియా సముద్రం, కొంకణ్ తీర ప్రాంతం నుంచి దక్షిణ ఒడిశా ఉత్తర ఆంధ్రప్రదేశ్ ≫2



ఆత్మహత్యలకు వ్యతిరేకంగా ప్రదర్శనను ప్రారంభిస్తున్న డిజిపి కేవి రాజేంద్రనాథ్‌రెడ్డి

## సమస్యలకు పరిష్కారం మరణం కాదు..

### - డిజిపి కెవి రాజేంద్రనాథ్

### ఆత్మహత్యలకు వ్యతిరేకంగా విద్యార్థుల భారీ ప్రదర్శన

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబ కలహాలతోనే ఎక్కువ మంది ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ డీజీపీ కేవీరాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. టీనేజీ యువతపై చదువుపేరుతో పెరుగుతున్న ఒత్తిడి కుడా వారిని ఆత్మహత్యల దిశకు ప్రేరిపిస్తుందన్నారు. జాతీయ నేర గణాంక సంస్థ ప్రకటించిన 2021 లెక్కలు ఈ విషయాన్ని స్పష్టం చేసాయన్నారు. మానసికంగా కృంగదీసే సమస్యలకు ఆలోచిస్తే చక్కటి పరి ష్కారం ఉంటుందన్నారు. చావు ఏ సమస్యను పరిష్కరించలేదన్నారు. అనాలోచిత విధానాలు కుటుంబ వ్యవస్థలను భగ్నం చేస్తాయన్నారు. విజయవాడ నగరంలో పోలీసు శాఖ, ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నగరంలో ఆత్మహత్యలకు వ్యతిరేకంగా భారీ ప్రదర్శన నిర్వహించారు. డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి జెండాను ఊపి ఈ ప్రదర్శనను ప్రారంభించారు. బెంచిసర్కిల్ నుంచి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వరకు వైద్య, నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి పోలీసులు, మానసిక వైద్య నిపుణులు, స్వచ్ఛంధ సంస్థల కార్యకర్తలు. జౌత్సాహికులు ఈ ప్రదర్శనలో పాల్గొ న్నారు. ఆత్మహత్యలకు వ్యతిరేకంగాను, ≫2

## కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 61.32 కోట్లు |
| మరణాలు-65.15 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 5552 |
| మరణాలు - 16 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 106 |
| మృతులు -0 |

# 27 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

## సంతృప్తికరంగా భక్తులకు వాహనసేవల దర్శనం

### అక్టోబర్ 11నుంచి హైదరాబాద్‌లో శ్రీవారి వైభవోత్సవాలు

**తిరుమల,సెప్టెంబరు 10 ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ కారణంగా రెండేళ్ల భక్తుల మధ్య దేవదేవుడు తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు నిర్వహించలేకపోయామని, సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు ఆలయ నాలుగు మాఢవీధుల్లో అంగరంగవైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. నాలుగుమాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఉండే ప్రతి భక్తునికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అక్టోబర్ 11నుంచి 15వతేదీ వరకు ఐదురోజులు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు నిర్వహిస్తా మన్నారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి సేవలను తిలకించి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు.

శనివారం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం సందర్భంగా ముందుగా భక్తులనుద్దేశించి ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రసంగిం చారు. ఈనెల 27వతేదీ నుంచి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 20వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నామన్నారు. ఆ రోజు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశామని ఇఓ తెలిపారు. సెప్టెంబర్ 26వతేదీ రాత్రి 7గంటల నుంచి 8గంటల మధ్య అంకురార్పణ జరుగుతుంది. 27వతేదీ సాయంత్రం 5.15-6.15గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణం, రాత్రి 9గంటల నుంచి 11గంటల వరకు పెద్ద



శేషవాహనసేవ ఉంటుంది. 27వతేదీ సాయంత్రం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ సర్వదర్శనం మాత్రమే అమలుచేయాలని టిటిడి నిర్ణయించిందన్నారు. ≫2

సిఎం జగన్‌తో భేటీ అయిన వాట్సాప్ ప్రతినిధులు 2లో

11-09Pg3exHMNWJQE:Layout 1 9/11/22 12:29 AM Page 1



# ఎటు చూసినా భక్తజనమే!శివనామస్మరణే



శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త బృందం పోటెత్తారు. ఎటు చూసిన భక్త జనమే. శనివారం పాతిక వేల మంది దర్శనం చేసుకున్నట్లు ఆలయాధికారులు వివరించారు. ఆలయంలో ఓ వైపు భక్తుల సందడి మరో వైపు పవిత్రోత్సవాల ముగింపు చోటు చేసుకుంది.ఓ వైపు వారంతం. మరో వైపు పౌర్ణమి సందర్భంగా జనం పోటేత్తారు. ఆలయం అధికారికంగా అందించిన సమాచారం మేరకు పాతికవేల మంది దర్శనం చేసుకుంది.

**జనం జనం జనం**

తిరుపతి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలిసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న ముక్కంటీశుని సన్నిధి శివనామస్మరణతో మార్మోగింది. ఎటు చూసినా భక్త జనంతో నిండింది. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. కొండనిండా జనం ఉండటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలి వచ్చారు. ఉదయం 7గంటలకు రూ.1500ల సర్పదోష నివారణ టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు మధ్యాహ్నాం 9గంటల వరకు నిరీక్షించాల్సి వచ్చింది. ఆలయంలో భక్తుల సంఖ్య పెరగటంతో పసిబిడ్డలు, ముసలి వారి అవస్థలు వర్ణనాతీతంగా మారింది. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ఇఓ వికె సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, మరో వైపు కంచుగడప వద్ద చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు సమీక్షిస్తూ అంతరాలయ దర్శనాన్ని రద్దు చేశారు. అంచనాలకు మించిన భక్తులు రావటంతో ఎప్పటికప్పుడు ఇఓ సమీక్షించుకుంటూ ఆలయంలోని తన ఛాంబర్ నుంచే ఆలయంలోపల ఉద్యోగులకు సూచనలిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలి వచ్చి హారహార మహాదేవుని దర్శించుకున్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం ప్రసిద్ధి చెందాయి.ఈ ఆలయాలకు దేశ నలుమూలల నుంచే కాకుండి విదేశీ భక్తులూ వస్తున్నా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. రెండు రోజులుగా తిరుమలేశుని దర్శనానికి భక్తులు తిప్పలు పడుతున్నారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శించుకొనుటకు కనీసం రెండు రోజులు పడుతుంది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం చేసుకుందామని భక్తులు కదలి వచ్చారు. రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలుకు క్యూలైన్లలో గంటలు కొద్ది నిరీక్షించాల్సి వచ్చింది. క్యూలైన్లలో భక్తులకు కనీస సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడే బదులు తిరుమలలో లా సెల్లార్లు ఏర్పాటు చేస్తే బయటే భక్తులకు కనీస సదుపాయాలు అందించే అవకాశం ఉంటుందని భక్తులు సూచిస్తున్నారు. వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చేభక్తులు ఇబ్బంది పడకుండా సుదర్శనం కోసం ఆలయ ఇఓ, సిబ్బంది సేవలు అభినందనీయం. క్యూలైన్లలోనూ గేట్ల వద్ద సిబ్బంది జవాబుదారి తనంతో పని చేశారు.వచ్చిన భక్తులు క్యూలైన్లలో నిరీక్షించకుండా వేగంగా దర్శనం చేయించారు. సాయంత్రం రాహుకేతుదోష నివారణ మండపాల వద్ద భక్తులు బారులు తీరి కనబడ్డారు.

**సుదర్శనానికి ఏర్పాట్లు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం ఆలయాధికారుల అంచనాలకు మించిభక్తులు రావటంతో ఏర్పాట్లలో సిబ్బంది తలమునకలయ్యారు.అయితే శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో పలు సంస్కరణలు చేపట్టారు. ఇవి సత్ఫలితాలనిస్తున్నాయి. రాహుకేతుదోష నివారణ పూజలు రూ.1,500టిక్కెట్లు కొనుగోలుచేసి పూజలు జరుపుకునే భక్తులకు సుదర్శనం కోసం సమీక్షించారు. వచ్చిన భక్తులు నిరాశ చెందకుండా ఏర్పాట్లు,శిఖర దర్శనం,స్వామి అమ్మవార్ల ఆలయాల వద్ద దర్శనం ఏర్పాటు చేశారు. రూ.200ల టిక్కెట్లు 1586 రూ.50ల టిక్కెట్లు 2287 విక్రయించారు. రాహుకేతుదోష నివారణ పూజలు రూ.500ల టిక్కెట్లు ద్వారా 2862 పూజలు జరిపించుకున్నారు. రూ.750 టిక్కెట్లు కొనుగులో చేసి 1306 పూజలు, రూ.1500ల టిక్కెట్లు ద్వారా 323 రూ.2500లటిక్కెట్లు 266 పూజలు, రూ.5వేల టిక్కెట్లు 85 మంది పూజలు జరిపించుకున్నారు.





ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆత్మహత్యల నివారణపై మాట్లాడుతున్న ఎస్పీ శర్మ

## మనోనిబ్బరంతో ముందుకు సాగండి : ఎస్పీ

### ఏలూరులో ఆత్మహత్య నివారణ దినోత్సవ ర్యాలీ

**ప్రభాతవార్త-ఏలూరు:** క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో తనువు చాలించకుండా మనో నిబ్బరంతో బ్రతికి అనుకున్న లక్ష్యాలను అధిగమించిన నాడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. ఆత్మహత్యలుచేసుకోవాలనుకునే వ్యక్తులు గాని, మహిళలుగాని ఒక్కసారి వారి కుటుంబ సభ్యుల గురించి కూడా పునరాలోచించుకోవాలని సూచించారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఏలూరులోని ఇండియన్ సైకియాట్రిక్ సంస్థ, ఏపి పోలీసు విభాగం సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రం ఆసుపత్రి సైకియాట్రిక్ పిజి విద్యార్థులు, ఏలూరు జిల్లా మానసిక వైద్యుల అసోసియేషన్ సభ్యులతో నిర్వహించిన ఆత్మహత్య నివారణ దినోత్సవ ర్యాలీని ఎస్పీ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. జోరువానలో సైతం పోలీసులు, వైద్యులు కలిపి నగర పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అనంతరం పోలీస్ క్వార్టర్స్‌లో గల పెరేడ్ గ్రౌండ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకోవాలనే వ్యక్తులకు జీవితం విలువ తెలియజేసి వారికి బ్రతకాలనే ఆశ కల్పించే విధంగా ప్రతీ ఒక్కరూ మద్దుతు ఇవ్వాలని కోరారు. నిరాశ, నిస్పృహలతో వుంటూ ఎప్పటికప్పుడు జీవితంపై విరక్తి చెందే మాటలతో ఆత్మహత్య వైపు ప్రేరేపిస్తున్న వారికి తామున్నామనే భరోసా కల్పించి వారికి జీవితంపై అవగాహన కల్పిస్తే క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల నుండి వైదొలిగే అవకాశాలు ఎక్కువగా వుంటాయన్నారు. మానసిక క్షోభకు, లేదా ఇతరత్రా మానసిక వేధనలకు గురవుతూ అంతర్గతంగా మధనపడుతున్న వ్యక్తులుగాని, మహిళలుగాని ఎటువంటి ఆత్మహత్య నిర్ణయాలు తీసుకోకుండా మానసిక వైద్య నిపుణులను సంప్రదిస్తే వారు మంచి సూచనలు, సలహాలు అందించి జీవితం అందంగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన అవగాహన కల్పిస్తారన్నారు.

సమస్యలతో పోరాడుతున్న వ్యక్తులు లేదా మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అప్పుడు విజయాలు సొంతం అవుతాయన్నారు. ప్రతీ సమస్యకు ఆత్మహత్య ఒక్కటే మార్గం కాదని, ఎంతో మంది మేధావులు, పారిశ్రామిక వేత్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నేడు అందరికీ ఆదర్శంగా నిలిచారనేవిషయాన్ని అందరూ గమనించాలని చెప్పారు. మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకోవాలనుకునే ఆలోచన మానుకోవాలని, ఇందుకోసం ప్రజలకు అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో 2003వ సంవత్సరంలో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ)తో కలిసి స్థాపించిందన్నారు. ఈసందర్భంగా ఆత్మహత్య నివారణకోసం అందరితో ప్రతిజ్ఞ చేయించారు.



## భారీ గణనాథునికి గండం!

### విగ్రహం కూలిపోతుందేమోనన్న ఆందోళనలో పోలీసులు

**గాజువాక (విశాఖపట్నం), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలుగు రెండు రాష్ట్రాల్లో అతి పెద్ద వినాయకుడిగా వార్తల్లోకి ఎక్కిన గణనాధుడికి గండం ఏర్పడిందనే చెప్పాలి. గాజువాకలో ఎస్‌వీ ఎంటర్‌టైనర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 89 అడుగుల భారీ వినాయకుడు విగ్రహం కూలిపోతుందనే ఆందోళనలో ఆర్అండ్‌బీ అధికారులను తనిఖీ చేయాలని పోలీసులు కోరారు. దీంతో తనిఖీలు చేపట్టిన ఆర్అండ్‌బీ అధికారులు కూలిపోయేందుకు అవకాశాలు ఉన్నాయని వెంటనే నిమజ్జనం చేయాలని ఉత్సవ కమిటీకి తెలిపారు. ముందస్తు నిమజ్జనానికి తొలుత నిరాకరించిన ఉత్సవ కమిటీ సోమవారం మధ్యాహ్నం నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. రోజూ వేలాది భక్తులు దర్శనాలకు వస్తున్న నేపథ్యంలో ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నట్టు పోలీసులు ఆందోళన చెందుతున్నారు. ఏక్షణం అయిన ఇబ్బంది కలిగే అవకాశం ఉందని కావున 100 మీటర్ల లోపు ఎవరినీ అనుమతించవద్దని పోలీసులు హెచ్చరించారు.

## శ్రీవారి ఆలయం బంగారుతాపడంపై నిర్ణయం!

### త్వరలో ముంబైలో ఆలయనిర్మాణానికి భూమిపూజ : టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన ఆలయం బంగారుతాపడం పనులకు సంబంధించి విధివిధానాలపై ఆలయ అర్చకులు, జియ్యంగార్లు, ఆగమపండితులు అధ్యయనం చేస్తున్నారని, రానున్న పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. నవీముంబై లోని ఉల్వే ప్రాంతంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తామని, ఆలయ ప్లాన్‌కు ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లభించిన తరువాత ఆలయ నిర్మాణానికి ఈ వైదిక కార్యక్రమం చేపడతామన్నారు. శనివారం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం అనంతరం ఇఓ ఏవి ధర్మారెడ్డి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మంతో కలిసి మాట్లాడారు. నవీముంబైలో ఇప్పటికే ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరగాల్సి ఉన్నా, మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల భూమికి నిబంధనల ప్రకారం లీజు పొంది స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ స్థలం



సముద్రతీరంలో ఉండటంతో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్‌జడ్)అనుమతి అవసరం అయ్యిందని అన్నారు. ఇందుకోసం దరఖాస్తుచేశామని, అనుమతి రాగానే ఆలయ నిర్మాణానికి సానుకూలమవుతుందన్నారు. తిరుమలలో ఈనెల 28వతేదీ పరకామణి నూతన భవనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని, ఆధునిక వసతులతో ఏర్పాటుచేశామన్నారు. ఈ భవనంలో కానుకల లెక్కింపును భక్తులు చూసేందుకు వీలుగా రెండు వైపులా అద్దాలు ఏర్పాటుచేశామని ఇఓ తెలిపారు. శ్రీవారి ఆలయం నుంచి హుండీలను బ్యాటరీ కార్లద్వారా పరకామణి భవనానికి తరలిస్తామని చెప్పారు. కానుకలు లెక్కించేందుకు సిబ్బంది క్రింద కూర్చోవాల్సిన అవసరం లేకుండా టేబుళ్ళు, కుర్చీలు ఏర్పాటుచేశామని తెలిపారు. ఇక్కడ కానుకలు భద్రపరిచేందుకు వీలుగా స్ట్రాంగ్ రూమ్‌లు నిర్మించామన్నారు. నాణేలను వేరుచేసేందుకు 2.50కోట్ల రూపాయలతో కాయిన్స్ ఆటోమేటిక్ సెగ్రిగేషన్ మిషన్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఆ తరువాత మరోయంత్రం సాయంతో లెక్కింపు, ప్యాకింగ్ చేస్తామని తెలిపారు. సిబ్బంది కోసం మరుగుదొడ్లు, ఇతర అన్ని సౌకర్యాలు నూతన పరకామణి భవనంలో కల్పించామని చెప్పారు. ఈ నూతన భవనంలో కార్యకలాపాలు మొదలైన తరువాత ఆలయంలోపల ఉన్న పరకామణి స్థలాన్ని ఖాళీచేసి భక్తులు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. 23కోట్ల రూపాయలు విరాళంతో దాత సహకారంతో నిర్మించిన నూతన పరకామణి భవనంలోనే దాతల విభాగం కూడా ఏర్పాటుచేస్తామని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. శ్రీవాణిట్రస్ట్‌పై వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఇఓ విజ్ఞప్తి చేశారు.

## రికార్డుస్థాయిలో వెంకన్న హుండీ ఆదాయం

**తిరుమల,సెప్టెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి నెలవారీ హుండీ ఆదాయం మరోసారి రికార్డుస్థాయిలో చేకూరింది. గడచిన ఆగస్టునెలకు సంబంధించి స్వామివారి హుండీ ద్వారా 140.34కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. కరోనా వైరస్ ప్రభావం లేకపోవడంతో గత ఆరునెలలుగా టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఆరునెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. గత మేనెలలో 130.29కోట్లు రూపాయలు, జూన్‌నెలలో 123.76కోట్లు, జులైలో 139.46కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. వరుసగా వడ్డీకాసుల వెంకన్న నెలవారీ హుండీ ఆదాయం 120-140కోట్లరూపాయలవరకు చేకూరుతోంది. గతనెలలో 22రోజుల హుండీ ఆదాయం అప్పటికే 100.1కోట్లరూపాయలు లభించిన విషయం విదితమే. గత మార్చినెలలో హుండీ ద్వారానే 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌నెలలో 127.05కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. ఏకంగా వడ్డీకాసులవెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే

## పూల వ్యాపారి హత్య కేసులో నలుగురు నిందితులు అరెస్ట్

**ప్రభాతవార్త-ఏలూరు:** పూల వ్యాపారంలో నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశ్యంతో ఒక వ్యక్తిపై ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేసి మృతికి కారకులైన నలుగురు వ్యక్తులను టు టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏలూరు డిఎస్పీ జివి.పైడేశ్వరరావు చెప్పారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు నగరంలోని కొత్తపేట ప్రాంతంలో బోను నాగేశ్వరరావు, పూతి ఆంజనేయులు, బుర్లవారివీధికి చెందిన చల్లా మణికుమార్ అలియాస్ మణికంఠ, గాడివారి వీధికి చెందిన రెల్ల విజయ్ కుమార్‌లు కలిసి పూల వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా వీరి మధ్య వ్యాపార లావాదేవీల కారణంగా సక్యత దెబ్బతినడంతో మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. ఈ తరుణంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంలో వీరి ముగ్గురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో దీంతో ఎలాగైనా విజయ్ కుమార్ అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపధ్యంలో ఈ ఏడాది సెప్టెంబర్ 3వ తేదీన రాత్రి 10.30 గంటల సమయంలో బోను నాగేశ్వరరావు, మణికుమార్ వీరి స్నేహితులైన గాడివారివీధికి చెందిన పూతి ఆంజనేయులు, లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న గాడివారివీధికి చెందిన గాడి అశోక్ కుమార్, బోను దుర్గారావులు గాడివారి వీధిలో గల గౌరీ పరమేశ్వరి ఆలయం వద్ద అందరూ మద్యం సేవిస్తున్న సమయంలో అటుగా వస్తున్న విజయ్ కుమార్‌ని అడ్డుకుని అతనితో ఘర్షణకు దిగి నాగేశ్వరరావు అనే వ్యక్తి ప్రక్కనే వున్న బడ్డీ కొట్టు తాళంతో విజయకుమార్ తల వెనుక భాగంలో కొట్టాడు. అనంతరం మణికుమార్ అదే తాళం కప్ప తీసుకుని విజయ్ కుమార్ తలపై, ముఖంపై విచక్షణారహితంగా దాడిచేశాడు. తర్వాత పూతి ఆంజనేయులు, అశోక్ కుమార్, దుర్గారావులు చేతులు పట్టుకుని విజయ్ కుమార్‌ను ఇష్టానుసారంగా దాడిచేసి పరారయ్యారు. దీంతో విజయ్ కుమార్ ఆ దెబ్బలతోనేఇంటికి చేరుకుని అపస్మారకస్థితిలో ఇంటి ముందు పడివుండటాన్ని గమనించిన భార్య వెంటనే చికిత్సనిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించింది. అనంతరం రంజన ఫిర్యాదు మేరకు టు టౌన్ సిఐ డివి.రమణ ఆధ్వర్యంలో ఎస్ఐ జ్యోతి బసు పర్యవేక్షణలో ఏఎస్ఐ అర్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విజయ్ కుమార్ మృతి చెందాడు. దీంతో కేసును హత్య కేసుగా మార్పు చేసి జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు డిఎస్పీ పైడేశ్వరరావు పర్యవేక్షణలో టు టౌన్ సిఐ రమణ దర్యాప్తు వేగవంతం చేశారు.

## తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తల్లిఒడికి

**తిరుమల, సెప్టెంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ఉత్తరభారత దేశానికి చెందిన కుటుంబంనుంచి బాలుడు తప్పిపోయాడు. తిరుమలలోని ఏఎన్‌సి ప్రాంతంలో ఒంటరిగా తిరుగుతుండటంతో అక్కడి స్వీపర్ లత శనివారం గమనించారు. బాబు విషయాన్ని ఏఎన్‌సి విచారణ కార్యాలయం సిబ్బందికి, విజిలెన్స్ సిబ్బందికి తెలిపారు. ఈ విషయాన్ని ప్రసారసాధనాల ద్వారా తెలియజేయడంతో తల్లిదండ్రులు బాబు ఆధారాలు చెప్పి, ఫోటో చూపడంతో బాబును సురక్షితంగా అప్పగించారు. బాబుకు మతిస్థిమితం లేదని, బాబుకు జబ్బు నయం కావాలనే తల్లిదండ్రులు వెంకన్న దర్శనానికి వచ్చారని చెప్పారు. బాబును అప్పగించిన టిటిడి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీవారి ఆశీస్సులతో మునుగోడు ఎన్నికల్లో..

### యుగతులసీ చైర్మన్ శివకుమార్

**తిరుమల, సెప్టెంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం మునుగోడులో జరుగుతున్న మధ్యంతర ఎన్నికల్లో మునుగోడుకు 30హామీల పేరుతో మేనిఫెస్టోను విడుదల చేశారు. యుగతులసీ ఫౌండేషన్ చైర్మన్ ,యుగతులసీ పార్టీ నేత కె.శివకుమార్ అనుచరులతో కలసి శనివారం తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఎన్నికల్లో ఆ ప్రాంత ప్రజలకు మా పార్టీ గెలిస్తే అమలుచేయనున్న మంచి పథకాలు, సమగ్ర అభివృద్ధికి చేపట్టనున్న కార్యాచరణ, గోమాత విశిష్టత గురించి వివరించేలా మేనిఫెస్టోను ఆలయం ముందు విడుదల చేశారు.

## ముగిసిన పవిత్రోత్సవాలు

### మిగిల్చిన భక్తి భావం



పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా ఆశీర్వదిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదురోజుల పాటు భక్తి భావంతో, శాస్త్రోక్తంగా,స్థానిక ఆచారం మేరకు నిర్వహించిన ప్రాయశ్చిత హోమాలు,పూజలు శనివారంతో ముగిసాయి. ఉదయం నుంచి ఆలయంలో ఓ వైపు వారంతపు భక్తుల తాకిడి మరో వైపు పవిత్రోత్సవాల ముగింపు పూజలతో కిట కిట లాడింది. వేదపండితుల వేద మంత్రాలతో పునీతమైంది. ఐదు రోజుల పాటు ఆలయంలో నిర్వహించిన పూజల్లో క్రమం తప్పక ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ పాల్గొన్నారు. ఒక రోజు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి హాజరయ్యారు. అయితే పూజలు పవిత్రోత్సవాలను దగ్గరుండి నిర్వహించాల్సిన ఇఓన మాత్రం మొక్కుబడిగా పాల్గొనటం చర్చనీయాంశంగా మారింది.ముగింపు కార్యక్రమాలకు కూడా ఇఓ గైరు హాజరు కావటం గమనించదగ్గ విషయమని పలువురు వ్యాఖ్యానించారు.

**శాస్త్రోంగా కార్యక్రమాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతిఏటా పవిత్రోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. ఆలయంలో పూజా పరంగా కానీ,సేవల్లో నిత్యకార్యక్రమాల్లో ఏదైనా తెలిసి తెలియక జరిగిన తప్పిదాలకు నివృత్తిగా 'ప్రాయశ్చిత' పూజలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు శనివారంతో ముగిసాయి. ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలంకార మండపంలో పవిత్రాలను తీసుకొని ఆలయంలోపల ప్రదక్షిణ జరిపారు. భక్తులు హారహార మహాదేవ అంటూ స్తుతిస్తుండగా పవిత్రాలను ఊరేగించారు. పరివార దేవతలకు పవిత్రాలను ఆలయ అభిషేక గురుకుల్ వరదా గురుకుల్ సమర్పించారు. తరువాత యాగశాల వద్ద ఆలయ ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో యాగశాలలో ఏర్పాటు చేసిన కలశాలను ఉద్వాసన చేసారు. ఆ నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకించారు. తరువాత యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమాల్ని నిర్వహించారు. ఆలయంలో పని చేసే అధికారులు, వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, కార్యాలయ సిబ్బంది, ధర్మకర్తల మండలి చైర్మెన్‌తో పాటు సభ్యులకు పవిత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించామన్నారు. ఇక్కడ జరిగే ఏసేవల్లో పవిత్రత ఎంతో అవసరం అన్నారు.భక్తులకు స్వామి అమ్మవార్ల వివిధ సేవలు అందించుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ బోర్డు సభ్యులు మున్నారాయల్, జయశ్యాం రాయల్, కొండూరు సునిత, పసల సుమతి, రమాప్రభ, మల్లికార్జున్ గౌడ్, ఎంపి.శ్రీదేవి, చింతామణి పాండు, నీలా, పార్టీ నాయకులు మార్కెటింగ్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, నరసింహాలు, పిఎం చంద్ర, సూరాగారి సురేష్, గణేష్, హరినాయుడు, శేఖర్, నరసింహులు, ధన, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాత్రికుల వసతి సముదాయాల్లో మరుగుదొడ్లు అపరిశుభ్రం

### 'డయల్ యువర్ ఇఓ'లో భక్తులు

**తిరుమల, సెప్టెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు కొండపై గదులు దొరకడంలేదని, ఆన్‌లైన్‌లో ముందుగా బుక్‌చేసుకోవాలనుకున్నా గదులు లేవని పలువురు భక్తులు అసహనం చెందారు. అంతేగాక తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయాలు(పిఎసి)లో మరుగుదొడ్ల నిర్వహణ అపరిశుభ్రంగా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లనుంచి క్యూలైన్లలోనికి భక్తులను అనుమతించే సమయంలో తోపులాట జరుగుతోందని, ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్లు కలిగివున్నా ఎక్కువ సమయం దర్శనానికి వేచివుండాల్సి వస్తోందని అన్నారు. శనివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన 'డయల్ యువర్ ఇఓ' కార్యక్రమంలో పలువురు భక్తులు పలు సమస్యలు, సూచనలు తెలిపారు. భక్తులు అడిగిన ప్రశ్నలకు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి సంయమనంతో సమాధానమిచ్చారు. విశాఖపట్నం నుంచి నర్సింగారావు, పలమనేరునుంచి శ్రీహరి మాట్లాడుతూ తిరుమలలో వసతి గదులు దొరక్క ఇబ్బందిపడుతున్నామని, ఆన్‌లైన్‌లో కూడా గదులు దొరకడం లేదని, పిఎసిలలో మరుగుదొడ్లు శుభ్రంగా లేవని ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నలకు ఇఓ ధర్మారెడ్డి స్పందిస్తూ తిరుమలలో వసతి గదులు పరిమితంగా ఉన్నందున ,భక్తులందరికీ వసతి కల్పించడం వీలు లేదు. ఆన్‌లైన్‌లో 50శాతం గదులు ఉంచాము. అధిక రద్దీ కారణంగా గదులు రోజుకు రెండుమూడు సార్లు కేటాయించడం జరుగుతోందన్నారు. తమిళనాడునుంచి మారిముత్తు మాట్లాడుతూ గత మూడునాలుగునెలలుగా భక్తుల లైన్లు అధిక దూరం ఉంటున్నాయని, ప్రత్యేకదర్శనం టిక్కెట్లు తీసుకున్నా ఎక్కువసమయం దర్శనానికి వేచివుండాల్సి వస్తోందని, క్యూలైన్లలో తోపులాట ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. దీనిపై సమాధానంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి తిరుమలకు భక్తులు రద్దీ



అధికంగా వుందని, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులు వైకుంఠం-1 ద్వారా,సర్వదర్శనం భక్తులు వైకుంఠం 2 ద్వారా ఆలయంలోనికి ప్రవేశిస్తారన్నారు. అధికసమయం బయట ఉన్న భక్తులకు దర్శనం చేయించడానికి రెండు లైన్లు వైకుంఠం 1లో కలుస్తాయన్నారు. హైదరాబాద్‌నుంచి శ్రీహరి మాట్లాడుతూ తిరుమల ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా వున్నపుడు భక్తులను ధ్వజస్తంభానికి కుడివైపు నుంచి ఆలయంలోనికి పంపిస్తున్నారని, దీనివల్ల అప్రదక్షగా వెళ్లి స్వామివారిని దర్శించుకోవలసి వస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు ఇఓ సమాధానంగా ఎడమవైపు నుంచి భక్తులను అనుమతించేలా చూస్తామన్నారు. ఆదోని నుంచి వీరన్న మాట్లాడుతూ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదం వడ్డించే విధానంలో మార్పుచేయాలని, అన్నం వృధా కాకుండా చూడాలని కోరారు. ఇందుకు ఇఓ సమాధానంగా తిరుమలలో రోజుకు లక్షమందివరకు భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్నామని, అన్నం వృధాకాకుండా చూస్తామని తెలిపారు. వరంగల్‌నుంచి వినయ్ మాట్లాడుతూ యాదాద్రిలో అభివృద్ధిచేసినట్లు తిరుమలలో కూడా చేయండని కోరారు. ఈ ప్రశ్నకు ఇఓ ధర్మారెడ్డి స్పందిస్తూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా తిరుమలలో సౌకర్యాలు టిటిడి కల్పించింది. తిరుమలలో లేనివి యాదాద్రిలో ఉన్న సౌకర్యాలు, అభివృద్ధి ఏదేని ఉంటే పరిశీలిస్తామన్నారు.

10-9Pg4:Layout 1 9/10/22 12:57 AM Page 1



వార్త

బలమే జీవనం
బలహీనతే మరణం.
-జెరిమిటేలర్

# ఒత్తిడికి గురిచేస్తున్న విద్యావిధానం!

'మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవాడు మహర్షి' అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోయారేమోననిపిస్తున్నది. పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో అంధకారం అలుముకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒక వ్యాపార రంగంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. కరోనాకాలంలో ఇతర రంగాలతోపాటు విద్యారంగంపై కూడా ఆ రక్కసి తీవ్ర ప్రభావమే చూపింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యారు. ఇక పద్ధతి, క్రమంలేకుండా పాలకులు తీసుకుంటున్న నిర్ణయాలు కూడా విద్యాప్రమాణాలను అంతకంతకు దిగజార్చుతున్నాయి. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అందుకు అవసరమైన జీవనోపాధికి ఉపయోగపడే విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైందని చెప్పడం లేదు. దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగంలో విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా యేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూనే ఉన్నారు. కానీ విద్యాబోధన ప్రమాణాలు ఆశించిన మేరకు జరగడం లేదు. ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? దారి తప్పుతున్న విద్యారంగాన్ని ఎలా సక్రమ మార్గంలో పెట్టాలనే ఆలోచన పాలకులు అప్పుడప్పుడు ప్రకటనల ద్వారా వ్యక్తం చేస్తున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. అన్నింటికంటే పాఠశాలల్లో, కళాశాలలలో ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెప్తున్నారు? బోధనా సిబ్బందితో ఇతర పనులు ఏమేమీ చేయిస్తున్నారు. అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షక యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే చదువు రాదనే అభిప్రాయం బలంగా ఉంది. రెక్కాడితేకానీ డొక్కాడని రోజువారీ కూలీలు సైతం ఏ మాత్రం అవకాశం ఉన్నా ప్రైవేట్ విద్యవైపు మొగ్గుచూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారు సైతం మరోమార్గం లేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారే తప్ప ఏమాత్రం అవకాశం ఉన్నా మమ్మీ, డాడీ చదువులు చదివించేందుకు వెనుకాడడం లేదు. దీనిని అవకాశంగా తీసుకొని కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ బస్సులు, గదులు, తదితర ఆకర్షణలు చూపి మధ్యతరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువుకు కూడా వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రాథమిక విద్య పరిస్థితే ఇలాఉంటే ఇంటర్మీడియేట్ విద్య కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్యపాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు వారధిగా ఉంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఈ దశలోనే పాలకులు కూడా ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన పటిష్టమైన విధానం ఉండాలి. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే పార్టీలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. పరీక్షలు సమర్థవంతంగా లీక్‌కు అవకాశం లేకుండా నిర్వహించలేకపోతున్నారు. అంతేకాదు కనీసం తప్పులు లేకుండా ప్రశ్నాపత్రాలు ఇవ్వలేకపోతున్నారంటే ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో చెప్పకనే చెబుతున్నది. ఎంసెట్ పరీక్షాపత్రాల్లో పొరపాట్లు దొర్లుతున్నాయంటే ఏమనుకోవాలి. ఎంసెట్ విధానంలో కూడా ఎన్నో మార్పులు చేశారు. ఎంసెట్ పరీక్షలనే ఎత్తివేయాలని ఒకదశలో ప్రతిపాదన ముందుకు తెచ్చారు. ఆనాటి ప్రభుత్వం ఒక కమిటీని కూడా నియమించింది. ఆ కమిటీ కొన్ని నిర్దిష్టమైన సూచనలుచేసింది. ఇంటర్ సిలబస్‌బోధన, పరీక్షావిధానాలను పటిష్టపరిచి పేపర్ లీకేజీలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలన్నీ అమలుపరిచి పరీక్షలపట్ల విద్యార్థులు, వారితల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కలిగించాలని స్పష్టంగా పేర్కొంది. ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలను కూడా రూపుదిద్దాలని, అందుకు అవసరమైన వనరులు కల్పించాలనే ఎన్నో సూచనలు చేసింది. కానీ అవేమీ పట్టించుకున్న దాఖలాలు లేవు. మరోకపక్క పిల్లల చదువులపై తల్లిదండ్రుల ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగామారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలస వచ్చి దొరికిన చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చేకొద్దిపాటి జీతంలో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. ఇక ఈ పోటీలో పిల్లలపై పెరుగుతున్న ఒత్తిడి అంతాఇంతా కాదు. ఈ మానసిక ఒత్తిడి, అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక యేటా పదుల సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొత్త చట్టాలు, కొత్త విధానాలు తీసుకురాకపోయినా పర్వాలేదు. ఉన్న చట్టాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి.



మనిషి జీవితంలో ధైర్యం పాత్ర అమోఘమైనది. ధైర్యమున్న చోటికి రావడానికి భయానికే భయం.

మహాత్మాగాంధీ



విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.

డబ్ల్యు ఎమర్సన్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

**ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంతమేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చూపెట్టారు. గుజరాత్ పాలసహకార సంఘాలఉత్పత్తి ఆనాడు రెండువందల నలభైఏడు లీటర్లు. ఇప్పుడది దాదాపు నాలుగువందల కోట్లలీటర్లకు చేరింది. ప్రపంచంలో భారీగా పాలఉత్పత్తి చేసి భారతదేశానికి ఖ్యాతి గడించింది. అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించిన క్షీర విప్లవం వల్ల దేశంలో కోట్లాదిమంది రైతుకుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డారు. ఒకనాడు ఆయన ఉండటానికి చిన్న ఇల్లుకూడా ఇవ్వడానికి ఇష్టపడని గ్రామస్తులకు ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోయినా ఆ బాటలో పయనించే దిశగా పాలకులు చర్యలు చేపడితే అవసరం మేరకు పాలఉత్పత్తి పెరిగి కల్తీబెడద తగ్గిపోతుంది.**

దామెర్ల సాయిబాబ

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయస్సుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడు తున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. ప్రపంచ పాలవ్యాపారాన్ని శాసించే న్యూజిలాండ్ దేశపు ముఖ్య కంపెనీ విక్రయించే పాలపొడిలో గతంలో ఒకసారి డిసెండ్‌మైండ్ (డీసీడీ) అనే రసాయనికం కన్పించడంతో నివ్వెర పోయారు. ఆ దేశప్రభుత్వం ఆగమేఘాల మీద నష్టనివారణ చర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించగలిగారు. ప్రపంచంలో అనేక దేశాలలో పాలల్లో కల్తీ ప్రమాదకర స్థాయికి చేరుకుందనే చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా వచ్చాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయ స్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తు న్నారని చెప్పమంటూ నిగ్గతీసి అడిగింది. ఈ దురాఘాతాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికార గణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం కూడా దేశవ్యాప్తంగా ముప్ఫైశాతం పైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారగణాలే అంగీకరిస్తున్నాయి. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్టు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీఎత్తున కల్తీ జరిగినట్లు ఎఫ్ఎఫ్ఎస్ఎ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు

## ఒక్క మాట

కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక ఎనభైశాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచే గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనం లో నడుస్తున్న డెయిరీలు నష్టాల బాటలో మూసివేతకు దగ్గరకు చేరుకున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ పాల నిల్వలకు ఆనాడు దేశంలో సదుపాయం లేకపోవడంతో పాలపొడిని తయారు చేస్తేనే వర్షాకాలంలో మిగులు, ఎండాకాలంలో కొరతను అధిగమించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించవచ్చుననే అభిప్రాయాలు ఆనాడే వెల్లడయ్యాయి. నెదర్లాండ్ నుంచి కంపెనీ ప్రతినిధులు మన దేశానికి వచ్చి అప్పటి దేశ పరిస్థితులను పరిశీలించి బహిరంగ మరుగుదొడ్ల వల్ల వాతావరణం అంతా బ్యాక్టీరియాతో కలుషితమైందని, ఆవుపాలు తప్ప గేదె పాలతో కండెన్స్‌పాలను తయారు చేయలేమని నిస్సహాయకత వ్యక్తం చేశారు. ఆనాడు సర్దార్‌వల్లభాయ్ పటేల్ జోక్యంతో కురియన్ రంగప్రవేశం చేసి గేదె పాలతో పాశ్చాత్యదేశాలకు దీటుగా కండెన్స్‌పాలను తయారు చేశారు. నిజం చెప్పాలంటే భారతదేశంలో క్షీర విప్లవానికి నాంది పలికిన వ్యక్తి కురియన్. ఇక్కడ కురియన్ గురించి కొంత ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కేరళ రాష్ట్రానికి చెందిన కురియన్ అమెరికాలో చదువుపూర్తి చేసుకొని గుజరాత్‌లో ఆనంద్ అనే గ్రామంలో ఒక చిన్నపరిశ్రమలో ఉద్యోగిగా చేరారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సహచరుడు అయిన కేశవ్‌భాయ్‌పటేల్ కురియన్‌లో దాగివున్న అసాధారణ ప్రతిభను గుర్తించి అప్పటికే తమ గ్రామంలో నష్టాల ఊబిలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘ నిర్వహణకు సహకరించమని అభ్యర్థించారు. ఆయన ప్రవేశంతో ఆ పాలసంఘాల రైతుల ఆర్థికపరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఒక పాల ఉత్పత్తి ఉద్యమంగా గుజరాత్ రాష్ట్రమంతా విస్తరించి ఢిల్లీకి చేరింది. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ కూడా కొంతవరకు ప్రోత్సాహం అందించారు. ఆ తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ విషయం తెలుసుకొని క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకునేందుకు ఆ గ్రామంలోని రైతు ఇంటికి వెళ్లాడు. కానీ ఆ రైతుకు తనఇంటికి వచ్చింది ఎవరో తెలియదు. ఆ రాత్రి శాస్త్రి రైతు ఇంట్లోనే ఉండి ఆ కుటుంబానికి మొత్తానికి తానే రొట్టెలు చేసి ఇచ్చాడు. అలా వారిని మాటల్లోకి దింపి పాల ఉత్పత్తిలోని సాధకబాధకాలు ఎలావారు విజయపథంలో నడిచింది తెలుసుకున్నారు. మరుసటిరోజు ఉదయం అధికారులువచ్చి శాస్త్రిని కలిసేవరకు తమ ఇంటికి వచ్చింది, తమతో గడిపింది దేశ ప్రధాని అనే విషయం ఆ రైతుకుకానీ, గ్రామ ప్రజలకు తెలియదు. అక్కడ పరిస్థితులు గమనించిన శాస్త్రి జాతీయస్థాయిలో నేషనల్ డెవలప్‌మెంట్ బోర్డును స్థాపిస్తానని, దానికి నేతృత్వం వహించేందుకు ఢిల్లీకి రమ్మని, ఎంత బతిమాలినా కురియన్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. తాను అక్కడికి రాలేనని, వచ్చినా ఉపయోగం ఉండదని, అక్కడ అధికారులు తప్ప రైతులు ఉండరని కురియన్ శాస్త్రికి సూటిగా చెప్పారు. దాంట్లోని వాస్తవాన్ని గ్రహించి లాల్ బహదూర్‌శాస్త్రి నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఢిల్లీలో కాకుండా కురియన్ ఉంటున్న ఆ గ్రామంలోనే నెలకొల్పి సారథ్యం ఆయనకు అప్పగించారు. ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంత మేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చూపెట్టారు. గుజరాత్ పాలసహకార సంఘాల ఉత్పత్తి ఆనాడు రెండువందల నలభైఏడు లీటర్లు. ఇప్పుడది దాదాపు నాలుగువందల కోట్ల లీటర్లకు చేరింది. ప్రపంచంలో భారీగా పాల ఉత్పత్తి చేసి భారతదేశానికి ఖ్యాతి గడించింది. అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించినక్షీర విప్లవం వల్ల దేశంలో కోట్లాది మంది రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డారు. ఒకనాడు ఆయన ఉండటానికి చిన్న ఇల్లు కూడా ఇవ్వడానికి ఇష్టపడని గ్రామస్తులకు ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోయినా ఆ బాటలో పయనించే దిశగా పాలకులు చర్యలు చేపడితే అవసరం మేరకు పాల ఉత్పత్తి పెరిగి కల్తీ బెడద తగ్గిపోతుంది. ●

# కొత్త శిఖరాలు తాకిన భారత్-బంగ్లా ఒప్పందాలు

ఐ.ప్రసాదరావు

సెప్టెంబర్ ఆరవ తేదీన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా భారత్ పర్యటనలో భాగంగా మనదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో జరిగిన సమావేశంలో ఇరుదేశాలకు ఉపయోగకరమైన అనేక విషయాల్లో కీలక ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా కుషియారా నీటి సరఫరా విషయంలో కీలక ఒప్పందం కుదిరింది. ఉమ్మడి దేశాల సరిహద్దుల వెంబడి 54నదులు ప్రవహిస్తున్నాయి. ఇటువంటి విషయాల్లో మరింత చర్చలుజరిగితే ఇరువైపులా ప్రజానీకానికి ప్రయోజనం ఉంటుంది. ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక సహకారం, వాణిజ్యం వంటి విషయాలు, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు చర్చలు జరిపారు. వీరి ఇరువురి చర్చలు ఫలవంతమై ముఖ్యంగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకొనుట ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉమ్మడి సరిహద్దులోని కుషియారా నది నీటి విషయంపై మన జలశక్తి మంత్రిత్వశాఖ, బంగ్లాదేశ్ జలమంత్రిత్వశాఖ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో సదరన అసోం ప్రజలకు, బంగ్లాదేశ్‌లోని షిల్‌హత్ ప్రజలకు ప్రయోజనం ఉంటుంది. బంగ్లాదేశ్ రైల్వే సిబ్బందికి శిక్షణ ఇచ్చుల, రైల్వే టెక్నాలజీలో సహకారం, భారత్‌లో ఉన్న బంగ్లాదేశ్ న్యాయ సిబ్బందికి శిక్షణ ఇచ్చుట. మన సి.యస్.ఐ.ఆర్ బంగ్లాదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రీయల్ రీసెర్చ్ మధ్య శాస్త్ర సాంకేతిక సహకారం అందించుకొనుట. అంతరిక్ష సాంకేతిక రంగంలో సహకారం, ప్రసార సహకారం, మన ప్రసార భారతి, బంగ్లాదేశ్ టెలివిజయన్ మధ్య అవగాహన ఒప్పందం, 1320మెగావాట్స్ మైత్రిథర్మల్ విద్యుత్ కేంద్రం ఆవిష్కరణ, రూప్సా వంతెన ప్రారంభం, 312 మిలియన్ల అమెరికన్ డాలర్లతో బిరోల్-రాధికాపూర్ మధ్య నిర్మించదలచిన ఖుల్నా దర్శన్ రైల్వేలైన్ లింక్ ప్రాజెక్టు మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొనుట ద్వారా భారత్-బంగ్లా ఒప్పందాలు నూతన శిఖరాలు తాకాయి. ఇంకా ఐ.టి రంగం, అణుఇంధన రంగం, విద్యుత్ ట్రాన్స్‌ఫర్మేషన్ లైన్లు వేయడం వంటి విషయాల్లో కూడా చర్చలు జరిపారు. వరదల నియంత్రణకు సంబంధించి భారత్ అనేక సూచనలు చేస్తుంది. ముఖ్యంగా ఉమ్మడి శత్రువు ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించారు. ఇక వ్యాపారపరంగామరెంతో అభివృద్ధి గతసంవత్సరం నుండి కొత్తపుంతలు తొక్కుతోంది. గత సంవత్సరం 2021లో 18 బిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇండియా ఇప్పటికే సుమారు 9.5బిలియన్ల అమెరికన్ డాలర్ల రుణం ఇచ్చింది. తీస్తా రివర్ సమస్య కూడా త్వరలోనే పరిష్కారం దొరుకుతుంది అని షేక్‌హసీనా ఆశాభావం వ్యక్తంచేశారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన సైనికులు, క్షతగాత్రులైన కుటుంబ సభ్యులకు తన తండ్రి పేరున 'ముజుబ్ స్కాలర్షిప్‌లు' మంజూరు చేస్తాం అని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల మయన్మార్ నుంచి వస్తున్న రోహ్యాంగీలకు నివాసాలు ఏర్పాటు విషయంలో భారత్ సహాయం చేయాలని షేక్ హసీనా కోరారు. అదే సమయంలో మన ప్రధాని ఢాకాలో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని తెలిపారు. సరిహద్దు దేశాలు మధ్య సత్సంబంధాలే కీలకం అని గ్రహించాలి. ●

# తెలుగు సాహితీ దిగ్గజం విశ్వనాథ



రమాప్రసాద్ ఆదిభట్ల

సంప్రదాయానికి, సనాతన ధర్మానికి, సంస్కృతీ సమున్నతను ఆపాదిస్తూ సాహితీ విలువల ఆలంబనంతో సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన సాహితీ విరాణ్మూర్తి కీర్తిశేషులు కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ. 'సుడులు తిరుగు వరద హోరు/ విశ్వనాథ కలం జోరు/ ఎడతెగక ఎగసిపారు/ అతనిలోని కవిత యేరు' అని అనడం ఏమాత్రం అతిశయోక్తికాదు. తెలుగు సాహిత్యం నిలిచి ఉన్నంత కాలం, తెలుగు భాష వెలుగులు జిలుగుతున్నంతకాలం, తెలుగు సాహితీ లతామతల్లి విరబూస్తున్నంతకాలం, తెలుగు సాహితీ సుగంధాలు విరాజిల్లుతున్నంత కాలం, నిలిచి ఉండే సాహితీ మేరునగ శిఖరం కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ. 20వ శతాబ్దంలో ఆంధ్ర సాహిత్యానికి ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యానికి పెద్దదిక్కు విశ్వనాథ సత్యనారాయణ. విశ్వనాథ సత్యనారాయణ గారిని 'దేశమంతా పట్టనంతటి మహాకవి' అంటారో సాహితీ విమర్శకుడు, 'విశ్వనాథ వారి రచనలన్నీ చదివి అర్థం చేసుకునేందుకు, ఓ జీవిత కాలం చాలదంటాడు మరొకాయన. ప్రముఖ సాహితీ విమర్శకులు జి.వి సుబ్రహ్మణ్యం 'ఆధునికాంధ్ర జగత్తులో విశ్వనాథ ఒక విరాణ్మూర్తి. వచన కవిత్వం వినా ఆయన చేపట్టని సాహితీ ప్రక్రియ లేదు' అంటారు. పద్యకావ్యాలు, గేయకావ్యాలు, నవల, నాటకం, చరిత్ర, చిన్న కథలు, విమర్శ, శతకాలు, వ్యంగ రచనలు, తాత్త్విక రహస్యాల రచనలు, సామాజికతత్వ రచనలు వగైరా అన్ని ప్రక్రియల్లో తమ ముద్ర చూపి సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన సాహితీ వశిష్టులు విశ్వనాథ సత్యనారాయణ. శతాధిక పుస్తకాలు రాసి తన ప్రత్యేకత చూపిన సాహితీ శ్రేష్టుడు విశ్వనాథ సత్యనారాయణ. పద్యం రాసినా, గేయం రచించినా, నాటకం రాసినా, చరిత్ర ఆధారిత రచనలు చేసినా, శతకాలు రచించినా, మహాకావ్యం విరచించినా తనదైన ఒక వ్యక్తిత్వం విశ్వనాథలో ప్రతిబింబిస్తుంది. శబ్దంలో, సమాసంలో, వాక్కులో, వాక్యంలో, భావనలో, భాషణంలో, భూషణంలో, వ్యక్తీకరణలో, విషయ ఘాడతలో, అభివ్యక్తీకరణలో, భావంలో, భావనలో, భాషలో, శైలిలో, శిల్పనా చాతుర్యంలో, నుడికారంలో, పదప్రయోగంలో, దర్శనంలో, విమర్శనంలో, ఓ విలక్షణత, ఓ ప్రత్యేకత విశ్వనాథలో కనిపిస్తుంది. ఈయనకు పాశ్చాత్య సాహిత్యం అంటే పడదని అనుకుంటారు కొందరు. షేక్స్పియర్, మిల్టన్, షెల్లీ రచనలంటే వల్లమాలిన అభిమానం విశ్వనాథకు. ఆసాంతం పరిశీలించేరు. పఠనాసక్తి పరిశీలనాసక్తి ఆంగ్ల గ్రంథాల మీద. రాసేవి సంస్కృత, ఆంధ్ర గ్రంథాలు. 'విష్ణుశర్మ, ఇంగ్లీష్ చదువులు' వ్యంగ విశ్లేషణా రచన, ఆంగ్ల వ్యాకరణం మీద విశ్వనాథకు ఉన్న పట్టును చెప్పకనే చెబుతుంది. విశ్వనాథ సత్యనారాయణగారి మార్గంఅబేధ్యమైనది. ఎవరికీ సాధ్యం కానంతటి దుర్భేద్యమైనది. విశ్వనాథ గారి గురువు చెళ్లపల్లి వెంటకశాస్త్రి గారు విశ్వనాథ వారి మార్గం గురించి 'విశ్వనాథ మార్గం నా మార్గం కాదు. నా తాత ముత్తాతలందే మార్గమూ కాదు. ఇంకేదో మార్గమనాలి. సామాన్యం దనరాదు. అని అంటారు.



విశ్వనాథ సత్యనారాయణ

'దూషణ భూషణ తిరస్కరాలు, తిట్లూ, దీవెనలు, స్తోత్రాలు, పొగడ్తలు, దారిద్ర్యం, ఐశ్వర్యం, కష్టాలు, వినోదం, విషాదం ఇలాంటి వాటికి అతీతుడు విశ్వనాథఅనంటారు చతుర్వేదుల లక్ష్మీనరసింహం. 1895 సెప్టెంబర్ పదిన కృష్ణా జిల్లా నందమూరులో పార్వతి, శోభనాద్రి దంపతులకు జన్మించారు. సాహిత్య ప్రపంచంలో కవిసామ్రాట్ అనే బిరుదు పొందిన ఏకైక వ్యక్తి విశ్వనాథ. ఈయన 1970లో పద్మభూషణ్ పురస్కారం పొందేరు. ఆంధ్ర విశ్వవిద్యాలయం 1964లో కళాప్రపూర్ణ పురస్కారం ప్రదానం చేసింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం డి.లిట్ పట్టా ఇచ్చి సత్కరించింది. 1962లో 'విశ్వనాథ మధ్యాక్కరులు'కు కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. 1942 సంక్రాంతినాడు గుడివాడలో గజారోహణ సన్మానం పొందేరు. తపాలాశాఖ విశ్వనాథ వారి పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. విశ్వనాథ సత్యనారాయణగారు రాసిన 'శ్రీ మద్రాయణ కల్పవృక్షం' కావ్యానికి1971లో జ్ఞానపీఠ్ అవార్డు పొందేరు. తెలుగులో మొదటి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ వారే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థానకవిగా నియమించి విశ్వనాథవారిని గౌరవించింది. ఈయన రాసిన ఇతర రచనల్లో వేయిపడగలు, ఏకవీర, కిన్నెరసాని పాటలు విశ్వనాథకు బాగా పేరు తెచ్చాయి. మాజీ ప్రధాని పి.వి నరసింహారావు సహస్రఫణ్, పేరిట వేయి పడగలు నవలను హిందీలోకి అనువదించేరు. 'మా గురువుగారిలా (విశ్వనాథవారిలా) ఏ పనినైనా ఓ ఉపాసనలా' చేయాలంటారు స్వర్గీయ ఎన్టీఆర్. విశ్వనాథ బహుచమత్కార సంభాషణా చతురులు. చమక్కులు విసరడంలో అందెవేసిన చేయి. ఓ సందర్భంలో విశ్వనాథ వారికి జ్ఞానపీఠ్ అవార్డు వచ్చినందుకు నేను పొంగిపోవడం లేదు. నోబెల్ బహుమతి విశ్వనాథకు రానందుకు ఏడుస్తున్నాను అని శ్రీశ్రీ అన్నారు. దానికి సమాధానంగా నోబెల్ బహుమతి శ్రీశ్రీ కోసం రిజర్వ్ చేయబడింది అని విశ్వనాథ అనడం, విశ్వనాథ సందర్భ శుద్ధిని తెలియచేస్తుంది. అలాగే ఓ సభలో స్వర్గీయ ఎన్టీఆర్ నేనింతటి వాడిని అవడానికి మా గురువులు విశ్వనాథ వారే కారణం అని అంటే తర్వాత మాట్లాడిన విశ్వనాథ 'మా రామారావు ఎంతో వాడిని అయ్యేనని అంటున్నాడు. ఎంతటి వాడయ్యేడో నాకు తెలీదు. ఎంతో అయ్యేనని అంటున్నాడు కాబట్టి ఒప్పుకుందాం. అని చమత్కరించేరు. అదే సభలో ఘంటసాల గారి గురించి 'ఘంటసాలది అమర గానం అంటారు. నాకు భూ లోకగానమే తెలీదు. మరి అమరగానం గురించి నాకెలా తెలుస్తుంది? అని చమక్కు విసిరేరు. విశ్వనాథ ముక్కుసూటి మనిషి. మనసు నవ్యాతి నవ్య నవనీతం. జాతీయ భావం తీవ్రంగా ఉండేందుకు ఆరోగ్యకరమైన ప్రాంతీయభావం ఎంతోకొంత అవసరం. సాహిత్యం గానీ, శిల్పంకానీ జాతీయమై ఉండాలి. విజాతీయం కారాదు. అనేవారు విశ్వనాథ. తనలాంటి రసావతార ధిషణాహంకార సంభార దోహల బ్రహ్మమయమూర్తి శిష్యుడు అయినాడనే కీర్తి, నన్నయకు, తిక్కనకు లేదని, ఆ కీర్తి తనగురువు చెళ్లపల్లి వారికే దక్కిందని, అన్యోపదేశంగా తనప్రతిభా విశేషాన్ని తానే చెప్పుకునే సంపూర్ణఆత్మవిశ్వాస మూర్తివిశ్వనాథ. అయితే ఆయనకున్న అహంకారానికి ఇది పరాకాష్ఠ అనేవారూ లేకపోలేదు. విశ్వనాథను సాంప్రదాయవాది, చాంధసుడనీ, గతకాలమే మేలు వచ్చుకాలము కంటెన్' అనేవాడనీ, సిద్ధాంతరీత్యా, విశ్వనాథ దృక్పథాన్ని తీవ్రంగా విమర్శించిన మహాకవి శ్రీశ్రీ కూడా తెలుగు సాహిత్యంలో విశ్వనాథ మహోన్నత స్థానాన్ని కీర్తించేరు. అనంతంగా తన సాహితీ ప్రతిభను అద్వితీయ రీతిన ప్రదర్శించిన విశ్వనాథసత్యనారాయణ 1976 అక్టోబర్ 18 గుంటూరులో సాహితీ సాహితీమాత ఒడిలో సేదతీరేరు. ●

## ప్రజావాక్కు



### ల్యాండ్ లీజింగ్

ల్యాండ్ లీజింగ్ విధానాన్ని సవరించకపోతే రైల్వే భూముల్లో కార్గో టెర్మినల్స్ ఏర్పాటుపై కార్పొరేట్ సంస్థలు పెద్దగా ఆసక్తి చూపలేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం పి.యం గతిశక్తి యోజనకు నిధులు సమకూర్చుకునేందుకు రైల్వే వస్తువులను లీజ్‌కు ఇవ్వాలనే నిర్ణయం వెనుక కార్పొరేట్ శక్తుల కుట్ర దాగి ఉంది. ఈ పాలసీ ప్రకారం భూమిలీజు అద్దెను మార్కెట్ విలువలో ఆరుశాతంగానిర్ణయించారు. లీజుఐదుసంవత్సరాలకు మాత్రమే ఇవ్వబడింది. ప్రభుత్వంవారి డిమాండ్‌కు అంగీకరించింది. లీజు అద్దెను మార్కెట్‌విలువలో1.5శాతం తగ్గించింది. ఇది మును పటి రేటులో నాలుగో వంతు. 2022 సెప్టెంబరు ఏడున ప్రకటించిన సవరించిన పాలసీ ప్రకారం లీజు వ్యవధి ఏడు రెట్లు పెరిగి35ఏళ్లకు పెరిగింది. వచ్చే ఐదేళ్లలో 300 కార్గోటెర్మినల్స్‌ను అభివృద్ధిచేయనున్నట్లుప్రభుత్వం ప్రకటించింది.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### పోయేది నాయకులే పార్టీ కాదు

రాష్ట్రవిభజన జరిగాక చాలా మంది నాయకులు కాంగ్రెస్‌పార్టీని వీడిపోయారు. వీరిలోచాలామంది మాజీముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితులు. ఆయనకి వీరాభిమానులు. ఆయన ప్రచారం చేయడం వల్ల గెలిచిన వారు ఆయన ఇచ్చిన పదవులను అనుభవించిన వారు, ఇప్పుడు టి.ఆర్.ఎస్, బిజెపిల్లో చేరి ఆపార్టీ నాయకులకు గొడుగులు పడుతున్నారు. వారికి భజన బృందంలా తయారయ్యారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఉత్తరాది రాష్ట్రాలలోను కాంగ్రెస్ సీనియర్లు పార్టీని వీడిపోతున్నారు. అయితేపార్టీని వీడిపోతున్న ఈ నాయకులకి ఏమాత్రం జనాకర్షణ లేదు. సొంతంగా గెలిచే సత్తా అంతకన్నాలేదు. ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీల దయాదక్షిణ్యాలు వారిపై మెండుగా ఉండేవి. అందువల్లనే ఎమ్మెల్యేను, ఎంపి మంత్రులు కాగలిగారు. కాంగ్రెస్‌పార్టీ ఈ నాయకులకి పార్టీలోను ప్రభుత్వంలోను ఎంతో ప్రాధాన్యతను కల్పించింది. వీరికి ఎన్నో విధాలుగా ఉపయోగపడింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### గడప గడపకు వెళ్లి ప్రయోజనం ఏముంది?

గడపగడపకు వెళ్లనిమంత్రులు, ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వెళ్లివారిని ప్రజలు సమస్యల ఏకరువుతో ఉక్కిబిక్కిరి చేస్తున్నారు. అలా వెళ్లిన నేతలు సమాధానం చెప్పకలేక నీళ్లు నములుతున్నారు. అవే పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. మరల ముఖ్యమంత్రిగారు పత్రికలపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఏతావాతా వెళ్లినా ప్రభుత్వానికి చెడ్డపేరే వస్తుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ట్యూటర్లు లేక అవస్థలు

రాష్ట్రవ్యాప్తంగా వేలాది విద్యార్థులు వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ తరగతుల వసతి గృహాల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. విద్యార్థులు పాఠశాలల నుంచి వచ్చిన తర్వాత సాయంత్రం ప్రత్యేకంగా చదువుకుంటారు. ఈ సమయంలో విద్యార్థులకు వచ్చే సందేహాలను ట్యూటర్లు నివృతిచేస్తారు. సాధారణంగా విద్యార్థులు గణితం, భౌతికశాస్త్రం, ఆంగ్లంలో వెనుకబడి ఉంటారు. ఈసబ్జెక్టులపై పట్టు సాధించడానికి, నూరు శాతం ఉత్తీర్ణతకు ట్యూటర్లు ఉపయోగపడతారు. పాఠశాలలు ప్రారంభమై రెండునెలలు దాటినా ట్యూటర్ల నియామకం జరగలేదు. ఇందుకోసం వీరికి గౌరవ వేతనంగా నెలకు రూ.1500 చెల్లిస్తారు. ఈ మొత్తానికి ఎవరూ ముందుకు రావడంలేదు. ట్యూటర్ల గౌరవవేతనంపెంచినియామకాలు చేపట్టాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బీడు భూములుగా మారే ప్రమాదం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజధాని అమరావతి భూములు బీడు భూములుగా మారే అవకాశం ఉంది. రాజధాని రైతులు పొలాలను ప్రభుత్వానికి అప్పగించిఉద్యమాలను చేపడుతుంటే ప్రభుత్వం అభివృద్ధిని చేపట్టక పొలాలను గాలికి వదిలేయడంతో వేలాది ఎకరాల భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే నిర్మించినభవనాలు ఉపయోగంలో లేక అన్యాక్రాంతంగా ఉండే పొలాలు కంప చెట్లతో నిండిపోతున్నాయి. రైతులకు ప్రభుత్వం కౌలుచెల్లిస్తున్నారు. మరి పొలాల్లో ఎవరూ పండించకబీడు భూములను తలపిస్తున్న ఎవరూపట్టించుకోవడంలేదు. అసెంబ్లీ, హైకోర్టు తప్పనిర్మాణాలు జరగడం లేదు.

-డి.చాంద్‌భాషా, కర్నూలు

### సి.బి.ఐ. విచారణ కోరండి

కుటుంబసభ్యులపై అవినీతి ఆరోపణలు వస్తేముఖ్యమంత్రి గారు మంత్రివర్గ సమావేశం పెట్టి మంత్రులను ఎదురుదాడి చేయమనడం విచిత్రంగా ఉంది. వాస్తవానికి అలాంటి ఆరోపణలు వస్తే సి.బి.ఐ విచారణ కోరి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి. అదిరాజమార్గం. ఎదురుదాడి చేయడం వలన దోషులు నిర్దోషులు కాలేరు. అసలు మంత్రుల విశ్వసనీయత అంతంత మాత్రం. వారికి తమతమ శాఖలపై పట్టే లేదు. ఇకవారు చేసే ఎదురుదాడి సత్ఫలితాలు ఇవ్వకపోగాప్రజల్లో మరిన్ని అనుమానాలకు తావిస్తుంది. దివంగత రాజశేఖర్‌రెడ్డిగారయితే ఖచ్చితంగా సి.బి.ఐవిచారణ కోరేవారు. సి.బి.ఐ విచారణ తప్పనిసరి చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

11-09Pg5:Layout 1 9/11/22 12:32 AM Page 1



# భయపెడుతున్న మహమ్మారి కరోనా

## 61.32 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు - 65.15 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, సెప్టెంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సగటున ప్రతి పదిలక్షల జనాభాలో వైరస్ సోకుతున్న ప్రజానీకం కూడా పెరుగుతున్నారు. శనివారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 61.32కోట్లమందికి వైరస్‌సోకి 65.15 లక్షలమంది చనిపోయారు. మరో 41,907 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 59.15 కోట్లకుపైగానమోదుకాగా మరో 1.51 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.32 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.08 లక్షలమంది చనిపోయారు. మరో 9057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.73 కోట్లకుపైగానమోదుకాగా మరో 39.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.51 కోట్లకు కరోనాకేసులుపెరిగాయి. వాటిలో 15.29 లక్షలవరకూ మరణాలున్నాయి. రికవరీలు 10.91 కోట్లకుపెరిగితే మరో 44.53 లక్షలకేసులు ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో కొనసాగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి. ఆసియా దేశాల్లో మొత్తం 18.62 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.72 లక్షలమంది చనిపోయారు. మరో 12,093 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.91కోట్లవరకూ నమోదుకాగామరో 56.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు అధికారులు వెల్లడించారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.38 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.27 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.19 కోట్లకుపైగా ఉంటే మరో 5.55 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లకుపైగా కేసులునమోదయ్యాయి.

20,030 వరకూ మరణాలుసంభవించాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,65,255 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# దేశం ఎదుగుదలను చూసి గర్వపడుతున్నా



## ప్రధానమంత్రి నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: దేశంల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో రెండు రోజుల సెంటర్-స్టేట్స్ సైన్స్ క్లాన్ కేవ్‌ను విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారత్ 46వ స్థానానికి ఎదిగిందని, 2015లో 81వ స్థానంలో ఉండగా, అతి తక్కువ కాలంలో 25 స్థానాలు ఎగబాకిందని గుర్తుచేశారు. అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతున్న తీరు చూసి ఎంతో గర్వపడుతున్నాలన్నారు. శాస్త్రవేత్తలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించాలని, రాష్ట్రాల్లో అవసరం మేరకు సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లను నిర్మించడంలో రాష్ట్రాలు తమ వంతు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోరారు. రాష్ట్రాల్లోని ఉన్నత విద్యాసంస్థల్లో ఇన్నోవేషన్ ల్యాబ్‌ల సంఖ్యను పెంచాలన్నారు. శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారా స్థానిక సమస్యలకు సైన్స్ ఆధారిత పరిష్కారాలను కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు. 2014 నుంచి సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో గణనీయంగా పెట్టుబడులు పెరిగాయన్నారు. అన్ని రంగాల్లో భారత్‌ను పరిశోధన, ఆవిష్కరణల ప్రపంచ కేంద్రంగా మార్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధనలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో గృహాలు, వ్యవసాయం, ఆర్థిక వృద్ధికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించాలన్నారు. జై జవాన్, జై కిషణన, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే నినాదంతో నేటి నయా భారత్ ముందుకు సాగుతుందన్నారు. నేడు భారత్ నాల్గవ పారిశ్రామిక విప్లవానికి నాయకత్వం వస్తోందన్నారు. మన శాస్త్రవేత్తల విజయాలను పండుగగా జరుపుతకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు.

## పాములతో బెదిరిపోతున్న బెంగళూరు వాసులు

**బెంగళూరు, సెప్టెంబరు 10:** భారీ వర్షాలకు డ్రైనేజీలే పొంగిపొర్లి, ముంపునకు గురైన బెంగళూరు వాసులు ఇప్పుడు పాములతో హడలిపోతున్నారు. ఇళ్లను శుభ్రం చేసుకునే క్రమంలో పాములు, ఎలుకలు బయటపడుతున్నాయి. వాటిని బయటకు పంపించేందుకు ఇరుగుపొరుగు, నిపుణుల సాయం కోరుతున్నారు. గత రెండు రోజుల్లోనే నగర వ్యాప్తంగా పాము కాట్ల కేసులు వందల సంఖ్యలో వెలుగు చేసినట్లు బెంగళూరు మిర్రర్ తెలిపింది. బెంగళూరులోని చాలా ఆసుపత్రుల్లో యాంటీ స్నేక్ వీనమ్ సెరమ్ ఇంజెక్షన్ల నిల్వలు కూడా అయిపోయాయి. ఒకేసారి భారీ సంఖ్యలో పాము కాటు కేసులు రావడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. బాప్టిస్ట్, బౌరింగ్, సేంట్ జాన్స్ హాస్పిటల్స్‌లో యాంటీ స్నేక్ వీనమ్ ఇంజెన్ల నిల్వలు ఎక్కువగా ఉంటుంటాయి. ఈ ఆసుపత్రులు ఎక్కువగా పాము కాటు కేసులను ట్రీట్ చేస్తుంటాయి. ఇక్కడ కూడా ఇంజెక్షన్లు అందుబాటులో లేకుండా పోయాయి. రక్త పింజర, కోబ్రా, కట్ల పాము, కామన్ క్రైట్ రకాలు ఎక్కువగా బెంగళూరులో కనిపిస్తుంటాయి. వర్షపు నీటికి చాలా వరకు కొట్టుకుపోగా, మిగిలిన పాములు, ఎలుకలు ఇళ్లల్లోకి చేరిపోయాయి. కొన్ని రోజులుగా ఆహారం లేకపోవడంతో ఇవి దాడి చేసే గుణంతో ఉంటాయని నిపుణులు అంటున్నారు.



## బ్రిటన్ మహారాణి ఎలిజబెత్-2 నాటి పర్యటనతో చరిత్రలో నిలిచిన దేవరయాంజాల్ గ్రామం

**సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** గత 38సంవత్సరాల క్రితం దేవరయాంజాల్ గ్రామానికి బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్ రెండవ మహారాణి విచ్చేయటం, ఆ గ్రామం చరిత్రలో నిలిచిందని చెప్పవచ్చు. ఆమె దేవరయాంజాల్‌లో 20నవంబరు1983సంవత్సరంలో బ్రిటన్ రెండవ మహారాణి ఎలిజబెత్ పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆ గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంను సందర్శించి శ్రీస్వామి వారిని దర్శించుకుని ఆమె పూజలు చేశారు. అయితే గురువారం రాత్రి బ్రిటన్ రెండవ మహారాణి ఎలిజబెత్ పరమపదించారని ఈ విషయం తెలుసుకున్న దేవరయాంజాల్ గ్రామస్తులు కలత చెందారు. నాడు ఆమె పర్యటించిన స్మృతులను,జ్ఞాపకాలను గ్రామస్తులు, నాయకులు స్మరించుకున్నారు. ఆమె మరణం పట్ల దేవరయాంజాల్ గ్రామం పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నాడు బ్రిటన్ ఎలిజబెత్ రెండవ మహారాణి దేవరయాంజాల్ గ్రామాన్ని సందర్శించి దేశంలోనే దేవరయాంజాల్ గ్రామాన్ని చరిత్రకు ఎక్కించారని అప్పటి గ్రామ సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపి ఆత్మకుశాంతి కల్గించాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అయితే భారతదేశంలో 10రోజుల పర్యటనలో భాగంగ ఆమె దేవరయాంజాల్ గ్రామాన్ని సందర్శించారు. అయితే దేశంలో హైదరాబాద్ చేరువలో ఒక గ్రామంలో పర్యటించనున్నట్లు నెల రోజుల ముందుగా ఆమె తెలుపటంతో హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్న నాటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్ గ్రామాన్ని ప్రభుత్వం ఎంపిక చేయటం జరిగింది. దీంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావును కలిసి దేవరయాంజాల్ గ్రామానికి బ్రిటన్ ఎలిజబెత్ రెండవ మహారాణి విచ్చేస్తున్నారని గ్రామాభివృద్ధికి నిధులు ఇవ్వాలని కలిసి కోరగా 10లక్షల రూపాయలు మంజూరు ఇచ్చారని దేవరయాంజాల్ గ్రామ అప్పటి సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దేవరయాంజాల్ గ్రామంతో మాజీ సిఎం ఎన్‌టి రామారావుకు సినిమాషూటింగ్‌లతో సంబంధం ఉండి గ్రామానికి కూడ ప్రాధాన్యత ఇచ్చినట్లు కూడ తెలిపారు. వెంటనే గ్రామాన్ని నాటి సిఎస్, జిల్లా కలెక్టర్ గ్రామాన్ని పర్యటించి పనులు వేగవంతంగ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవటం జరిగిందని చెప్పవచ్చు. ఆమె 20నవంబరు 1983లో దేవరయాంజాల్ గ్రామాన్ని క్వీన్ ఎలిజబెత్ రెండవ మహారాణి పర్యటించి గ్రామంలో నిర్మాణాలు జరిగిన వీకర్‌సెక్షన్ కాలనీని, షాపింగ్ కాంప్లెక్స్‌ను, ఎస్సీకమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. అదే విధంగ గోబర్‌గ్యాస్‌ను, బయోగ్యాస్‌ను ఎలిజబెత్ రెండవ మహారాణి ప్రారంభించారు. దేవరయాంజాల్ గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంబోత్సవాల శిలాఫలకాలు ఉండి ఆమె పర్యటన గుర్తింపును ఇప్పటికీ ఇస్తున్నాయి. సుమారు 70ఏళ్ల పాటు ఎలిజబెత్ 2 మహారాణి పాలన కొనసాగటం, ఆమె హయాంలో 1983నవంబరు 20వ తేదీన శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్‌ను సందర్శించటం చారిత్రాత్మకమని స్థానికులు భావిస్తున్నారు. అయితే దేవరయాంజాల్ గ్రామంలో బ్రిటన్ రెండవ మహారాణి ఎలిజబెత్ మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని నాటి సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డితో పాటు, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, మాజీ ఉసర్పంచు టి.శంకర్‌గౌడ్, నాయకులు పి.లక్ష్మినారాయణ, హరిగోపాల్, పలువురు తెలియజేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5552, మృతులు,16

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,44,87,703

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5552కేసులు నమోదయ్యాయి. 16మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,87,703కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,13,294మంది కోలుకోగా 46,270మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందారు.

## పోలీస్‌స్టేషన్‌లోనే సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఎఎస్ఐ ఆత్మహత్య

**చండీఘర్, సెప్టెంబరు 10:** పోలీస్‌స్టేషన్‌లోనే ఒక ఎఎస్ఐ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని చనిపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. పైగా తన చావుకు కారణం తనపై అధికారి మాత్రమేనని ఒక విడియోరికార్డుచేసి అనంతరం కాల్చుకుని చనిపోయినట్లు తేలింది. సతీష్‌కుమార్ అనే ఈ ఎఎస్ఐ హోషియార్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో పోస్టింగ్ పొందారు. తాండా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ ఓంకార్‌సింగ్ ఒక తనిఖీ సందర్భంగా తనను దూషించినట్లు ఆ విడియోలో వెల్లడించాడు. తనను అలా దూషించి అవమానించడం కంటే తనను ఒక్కసారిగా కాల్చి చంపాలని కూడా చెప్పానని విడియోలో చనిపోయేముందు ఎఎస్ఐ వెల్ల డించాడు. ఎస్‌హెచ్‌ఒ తాను ఇచ్చిన జవాబు లతో సంతృప్తి చెందకపోవడం వల్లనే ఇలా జరిగిందని స్టేషన్ సిబ్బంది పేర్కొన్నారు. పంజాబ్ హర్యానా హైకోర్టులో ఉన్న కేసుల వివరాలను ఎస్‌హెచ్‌ఒ కోరారు. తాను వెంటనే ఒక్కకేసు మాత్రమే ఉందని, అంతేకాకుండా ఇతర కేసుల వివరాలను సంబంధిత దర్యాప్తు అధికారులనుంచి తీసుకుంటున్నట్లు చెప్పానన్నాడు. దీనితో వెంటనే తనపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ దూషించాడని, అంతేకాకుండా తనపై రికార్డు బుక్‌లో ఫిర్యాదును నమోదుచేసాడని అన్నాడు. ఈసంఘటనతోనే తాను ఇక చనిపోవాలని భావించానన్నాడు. ఈ సంఘటనతో ఎస్‌హెచ్‌ఒను దర్యాప్తు నిమిత్తం మరొక పోలీస్‌స్టేషన్‌కు బదలీ చేసారు.

# రాహుల్ ది భారత్ తోడో యాత్ర: బిజెపి ఫైర్

## క్రైస్తవ మతగురువు వ్యాఖ్యలే నిదర్శనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత్ బిజెపి సాగిస్తున్న విద్వేష రాకీయాలకు నిరసనగా కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రపై అధికార పార్టీ విమర్శల దాడి సాగిస్తోంది. తమిళనడులో రాహుల్ యాత్రలో భాగంగా ఓ క్రైస్తవ మతగురువు చెప్పిన మాటల్ని లక్ష్యంగా చేసుకుని బిజెపి ఆయన్ను టార్గెట్ చేస్తోంది. భారత్ జోడో యాత్రలో వివాదాస్పద క్రైస్తవ మతగురువు జార్జ్ పొన్నయ్యతో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సమావేశం కావడంపై బిజెపి విమర్శలు మొదలుపెట్టింది. దీనిపై కాంగ్రెస్ కూడా తీవ్రస్థాయిలో మండిపడుతోంది. విడియోలో క్రైస్తవ గురువో యేసు నిజమైన దేవుడు..శక్తిలా కాదు' అంటున్న విడియో వైరల్ అవుతోంది. దీంతో బిజెపి విమర్శలు సాగిస్తోంది. రాహుల్ గాంధీ, జార్జ్ పొన్నయ్య టెట్-ఎ-టెట్ విడియోను ట్విట్టర్‌లో షేర్ చేస్తూ బిజెపి అధికార



ప్రతినిధి షెహజాద్ పునావాలా కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీని కలిసిన జార్జ్ పొన్నయ్య శక్తే కాదు ఇతర దేవుళ్లెవరూ లేరు ఏసు ఒక్కరే దేవుడు' అని చెప్పారు. ఈ వ్యక్తి హిందూ ద్వేషంతో ఇంతకుముందు అరెస్టయ్యాడని బిజెపి ఆరోపిస్తోంది. భారత మాత యొక్క మలినాలు మనల్ని కలుషితం చేయకూడదు కాబట్టి నేను బూట్లు ధరిస్తాను. భారత్ టోడో చిహ్నాలతో భారత్ జోడో? అంటూ పూనావాలా సెటైర్లు వేశారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్, ఉద్దేశపూర్వకంగా ఈ విడియోల బిజెపిని తిడుతూ ఆడియో మార్ఫింగ్ చేశారని పేర్కొంది. రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర విజయవంతమవుతుందని భయపడి కాషాయ పార్టీ 'ద్వేషపూరిత కర్మాగారం' 'అపచారం' లో మునిగిపోయిందని ఆరోపించింది. బిజెపి ద్వేషపూరిత కర్మాగారం నుంచి ఒక దారుణమైన ట్వీట్ హాల్ చల్ చేస్తోంది. ఆడియోలో రికార్డయిన దానికి ఎలాంటి సంబంధం లేదు. భారత్ జోడో యాత్ర విజయవంతంగా ప్రారంభించిన తర్వాత ఇంత భారీ స్పందన వచ్చిన తర్వాత మరింత నిరాశాజనకంగా మారిన విలక్షణమైన బిజెపి అల్లరి ఇది అని కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ ట్వీట్ చేశారు.

# మహిళాపోలీస్‌పై కమిషన్ ఛైర్‌పర్సన్ ఆగ్రహం

**ఛండీఘర్, సెప్టెంబరు 10:** భార్యాభర్తలమధ్య జరిగిన వివాదంపరిష్కారంలో పోలీస్ చర్యలపట్ల తీవ్ర అసంతృప్తిచెందిన హర్యానా మహిళా కమిషన్ ఛైర్మన్ రేణుభాటియా ఒక మహిళా పోలీస్ అధికారిపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆ అధికారి తన నివేదికను వినిపించబోతుండగా బయటికిపో అంటూతీవ్ర స్వరంతో హెచ్చరించడంతో మహిళా పోలీస్ అధికారి కూడా తామేమీ అవమానం పొందడానికి ఈసమావేశానికి రాలేదని ఎదురుతిరగడంతో పోలీసులు ఆమెను బయటికి పంపించాలంటూ ఆదేశాలు జారీచేసారు. అదే సమావేశానికి హాజరైన కొందరుమహిళా అధికారులు ఆమెకు సర్దిచెప్పి బయటికి పంపించేసారు. అయితే ఈసంఘటన సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో మహిళా కమిషన్ ఛైర్మన్ వివరణ ఇచ్చుకున్నారు. మీరు ఆతడిని మూడుసార్లు కొట్టారు. ఆ యువతిని మీరు మూడుపర్యాయాలుపరీక్షలుజరిపారు. బయటికిపో ఇకపై నువ్వేమి చెప్పినా నేను వినేదిలేదు అంటూ ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు. దీనిపై సంబంధిత పోలీస్ అధికారి తీవ్రనిరసన వ్యక్తంచేయడంతో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆమెను బయటికి తీసుకెళ్లండి ఆమెపై శాఖాపరమైన విచారణచేయండి అంటూ ఆదేశించారు. భార్యాభర్తల వివాదం పరిష్కరించడంలో మహిళా అధికారి



వ్యవహారశైలిపైనే మహిళా కమిషన్‌ఛైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారని తెలుస్తోంది. అఈనంతరం ఆమె మాట్లాడుతూ ఈకేసులోభర్త భార్యపట్ల కమిషన్, పోలీస్‌ల ఎదుటే అనేకసార్లు అసభ్యంగా ప్రవర్తించాడని, ఆతడు భార్యను వదిలించుకోవాలనిచూస్తున్నాడని, ఆరోగ్యంగా లేదని సాకులు చెప్పాడని భాటియా వెల్లడించారు. ఇద్దరికీ వైద్యపరీక్షలునిర్వహించాలనిచూసామని, మహిలకు మూడుసార్లుపరీక్షలుజరిగినా భర్త పరీక్షలకు రాలేదని తెలిపారు.

విచారణ అధికారి కూడా భర్తను తీసుకురావడంలో విఫలం అయ్యారన్నారు. దీనిపై ఆ మహిళా అధికారిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించినట్లు రేణుభాటియా తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే వ్యవస్థలో నూతన శకం

## 12 నుంచి సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు డివిజన్లలో 130 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తనున్న రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ నెల 12 నుంచి నూతన శకం ఆరంభం కానుంది. రైల్వే పరిశోధన సంస్థ అయిన ఆర్‌డిఎస్‌ఓ ప్రమాణాలకు అనుగుణంగా రైలు మార్గాన్ని వంతెనలను, సిగ్నల్, టెలికాం, పటిష్టం చేయడంతోపాటు జరమని దేశపు అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో కూడిన కోచింగ్ ( ప్రయాణికుల) రైళ్ల వేగాన్ని గంటకు 130 కిలోమీరట్ల వేగంతో నడిపేందుకు సంబంధించిన ఆదేశాలను ఉన్నతాధికారులు జారీ చేశారు. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో.. బల్హార్షా-విజయవాడల మధ్య 451.5 కిలోమీరట్లు, సికింద్రాబాద్-ఖాజీపేటల మధ్య 130.53 కిలోమీటర్లు, విజయవాడ డివిజన్ పరిధిలో గూడూరు-విజయవాడల మధ్య 254.99 కి.మీ., గుత్తి-రేణిగుంటల మధ్య 280.95 కిలోమీటర్ల లోని ఎగువ, దిగువ రైలు మార్గాలపై ఈ నెల 12 సోమవారం నుంచి గంటకు 130 కిలోమీర్ల వేగంతో రైళ్లు పరుగెత్తనున్నాయి. ఇందుకు సంబంధించి రైలు మార్గం, వంతెనలు, సిగ్నల్, టెలికాం, విద్యుదీకరణ విభాగాలలో తీసుకున్న పటిష్టమైన భద్రత చర్యలతో రైల్వే పరిశోధన సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా పటిష్టంగా ఉండటంతో ఈ మార్గాలలో గంటకు 130కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు రైల్వే భద్రతా కమిషనర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఈ మార్గాలలో ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ తొలి సారిగా 130 కిలోమీర్టల వేగంతో రైళ్లను నడుపనుంది. ఇదిలా ఉండగా, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్, సిగ్నల్, టెలికాం, లోకో రన్నింగ్, ట్రాఫిక్ రన్నింగ్ తదితర విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది విధుల నిర్వహణను నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించేలా తగు చర్యలు తీసుకుంటూ, పర్యవేక్షించాల్సి ఉంది.

## అక్టోబర్‌లో పిఎస్‌ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగం

### - షార్‌ను చేరుకున్న యూకే ఉపగ్రహాలు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి పీఎస్‌ఎల్‌వీ సీ-54 ఏర్పాట్లు మొదలయ్యాయి. అక్టోబర్‌లో ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను ఇందులో అమర్చి అంతరిక్ష కక్ష్యకు చేరవేస్తారు. ఇటీవల స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగం విఫలమైన నేపథ్యంలో భారత్‌కు ఎంతో కలిసివచ్చిన పీఎస్‌ఎల్‌వీ రాకెట్‌ను ప్రయోగించి విజయాన్ని దక్కించుకోవాలని శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 34 ఉపగ్రహాలను భద్రత ఏర్పాట్ల మధ్య షార్‌కు తరలించారు.



# సరిహద్దుల్లో చైనాకు భారత్ షాక్

## దేశ సరిహద్దులకు సులభంగా చేరుకోవడానికి నీటిలో అతి పొడవైన వంతెన

**చైనా, సెప్టెంబరు 10:** అరుణాచల్ ప్రదేశ్ తనదేనంటూ పదే పదే కవ్వింపులకు పాల్పడుతున్న చైనాకు భారత్ ఊహించని షాక్ ఇచ్చింది. 60 టన్నుల బరువుండే భారీ యుద్ధ ట్యాంకులను కూడా తట్టుకొని దేశ సరహద్దులకు సులభంగా చేరుకోవడానికి నీటిలో అతి పొడమైన వంతెనను నిర్మించింది. భారత సైన్యంలో ఉండే టి-72, అర్జున్ లాంటి భారీ యుద్ధ ట్యాంకులను ఈ వంతెన ద్వారా సరిహద్దుల్లోకి సులభంగా తీసుకుపోవచ్చు. కీలకమైన సమయాల్లో సైనికులను తరలించడానికి కూడా ఈ వంతెన ఉపయోగపడుతుంది. మొత్తం 9.15 కిలోమీటర్ల పొడవుంటే ఈ సేతు అస్సాం-అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతోంది. అస్సాంలోని తిన్‌సుకియా జిల్లా దక్షిణ దిక్కులో ఉన్న ధోలా నుంచి ఉత్తర దిక్కులో ఉన్న సాదియా గ్రామాన్ని కలుపుతూ ఈ వంతెనను భారత ప్రభుత్వం నిర్మించింది. బ్రహ్మపుత్ర నదికి ఉపనదిగా ఉన్న లోహిత్‌పై నిర్మించడంలో దీనిని ధోలా సాదియా బ్రిడ్జిగా పిలుస్తారు. నీటిలో స్తంభాలపై నిర్మించిన ఈతి పొడవైన వంతెనగా ఇది రికార్డు సృష్టించింది. దేశ రక్షణకు కీలకంగా ఉండడంతో పాటు రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు సమయాన్ని కుదించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. అస్సాంకు చెందిన రచయిత, నటుడు, నిర్మాత భూపేన్ హాజారికా పేరును ఈ వంతెనకు పెట్టారు. భూపేన్ హాజారికా సేతుగా నామకరణం చేసింది. హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ వెయ్యి కోట్ల రూపాయల వ్యయంతో దీన్ని నిర్మించింది. 2011 నవంబరులో నిర్మాణాన్ని ప్రారంభించి 2017లో పూర్తిచేసింది. ఈ వంతెన వల్ల అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రకృతి దృశ్యాలను వీక్షించడానికి, బౌద్ధారామాలను చూడాలనుకునేవారు ఈ వంతెన మీదగా ప్రయాణం చేయవచ్చు.

తిన్‌సుకియాకి 17 కిలోమీటర్ల దూరంలోని బెల్ టెంపుల్ ఉంది. ఇక్కడ కొలువైన పరమ శివుడికి ఒక గంట బహూకరిస్తే కోర్కెలు నెలవేరతాయన్నది భక్తుల నమ్మకం. ఇక్కడ ఉన్న పెద్ద మర్రిచెట్టుకు గంటను కట్టి భక్తులు తమ కోర్కెలు ఆ భగవంతుడికి విన్నవించుకుంటారు.

## నకిలీ గేమింగ్ యాప్ ప్రమోటర్ల నుండి రూ.17.32 కోట్లు స్వాధీనం

### కోల్‌కతాలో ఇడి బృందాల దాడుల్లో బయటపడిన ఘరానా దోపిడీ



**న్యూఢిల్లీ, కోల్‌కతా, సెప్టెంబరు 10:** మనీలాండరింగ్ విచారణలో భాగంగా కోల్‌కతాకు చెందిన మొబైల్ యాప్ కంపెనీ ప్రమోటర్ల నుండి శనివారం దాదాపు రూ.17.32 కోట్లు స్వాధీనం చేసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. ఒక పడకపై రూ.500 నోట్లకట్టలు, విడిగా ఒక కవర్‌లో రూ.2,000, 200 నోట్లు ఉన్న ఒక ఫొటోను ఫెడరల్ ఏజెన్సీ విడుదల చేసింది. ఇ నగ్గెట్స్ పేరుతో గేమింగ్ యాప్ ఆరు ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలిందని ఇడి చెప్పింది. అమిర్‌ఖాన్ అనే అతను మరికొంతమందితో కలిసి ప్రమోటర్‌గా గుర్తించబడుతున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఒక నివేదికలో పేర్కొంది. వీరి వద్ద చేసిన సోదాల్లో దొరికిన రూ.17.32కోట్ల నగదు ఉందని ఇడి చెప్పింది. 2021 ఫిబ్రవరిలో ఈ కంపెనీ, ప్రమోటర్లపై కోలకతా పోలీసులు మనీలాండరింగ్ కేసు పెట్టితో పాటు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఫెడరల్ ఏజెన్సీ అధికారులు కోల్‌కతాలోని కోర్టును ఆశ్రయించే ముందు పార్క్‌స్ట్రీట్ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. దీంతో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. నెసార్ అహ్మద్ ఖాన్ అనే వ్యక్తి కొడుకు అమీర్‌ఖాన్ నగ్గెట్స్ పేరుతో మొబైల్ గేమింగ్ అప్లికేషన్‌ను రూపొందించాడన్నారు. దీంతోనే అతను పబ్లిక్‌ను మోసం చేశాడని ఏజెన్సీ ఆరోపించింది. ఈ యాప్‌లో చేరిన వినియోగదారులు పెట్టుబడిపై కమిషన్ తీసుకోవచ్చని, అదేవిధంగా విత్‌డ్రా కూడా సులువుగా చేసుకోవచ్చని జనాన్ని నమ్మించారన్నారు.

# కేరళలో ప్రవేశించిన భారత్‌జోడోయాత్ర

## తమిళనాడు, కేరళ సరిహద్దుల్లో రాహుల్‌కు ఘనస్వాగతం

**తిరువనంతపురం, సెప్టెంబరు 10:** తమిళనాడులోని కన్యాకుమారినుంచి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ భారత్‌జోడో యాత్ర కేరళలోకి ప్రవేశించింది. కేరళప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ కూడా కేరళలోకి ప్రవేశించిన భారత్‌జోడోయాత్రకు ఘనంగా స్వాగతం పలికింది. మిలేకదమ్, జుడే వతన్ నినాదంతో మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పాల్గొంటున్న ఈ యాత్రలో ఇప్పటికి మూడురోజులుపూర్తి అయ్యాయి. రోజుకు సగటున 24 కిలోమీటర్ల మేర యాత్రనునిర్వహిస్తున్న కాంగ్రెస్‌శ్రేణులు ప్రముఖులందరినీ కలుసుకుంటున్నారు. యాత్రవెంబడి సామాన్యుల ఘోష కళ్లకుకట్టినట్లు వినపడుతోందని ఆయన అన్నారు. కేరళ తమిళనాడు సరిహద్దుల్లోని చెరువువరకోణం, పరస్సల ప్రాంతాలకు చేరుకున్న భారత్‌జోడో యాత్రకు కెపిసిసి అధ్యక్షుడు కె.సుధాకరన్, అసెంబ్లీలో విపక్షనేత విడి సతీషన్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారిఖ్ అన్వర్, మాజీ సిఎం ఊమెన్‌చాంది, మాజీ విపక్షనేత రమేష్‌చెన్నితలయుడిఎఫ్ కన్వీనర్ ఎంఎం హసన్ జోడోయాత్ర రాష్ట్ర కోఆర్డినేటర్ కోడిక్కున్నిల్‌సురేష్ ఇతర కాంగ్రెస్‌నాయకులు ఎదురేగి స్వాగతం పలికారు. కన్యాకుమారినుంచి పాదయాత్రలో ఎఐసిసి కార్యదర్శి కెసి వేణుగోపాల్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

కేరళలో ఈ యాత్ర తిరువనంతపురంనుంచి త్రిసూరువరకూ కొనసాగుతుంది. ఏడుజిల్లాల్లో యాత్రకొనసాగించేందుకు రాష్ట్రనాయకులు ఏర్పాట్లుచేసారు. త్రిసూరునుంచి నీలంబూర్‌మీదుగా కొనసాగుతుంది. ఉదయం ఏడు గంటలనుంచి 11 గంటలవరకూ తిరిగి సాయంత్రం నాలుగు గంటలనుంచి రాత్రి ఏడుగంటలవరకూ కొనసాగిస్తున్నారు. యువత, పార్టీ కార్యకర్తలు, రైతులు, వివిధరంగాల కార్మికులతో రాహుల్‌ముఖాముః చర్చలుజరుపుతున్నారు. రాహుల్‌తో మాట్లాడేందుకు ఉత్సాహం చూపించేవారికోసం కెపిసిసి సబ్‌కమిటీలను ఏర్పాటుచేసింది. కెపిసిసి కేంద్ర కార్యాలయంలో 24 గంటలపాటు కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసారు. రిసిప్షన్‌కమిటీలు అన్ని జిల్లాల్లోను ఏర్పాటుచేసారు.

11-9Pg6exHMNWJQE:Layout 1 9/11/22 12:55 AM Page 1





పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

# ఆత్మహత్యలు ఆ విద్యార్థుల్లోనే ఎక్కువ : డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

## తల్లిదండ్రులు పిల్లలపై చదువుల ఒత్తిడి తగ్గించే విధంగా కృషి చేయాలన్న వైనం

## కౌన్సిలింగ్, డిప్రెషన్ మెడిసిన్స్‌తో ఆత్మహత్యలను నివారించవచ్చన్న సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** డిప్రెషన్,సైక్రియాట్రిక్ ప్లాబ్రమ్స్ ఉన్న వారిని గుర్తించి, వారికి కౌన్సిలింగ్ ద్వారా లేదా డిప్రెషన్ మెడిసిన్స్‌తో నయం చేసి వారు ఆత్మహత్యకు పాల్పడకుండా రక్షించుకునే అవకాశం ఉందని రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్,ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ వారి అథ్వర్యంలో సంయుక్తంగతా విజయవాడ బెంజి సర్కిల్ వద్ద నుండి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి,నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా,ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ అధికారులు ఆత్మహత్యలను నివారించడానికి,ప్రజల్లో చైతన్యం కల్పించడానికి బెజవాడ బెంజి సర్కిల్ ద్ద పోస్టర్‌ను ఆవిష్కరించడంతో పాటు, విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞ అనంతరం బెంజి సర్కిల్ వద్ద జెండా ఊపి వారు ర్యాలీని ప్రారంభించారు. అక్కడ నుండి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 10వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యల నివారణ దినం జరుగుతుందన్నారు. లక్ష మందిలో 30-35 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని,మన దేశ గణాంకాల ప్రకారం లక్ష మందిలో 12-15 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని, ముఖ్యంగా 15 నుండి 35 సంవత్సరాల వయస్సు వారిలో ప్రతి మూడు కారణాలలో ఒక కారణంచే ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఒకపు ఊపడు రైతుల ఆత్మహత్యలుండేవని,అలాంటిది ఇప్పుడు అన్ని వర్గాల వారిలో ధనికులు,పేదలు అనే తేడా లేకుండా,వృత్తితో సంబంధం లేకుండా ఆత్మహత్యలకు పాల్పడటం జరుగుతోందన్నారు. ఎక్కువగా 8 నుండి 12వ తరగతి విద్యార్థులు చదువుల వల్ల డిస్టర్బ్ అవుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలపై చదువుల ఒత్తిడిని తగ్గించే విధంగా చేయాలని, ఇప్పటతికే క్వాలిటీ ఎడ్యుకేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా మార్పులు తెచ్చిందని, యువతీ యువకులకు కౌన్సిలింగ్ ఇప్పిస్తూ ఉండాలన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్సల్టింగ్ బిహేవియర్ ఉండకూడదని చెబుతూనే ఉంటానని తెలిపారు తల్లిదండ్రులు గొడవలు పడుతుంటే సైక్రియాట్రిస్ట్‌ల దగ్గరికి వెళాల్లని పిల్లలు చెప్పాలని, ఆత్యహత్యలను నివారించడానికి ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకునే వారిలో రెండు రకాలుగా చేసుకుంటూ ఉంటారని,కొంతమంది క్షణికావేశంతో చేసుకుంటారని, వ్యక్తిత్వంలో మార్పులను గమనిస్తే వాళ్ళను రక్షించుకునే అవకాశం ఉంటుందన్నారు. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేవారిని ఆపగలిగితే తర్వాత వారే అనవసరంగా ఇలా చేశానని భాధపడతారన్నారు.డిప్రెషన్,సైక్రియాట్రిక్ ప్రాబ్లమ్స్ ఉన్న వారిని గుర్తిస్తే కౌన్సిలింగ్ ద్వారా లేదా డిప్రెషన్ మెడిసిన్స్‌తో నయం చేసి రక్షించుకునే అవకాశం ఉందన్నారు. అన్ని ఆత్మహత్యలను ఆపలేకపోయినా ఎన్నో కొన్ని ఆపడానికి అవకాశం ఉంటుందనే ఈ అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు.వ్యక్తిగతంగా కూడ ప్రతి ఒక్కరు వారి వారి సమస్యల నుండి మానసికంగా శారీరకంగా ధైర్యం తెచ్చుకొని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని, ఏ విధంగా సమస్యను పరిష్కరించుకోవాలని,దృష్టి పెట్టి జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. అనంతరం ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ అధికారులు మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ లోని పలు అంశాల గురించి,ఆత్మహత్యల నివారణ కోసం ఏ విధంగా చర్యలు తీసుకోవాలన్న విషయాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఐజి రాజశేఖర్‌బాబు,డిప్యూటీ పోలీస్ కమీషనర్లు విశాల్ గున్ని,మేరీ ప్రశాంతి,ఇతర పోలీస్ అధికారులు,ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీకి చెందిన డాక్టర్ వై.ప్రభాకర్,డాక్టర్ ఐవిఎల్ నర్సింహారావు,డాక్టర్ జివిఎస్ మూర్తి,డాక్టర్ రామసుబ్బారెడ్డి,డాక్టర్ పి.సుధాకర్,ఇతర డాక్టర్లు,సిబ్బంది,ఎన్టీఆర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి 1400 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణలంక వరద ముంపు భాధితులకు సహాయ చర్యలు : కలెక్టర్ ఢిల్లీరావు

## సెంట్రల్‌లో 14 గృహాలు, తూర్పులో 12 ఇళ్లు వరద నీటితో దిగ్భంధం



**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజికు బారీ స్థాయిలో వరద నీరు చేరుకుంటుందని బ్యారేజి నుండి దిగువకు 5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో కృష్ణలంకలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను శనివారం రాత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు హుటాహుటిన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణలంక రణధీవెనగర్,సత్యంగారి దొడ్డి,సాయిబాబా గుడి సమీపంలో ముంపుకు గురైన గృహాలను ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కారణంగా పులిచింతల నుండి వరద నీటిని ప్రకాశం బ్యారేజికు విడుదల చేశారని తెలిపారు. సుమారు నాలుగు లక్షలకు పైగా క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజ్‌కు చేరుకోవడంతో అన్ని గేట్లను ఎత్తివేసి 4.3 లక్షల క్యూసెక్కులను దిగువ ప్రాంతానికి విడుదల చేసామన్నారు. ఈ కారణంగా దిగువనున్న కృష్ణానది పరివాహక ప్రాంతమైన కృష్ణలంక ప్రాంతంలో కొన్ని గృహాలు వరద నీటి ముంపుకు గురయ్యాయన్నారు. సెంట్రల్ మండలంలో 14 గృహాలు,తూర్పు మండల పరిధిలో 12 గృహాలు ముంపుకు గురైనట్లు అధికారులు గుర్తించారన్నారు. మరో 20 గృహాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసామన్నారు. వరద తగ్గుముఖం పడితే గృహాల్లో చేరిన నీటిని తోడేందుకు ఆయిల్ ఇంజన్లను సిద్ధం చేసామన్నారు. ముంపుకు గురైన గృహాలకు చెందిన భాధితులను కృష్ణలంక లోని పొటల్టి శ్రీరాములు నగరపలక సంస్థ హైస్కూలు నందు పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. అవసరమైతే మరిన్ని గృహాలను ఖాళీ చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలకు ఆయన సూచించారు. భాధితులకవసరమైన సహాచర్యలు చేపట్టాలని రెవిన్యూ అధికారులను ఆయన ఆదేశించారు.ప్రస్తుతం వరద నీరు నిలకడగా ఉందని,వరద మరింత పెరిగినప్పటికీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించామన్నారు. రెవిన్యూ,పోలీస్,ఇరిగేషన్,మత్స శాఖ అధికారులు గస్తీ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించామన్నారు. ఆయనతో పాటు స్థానిక తహశీల్దారు వెన్నెల శ్రీనివాస్,రెవిన్యూ ఇనస్పెక్టర్ నాగమల్లేశ్వరరావు తదితరులున్నారు.



# ఘనంగా ఆచార్య ఉత్సవం

**కాణిపాకం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి ఆచార్య ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 1 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి కంకణదారుడైన ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు కంకణ విసర్జన చేసిన అనంతరం వారికి ఆలయంలో ఆచార్య ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మన్, ఈఓ దంపతులను ఆలయంలో అర్చకులు పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆలయంనుండి ఛైర్మన్ మోహన్‌రెడ్డి దంపతులను దేవస్థానం అతిథి గృహం వరకు, ఈఓను కార్యాలయం వరకు మంగళవాయిద్యాలతో తీసుకువెళ్ళి వదిలి పెట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రమేష్, బాబు, అర్చకులు బాల సుబ్రమణ్యం, బాలాజినాయుడు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు సమాజ మార్పుకు నాంది కావాలి

## - పివోడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** సమాజంలో వైషమ్యాలు సృష్టించి దోపిడీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం కోసం కార్పొరేట్ పెట్టుబడిదారులు మహిళలను తీవ్రంగా దోచుకుంటున్నారని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.పద్మ అన్నారు. శనివారం జంగారెడ్డిగూడెంలో పీవోడబ్ల్యు రాజకీయ శిక్షణా తరగతులు రెండో రోజు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి కుర్సం లత అధ్యక్షత వహించారు. పరిణామ క్రమంలో స్త్రీ అనే అంశంపై పద్మ సవివరంగా తెలియజేశారు. చట్టాలు అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.గంగాభవాని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తీసుకొచ్చిన మహిళా చట్టాల పరిరక్షణ కోసం మాట్లాడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా చట్టం ద్వారా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన రక్షణ మహిళలకు కరువైందని విమర్శించారు. మహిళలకు జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు దాడులను అరికట్టడం కోసం చట్టాలు అమలు కోసం మహిళా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తరగతులు అనంతరం మహిళా సంఘం నాయకులు, మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ నృత్యాలు, ఆదివాసీ గిరిజన రేలా పాటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.మణి, నాయకులు వెంకటలక్ష్మి, ఇందిరా రోహిణిదేవి, వెట్టిభారతి, కె.లత, దుర్గ తదితరులు నాయకత్వం వహించారు.

# పంచాయితీరాజ్ వ్యవస్థ గురించి మాట్లాడే నైతిక హక్కు అయ్యన్నకు లేదు

## డిప్యూటీ సిఎం, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు

**కోటపాడు (విశాఖపట్నం), సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా దేవరాపల్లి ఐ.బి.బంగ్లాలో శనివారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి టీడీపీ అయ్యన్నపాత్రుడుపై విమర్శలు సంధించారు. పంచాయితీరాజ్ వ్యవస్థ గురించి మాట్లాడే నైతిక హక్కు అయ్యన్నపాత్రుడుకు లేదన్నారు. అయ్యన్నపాత్రుడుకు ప్రజలు బుద్ధి చెప్పిన మనిషి మారలేదని ఎద్దేవా చేశారు. నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడుకు పట్టిన గతే కుప్పంలో చంద్రబాబుకు పడుతుందని జోష్యం చెప్పారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు బ్యాచ్‌లో అయ్యన్నపాత్రుడు ఒకడు అని అన్నారు. పంచాయితీరాజ్ వ్యవస్థ తీరుపై ఆయ్యన్నకు బహిరంగ సవాల్ విసిరారు. గతంలో పంచాయితీరాజ్ మంత్రిగా చేసిన నువ్వే వ్యవస్థను నిర్వీర్యం చేసి ఎవ్వరికీ స్వేచ్ఛ లేకుండా చేశావు కదా అని అన్నారు.

గతంలో టీడీపీ నాయకులు జన్మభూమి కమిటీల పేరుతో పంచాయితీ వ్యవస్థ తీవ్ర నష్టం వచ్చిందన్నారు. నీరు చెట్టు కార్యక్రమంలో భారీగా అవినీతి జరిగిందని తెలిపారు.



# సంపూర్ణ స్వాతంత్ర్యం కోరింది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** మర్రి విత్తనం చిన్నదే అయినా అది మహా వృక్షంలా సీపీఐ పార్టీ కూడా గొప్పగా పెరుగుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆశా భావం వ్యక్తం చేశారు. తిరుపతి భైరాగి పట్టెడలోని సీపీఐ కార్యాలయంలో రెండో రోజు వర్క్ షాపు ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా శనివారం విచ్చేసిన నారాయణ మాట్లాడుతూ ఈ వర్క్ షాపును చూసిన తరువాత జాతీయ మహాసభలు విజయవంతంగా జరుగుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర పోరాటానికి ముందే పుట్టిన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కోరింది మాత్రం ఒక్క కమ్యూనీస్టు పార్టీ అని స్పష్టం చేశారు. మీరంతా ఎందుకు సీపీఐలో పనిచేయాలనుకుంటున్నారు, పార్టీలో కష్టాలు తప్ప ఉద్యోగాలు ఇవ్వరు ... ఐనా మీరు ఎర్ర జెండా పట్టుకుని పోరాటం చేస్తున్నారు. భారత దేశాన్ని నడిపంచడానికి ఒక రాజకీయ వ్యవస్థ ఉండాలని చూచించారు. ఆర్ఎస్ఎస్ పుట్టుక మతంతో ప్రారంభమైన అందులో ప్రధానంగా హిందుత్వం అనే పదంతో ఫ్యుడల్ వ్యవస్థ, భూస్వామ్య వ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థలు వచ్చిందన్నారు. 1952 డిసెంబర్ 26న పుట్టింది.

అందరికి భూమి సహజ సిద్ధంగా రాలేదు, దున్నేవానికి భూమికావాలని సీపీఐ పోరాడి భూసంస్కరణలు తీసుకువచ్చి భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. నిజాం నవాబు లక్షల ఎకరాల భూమిని పేదలనవ రానీయకుండా చేశారు. రాజకీయాలలో చాలా మార్పు వచ్చింది.

# ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు అదనపు ఎసి బోగీలు

## కోర్బా.. భాగల్పూర్లకు అదనపు స్లీపర్ క్లాస్ బోగీలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**.తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రశాంతి, వైన్ గంగా, అంగా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. భువనేశ్వర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18463 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 25 నుంచి, బెంగుళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 18464 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 26 నుంచి అదనంగా మరో ఎసి మొదటి తరగతికి చెందిన బోగీలను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేశామన్నారు. అలాగే యశ్వంతపూర్ నుంచి కోర్బా వెళ్లే నెంబర్ 1225 వైన్ గంగా బై వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఈనెల 13 నుంచి డిసెంబర్ 27 వరకు, కోర్బా నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12252 వైన్‌గంగా బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 15 నుంచి 29 వరకు, తాత్కాలిక ప్రాతిపదికన అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగీని, ఏర్పాటు చేశామన్నారు. ఎస్ఎంవి బెంగుళూరు నుంచి బాగల్పూర్ వెళ్లే నెంబర్ 12253 అంగా వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈ నెల 10 నుంచి డిసెంబర్ 24 వరకు, భాగల్పూర్ నుంచి ఎస్ఎంవి బెంగుళూరుకు వెళ్లే నెంబర్ 12254 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తాత్కాలిక ప్రాతిపదికన అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# సేంద్రీయ వ్యవసాయానికి మంచిరోజులు

## రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** సేంద్రీయ వ్యవసాయానికి మంచిరోజులు వస్తున్నాయని. దేశవిదేశాల్లో సేంద్రీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందని రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు పేర్కొన్నారు. గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం-నెల్లూరుజిల్లా మరియు సింహపురి సేంద్రీయ వ్యవసాయదారుల సంఘం-మత్స్యకార సంక్షేమసమితి ఆధ్వర్యంలో శనివారం నెల్లూరులోని విఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన సేంద్రీయమేళా-2022 మరియు ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాల స్టాల్స్‌ను సందర్శించిన ఆయన అనేక సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి బీదా మస్తాన్‌రావు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయానికి మంచిరోజులు వచ్చాయన్నారు. దేశవిదేశాలలో సేంద్రీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందన్న ఆయన అందుకు



అనుగుణంగా రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయాలన్నారు. భారతదేశంలో 28 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సేంద్రీయ వ్యవసాయం విస్తరించివుందన్న ఎంపి నూనెగింజలు, టీ, కాఫీ, సుగంధద్రవ్యాలు, మినుములు, తృణధాన్యాలు, సుగంధద్రవ్యాలు, వరి, పండ్లు తదితరాలు సేంద్రీయ వ్యవసాయం ద్వారా వస్తున్నాయన్నారు. సేంద్రీయ వ్యవసాయానికి ఖర్చు తక్కువగా వుంటుందన్న ఆయన చౌకైన మరియు స్థానికంగా దొరికే ఉత్పాదకాలను వినియోగించి రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయవచ్చన్నారు. ఇక సేంద్రీయ వ్యవసాయంలో రసాయనిక ఎరువులు వాడని నేపథ్యంలో తద్వారా వచ్చే ఉత్పత్తులు పోషకవిలువలు కలిగినవిగా, రుచికరమైనవిగా వుంటాయన్నారు.

# బాధిత చిన్నారులకు అండగా ప్రభుత్వం

## ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** రాజమహేంద్రవరంలో లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపుల కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై ఆయన స్పందించారు. ఇద్దరు చిన్నారులకు చెరో ఐదు లక్షల రూపాయల వంతున మొత్తం 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. లోన్ యాప్ నిర్వాహకుల వేధింపుల కారణంగా దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి సీరియస్‌గా స్పందించారన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని చెప్పారు. కాంగ్రెస్ యువనేత, రాహుల్ గాంధీ 59 ఏసీ కంటైనర్ల కాన్వాయ్‌తో నిర్వహిస్తున్న పాదయాత్ర నుంచి ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా ఉండాలని పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల ఐకమత్యానికి ఇప్పుడు పిలుపునిచ్చిన పార్టీ ఇటీవల జరిగిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అభ్యర్థులను ఖరారు చేసే ముందు ఆయా పార్టీలకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. దేశంలో విద్యుత్ డిమాండ్ రోజు రోజుకూ పెరుగుతుందని, రానున్న 10, 15 సంవత్సరాల్లో దేశంలో విద్యుత్ డిమాండ్ రెండింతలు పెరుగుతుందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న 13వేల మంది భక్తులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో శనివారం మొత్తం 13 వేల మంది దర్శించుకున్నారు. శ్రీ అమ్మవారి స్వామివారికి జరిగిన ఆర్జిత సేవల్లో 362 మంది భక్తులు పాల్గొన్నారు. శ్రీ అమ్మవారికి జరిగిన ఖడ్గమాలార్చనలో 18 మంది, చండీహోమంలో 166 మంది, లక్ష కుంకుమార్చనలో 19 మంది, శ్రీ చక్ర నవణార్చనలో 16 మంది, శాంతి కళ్యాణంలో 17మంది, ఇతర ఆర్జిత సేవల్లో 106 మంది, పరోక్ష సేవల్లో 29 మంది పాల్గొనగా, దుర్గమ్మకు 2200 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. అలాగే దుర్గమ్మ మహా ప్రసాదమైన నిత్యా న్నదానంలో 3320 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. దుర్గమ్మను శనివారం ఎమ్మెల్సీ విక్రాంత్ దర్శించుకున్నారు. దుర్గమ్మకు అన్నదాన ట్రస్టుద్వారా రు.6,55,074, విరాళాల ద్వారా రు.7,617, ప్రసాదాల విక్రయం ద్వారా రు.7,29,135, దర్శన టికెట్ల ద్వారా రు.7, 67,000, టోల్‌గేట్ ద్వారా రు.40, 60 0,. రు.6,62,691ల ఆదాయం లభించిందన్నారు.

# అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్నాం

## టిడిపి హయాంలో అంతా మాటల్లోనే



## - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** సంక్షేమం, అభివృద్ధి అనేవి మా ప్రభుత్వానికి రెండు కళ్లు. కెలుగు దేశం పార్టీ హయాంలో ఇవి మాటలకే పరిమితమైతే జగన్ సీఎం అయ్యాక అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని 8వ డివిన్‌లో కార్పోరేటర్ సుమతితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. టీడీపీ ఐదేళ్ల పాలనలో ప్రజా ప్రతినిధులు ఆధిపత్యానికే పరిమితమైన జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో టీడీపీ ప్రజా ప్రతినిధులు ఏనాడూ చిత్తశుద్ధిగా వ్యవహరించలేదని తెలిపారు. తాము గడపగడపకు వెళ్లి ఎవరిని పలకరించినా ప్రభుత్వం పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.

**కుట్రలు ప్రజలు తిప్పి కొట్టాలి :** రాయలసీమ అభివృద్ధి కోసం తాగు, సాగునీటి కోసం గతంలో పోరాటాలు జరిగాయని ఎమ్మెల్యే అనంత తెలిపారు. ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కూడా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రతో సహా మూడు ప్రాంతాలు అభివృద్ధి జరగాలన్నారు. కర్నూలు గతంలో రాజధానిగా ఉండేదని, ఇప్పుడు అక్కడ హైకోర్టును తెద్దామని అనుకుంటే కుట్రలతో ప్రజలను రెచ్చగొడుతున్నారని మండి పడ్డారు.

**వ్యక్తిత్వ ధూషణలు మానుకోండి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబంపై వ్యక్తిగత దూషణలను చంద్రబాబు మానుకోవాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హితవు పలికారు. మీకూ కుటుంబ సభ్యులు ఉన్నారని గుర్తించుకోండి. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అంటారు. ఆ అనుభవం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం పనికి రాలేదు. అదే అనుభవంతో ఇతరుల కుటుంబ సభ్యులను ఎలా గౌరవించాలో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత , కార్పోరేషన్ సెక్రెటరీ సంగం శ్రీనివాసులు, పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వేద విద్వత్ సదస్సు

**కాణిపాకం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం వేద విద్వత్ సదస్సును ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆలయంలో ఈసదస్సును నవరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహిస్తుంటారు. ఈమేరకు ఆలయ అలంకార మండపంలో ఈసదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల నుండి వచ్చిన 40 మంది వేదపండితులచే నాలుగు వేదాలను పఠనం గావించారు. అనంతరం వీరిని ఘనంగా సత్కరించారు. ఈసదస్సు జరిగిన వేదపారాయణంతో కాణిపాకం ఆలయం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు ధర్మేశ్వర గురుకుల్, ఆలయ వేదపండితులు పాల్గొన్నారు.



## టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబుతో గండి బాబ్జీ భేటీ

అల్లిపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ గండి బాబ్జీ భేటీ అయ్యారు. అనంతరం వారు ఇరువురు నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపైన, పలు అంశాలపైన చర్చించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబునాయుడు మెంబర్షిప్ ఇంకా వేగవంతం చేయాలని ఓటర్ వెరిఫికేషన్స్ అన్ని బూత్‌లలో త్వరగా పూర్తి చేయాలని కోరారు. నియోజకవర్గంలో బాగా పని చేస్తున్నారా అని ఈ సందర్భంగా గండి బాబ్జీని బాబు అడిగి తెలుసుకున్నారు.

## ఏపీకి ఇన్ఫ్రా ఫోకస్ అవార్డు

### ఎంపి విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



పోర్టు ఆధారిత మౌలిక వసతుల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. దేశీయ ఇన్ఫ్రారంగంపై ప్రఖ్యాత వాణిజ్య దినపత్రిక ఎకనామిక్ టైమ్స్ ఏటా ప్రకటించే 'ఇన్ఫ్రాఫోకస్' అవార్డుకు ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంపిక చేసిందని అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రంలో తీర ప్రాంత అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని అన్నారు. కెనడా, అమెరికా వంటి దేశాలకు చెందిన ప్రఖ్యాత విద్యాసంస్థల్లో అడ్మిషన్లకు అర్హత పొందిన భారతీయ విద్యార్థులు వీసాలు లభించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. వీసా మంజూరులో ఆలస్య కారణంగా విలువైన సంవత్సర కాలం వృధా అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. విద్యార్థులు త్వరితగతిన వీసాలు పొందేవిధంగా భారత విదేశీ మంత్రిత్వ శాఖ చొరవ తీసుకోవాలని కోరారు. కెనడా దేశపు స్టూడెంట్ వీసా మంజూరులో విలువైన మూడు నెలల కాలం వృధా కావడం ఆందోళన కలిగించే అంశమని, ఆ ప్రభావం విదేశాల్లో చదువుకోవడాలనుకునే లక్షలాది మంది విద్యార్థులపై పడుతుందని అన్నారు. కెనడా దేశం జీడీపీలో 4 బిలియన్ డాలర్లు కేవలం భారతీయ విద్యార్థుల ద్వారా సమకూరుతుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో తక్కువ వర్షపాతం కారణంగా ఈ ఏడాది ధాన్యం ఉత్పత్తి తగ్గిపోయిందని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రస్తుత సీజన్లో ఉత్పత్తి 12శాతం పడిపోయిందని ఇటువంటి సందర్భంలో ముక్క బియ్యం (నూకలు) ఎగుమతులపై నిషేధం విధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని అన్నారు.

# మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నాం

### అసెంబ్లీలో మళ్లీ బిల్లుపెడతాం - అమరావతి రైతుల పాదయాత్ర... - ఉత్తరాంధ్రపై దండయాత్ర - ఈ ప్రాంత ఆత్మాభిమానంపై దాడి - ప్రజలు తిరగబడితే అందుకు బాధ్యుడు చంద్రబాబే - విశాఖ నుంచి ఎప్పుడైనా పాలన ప్రారంభం కావచ్చు : మీడియాతో మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రభాతవార్త, విశాఖపట్నం



మూడు రాజధానులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనికి సంబంధించి స్పష్టమైన బిల్లును అసెంబ్లీలో మళ్లీ ప్రవేశపెడతామని రాష్ట్ర భారీపరిశ్రమలు, ఐటీశాఖ మాంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమట్లాడుతూ గతంలో రాజధానిపై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును సవరించి కొత్త బిల్లు పెట్టాలనే ఆలోచన చేశామని, అయితే కోవిడ్ కారణంగా ఇది ఆలస్యం అయ్యిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏక్షణంనుంచైనా విశాఖ నుంచి పాలన ఆరంభించవచ్చన్నారు. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర బాబు చేయిస్తున్న రాజకీయ దండ యాత్ర అని, ఇదే జరిగితే ఉత్తరాంధ్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఇది ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి చేస్తున్న యాత్రని, ప్రజలు తిరగబడితే జరగబోయే పరిణామాలకు చంద్రబాబుదే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అమరావతి రైతుల ముసుగులో చంద్రబాబు ఉత్తరాంధ్రకు తీరని ద్రోహానికి తలపెట్టారని ఆరోపించారు. అమరావతి రైతులు పాదయాత్ర పేరిట ఉత్తరాంధ్ర ప్రజలపై దండ్రయాత్ర కు సిద్ధమయ్యారని ఆరోపించారు. ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి చేస్తున్న యాత్రగా అభివర్ణించారు. అమరావతితో పాటు విశాఖను కూడా రాజధాని చేయాలని తాము కోరుతున్నామని విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేయాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు. చంద్రబాబుకు అమరావతిపై ఉన్న ప్రేమా.. లేక రియల్ ఎస్టేట్‌పై మమకారమా అని ప్రశ్నించారు. పేదవాడిని చంపి ధనికులకు దోచి పెట్టాలన్నదే చంద్రబాబు దురాలోచన అని ఆరోపించారు. గతంలో విశాఖ ఎయిర్‌పోర్టునుంచి ప్రజలు వెళ్ళగొట్టింది మరిచిపోయావా బాబూ అని గుర్తు చేశారు. చంద్రబాబు తన జీవితంలో పూర్తిచేసిన ఏకైక ప్రాజెక్టు హెరిటేజ్ ఒక్కటే అని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అడుగులు ముందుకు వేస్తుంటే, దానిని అడ్డుకునేందుకు చంద్రబాబునాయుడు అమరావతి ప్రాంత ప్రజలను రెచ్చగొట్టి అమరావతి నుంచి అరసవెల్లి యాత్రకు ఉసిగొల్పారని, ఈ యాత్రను ఉత్తరాంధ్రప్రజలపై చేస్తున్న దండయాత్రగా భావిస్తున్నామని అమర్నాథ్ అన్నారు. అమరావతిలో జరిగిన పుస్తకావిష్కరణ సభలో ప్రతిపక్ష నేత చంద్రబాబు సహా ఇతర పార్టీ నేతలు ముఖ్యమంత్రి గురించి చులకనగా, అవహేళనగా మాట్లాడడం సరికాదన్నారు. సభలో చంద్రబాబుతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంత నాయకులుచేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే వారు కూడా విశాఖ ప్రాంత వ్యతిరేకులుగా భావించవలసి వస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలను సమానంగా చూడాలని, అభివృద్ధి అనేది అంతటా జరగాలని ఆలోచించి మూడు రాజధానులప్రకటన చేస్తే దానికి ఉత్తరాంధ్రకు చెందిన ప్రతిపక్షనేతలు వ్యతిరేకించడం అన్యాయమన్నారు. అమరావతిలోని 29 గ్రామాలు మాత్రమే అభివృద్ధి చెందాలను కోవడం ఈ సభను ఏర్పాటు చేసినట్టు అర్థం అవుతోందన్నారు. తాము అమరావతి వద్దు అని చెప్పలేదని, అమరావతిని కూడా కలుపుకుని మూడు రాజధానులు చేసి చూపిస్తామని, అందులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అమర్నాద్ స్పష్టంచేశారు. ఉత్తరాంధ్ర ప్రజజలు సౌమ్యులని అలా అని పాదయాత్రల పేరుతో దండ్రయాత్రలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. ప్రతీ సారీ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది తానే అని చెప్పుకునే చంద్రబాబు గడచిన ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఒక్క మిగతా 11లో

## అరకులోయలో ఏసీబీ దాడులు

### 35వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఆర్ఐ అర్జున్ -భూమిని కోల్పోయిన లబ్ధిదారునికి సర్వే రిపోర్ట్ ఇవ్వడానికి లంచం డిమాండ్

అరకులోయ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



అరకులోయ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న మజ్జి అర్జున్ శుక్రవారం 35 వేల రూపాయలు లంచం తీసు కుంటుండగా విశాఖ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి కోల్పోయిన లబ్ధిదారునికి సర్వే రిపోర్ట్ ఇచ్చేందుకు గాను, లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ మజ్జి అర్జున్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. దీనికి సంబంధించి విశాఖ ఏసీబీ డిఎస్పీ రమణమూర్తి విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం పానిరంగిని గ్రామానికి చెందిన కె.రమాచందర్ విశాఖపట్నం రైల్వేలో పనిచేస్తున్నారు. ఈయనకు పానిరంగిని సమీపంలో ఉన్న 20 సెంట్లు భూమిని, ఎన్‌హెచ్ 516 ఈ నిర్మాణంలో కోల్పోయారు. నష్టపరిహారం కొరకు తహశీల్దార్ కార్యాలయం నుంచి సర్వే రిపోర్టును తీసుకురావాలని మిగతా 11లో

## సిగినాపల్లి క్వారీలో భారీగా రంగురాళ్లు తవ్వకాలు

లక్షల్లో వ్యాపారం జరిగినట్టు సమాచారం - బడా వ్యాపారుల ప్రోద్భలంతో తవ్వకాలు జరుపుతున్న గిరిజనులు- తవ్వకాల వైపు కన్నెత్తి చూడని ఫారెస్ట్ అధికారులు



11లో

## అల్పపీడన ప్రభావం

### మూడు రోజుల పాటు భారీ వర్షాలు

ప్రభాతవార్త, విశాఖపట్నం



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతాన్ని అనుకుని కొనసాగుతోందని ఇది మరింత బలపడుతుందని దీని ప్రభావంతో రాగల 36 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద తెలిపారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అప్పపీడనం రాగల 36 గంటల్లో మరింత బలపడుతుందన్నారు. దీని ప్రభావంతో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. భీమిలో 21 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందన్నారు. కోస్తా, ఉత్తర కోస్తా జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయన్నారు. విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 45 కిలోమీటర్ల నుంచి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు మరో మూడు రోజులు పాటు సముద్రంలో చేపల వేటకు వెళ్ళకూడదని సునంద సూచించారు.

# సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్‌స్టేషన్లు..!

### - ఠాణాల్లో హడావిడంతా మధ్యవర్తులు, నకిలీ రిపోర్టర్లదే - జోరుగా సివిల్ దందాలు.. ప్రతి పనికి స్టేషన్ ఖర్చుల పేరిట లంచాలు..! - నేరస్తులు, అక్రమ వ్యాపారస్తులతో ఖాకీల చెట్టాపట్టాల్ - ప్రజల నమ్మకాన్ని కోల్పోతున్న పోలీసులు - కనీసం దృష్టి సారించని ఉన్నతాధికారులు

*విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల పోలీస్ స్టేషన్లు సెటిల్మెంట్స్ కేంద్రాలుగా మారుతున్నాయి. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే భక్షిస్తున్నారు. కేసుల నమోదు, స్టేషన్ బెయిల్, భూవివాదాలతో పాటుగా పోలీసుల అవసరం ఉన్న ప్రతీచోట వసూళ్లకు పాల్పడుతున్నారు. మధ్యవర్తులతో చేతులు కలిపి జనం జేబులకు చిల్లు పెడుతున్నారు. ప్రతీ సమస్యకు చేతులు తడపనిదే లాఠీ ఝుళిపించని పరిస్థితి నెలకొంది. కొందరు ఖాకీలైతే అక్రమ వ్యాపారస్తులతోనూ, నేరస్తులతోను జత కట్టడంతో పోలీసులపై ప్రజలకున్న నమ్మకం పోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మీడియా ముసుగులో హడావిడి చేసి నకిలీలు పోలీస్ స్టేషన్లనే సెటిల్మెంట్స్ కేంద్రాలుగా మార్చుకొని దందా చేస్తున్నారనే ఆరోపణలు ఎక్కువగానే వినిపిస్తున్నాయి.*

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



క్రమశిక్షణకు మారుపేరైనా పోలీసులు గాడి తప్పుతున్నారు. నిబంధనలు విస్మరించి ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. మధ్యవర్తులతో చేతులు కలిసి జనం జేబులకు చిల్లు పెడుతున్నారు..? నేరస్తులతో కుమ్మక్కై శాంతి భద్రతల విఘాతానికి, నేరాలకు పెరగడానికి ఆస్కారంగా నిలుస్తున్నారు. విశాఖ నగరంలో పలు పోలీస్ స్టేషన్లను సెటిల్ మెంట్స్ కేంద్రాలుగా మార్చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు దృష్టిసారించకపోవడం వలన అవినీతి ఖాకీలు మధ్యవర్తులతో కలిసి రెచ్చిపోతున్నారు. న్యాయం కోసం స్టేషన్లకు వస్తే ముందుగా కలవాల్సింది మధ్యవర్తులనీ లేదా సంబంధిత పోలీస్‌స్టేషన్లో చక్రం తిప్పి విలేకరులనే (నకిలీ విలేకరులు కూడా) లేకపోతే పని జరగదని పలువురు ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైసా వసూల్‌కి అలవాటు పడిన ఖాకీలు ఠాణాల్లోనే పంచాయితీలు నడిపిస్తున్నారు...? పోలీస్ స్టేషన్లలో జరిగే వ్యవహారాల్లో ఆయా ప్రాంతాల్లో న్యాయకులో, పెద్దమనుషులో జోక్యం చేసుకుంటారని, వారు మాట చెప్పనిదే కేసు ముందుకు నడిచే పరిస్థితి చాలా చోట్ల లేదని తెలుస్తోంది. విశాఖనగరంలో పలు స్టేషన్ల అధికారులు, సిబ్బంది మధ్యవర్తులు, మీడియా పేరుతో హడావిడి చేసి వాళ్ళతో సంబంధాలు ఏర్పర్చుకొని, వారు ఎంత చెబితే అంత అన్నట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. చీటింగ్‌పై ఫిర్యాదులు వస్తున్నా కేసులు నమోదు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో కేసులు నమోదు చేయకుండా సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. కొన్ని కేసులు ఠాణాలలోనూ, మరికొన్ని పోలీస్‌స్టేషన్ బయటే సెటిల్ అవుతున్నట్టు తెలుస్తోంది. మధ్యవర్తులు లేకుండా ఏ ఒక్క కేసూ నమోదు కావడం లేదనే విమర్శలు ఎక్కువ ఉన్నాయి. పోలీస్ స్టేషన్ల ఎదుట దళారులు, కొందరు నకిలీ రిపోర్టర్లు మాటు వేసి, అధికారులతో కుమ్మక్కై ఫిర్యాదు దారులతో బేరసారాలు కుదర్చుకుంటున్నారని, వారికి నచ్చితే ఒక తీరుగా, లేకుండా మరో రకంగా కేసు నమోదయ్యేలా చూస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని పోలీస్ స్టేషన్లలో అయితే రాజకీయ పార్టీ నాయకులు స్టేషన్‌లో కేసులు నమోదు కాకుండా పోలీసులపై ఒత్తిడి తీసుకొస్తు న్నారని, అక్కడ వారే పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**ఠాణాల్లో హడావిడంతా మధ్యవర్తులు, నకిలీ రిపోర్టర్లదే**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో హడావిడంతా మధ్యవర్తులది. మీడియా పేరిట హల్చల్ చేసి నకిలీ రిపోర్టర్స్ దే.. ప్రతీరోజు పోలీసులు స్టేషన్‌కు వచ్చి హాజరవుతారో లేదో తెలియదు కానీ వీళ్ళు మాత్రం హాజరవ్వడం తప్పనిసరి.. ఏదో కేసు తీసుకొని రావడం స్టేషన్ బయటే తమకు తెలిసిన పోలీస్ సిబ్బంది చేత పంచాయితీ చేయించి సెటిల్ చేయడం నిత్యకృత్యంగా చెప్పొచ్చు. కేసు తీవ్రతను బట్టి సిఐ తోనా లేదా ఎస్ఐ తోనా లేదా రైటర్ తోనా నిర్ణయించుకొంటారు. వాళ్ళ సా ్ధయికి తగినది కాకపోతే హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లేదా హోమ్‌గార్డ్‌తో పంచాయితీ నడిపించి కేసు క్లోజ్ చేయిస్తారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఈ తరహా సెటిల్మెంట్స్ పిఎంపాలెం, కంచరపాలెం, ఆరిలోవ, ఎంవిపి, టూటౌన్, త్రీటౌన్, ఎమ్మార్‌పేట, పోర్ట్ టౌన్, ద్వారకా, ఆనందపురం పోలీస్‌స్టేషన్లలో జరుగుతున్నట్టు తెలుస్తోంది.

**అధికారులంటే భయం లేని సిబ్బంది**

అధికారులంటే కిందిస్థాయి సిబ్బందికి భయం లేకుండా పోయింది. దీంతో ఖాకీల ఇష్టారాజ్యం ప్రజలకు శాపంగా మారుతో ంది. సివిల్ పంచాయితీల్లో ఖాకీలు తల దూర్చవద్దని స్వయంగా ఉన్నతాధికారులు చెబుతున్నా కిందిస్థాయిలో అది అమలు కావడం మిగతా 11లో

## ఉత్తరాంధ్ర ప్రజలపై బాబు దండయాత్ర

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

(కోటపాడు - ప్రభాతవార్త)



చంద్రబాబు విధివిధానాలు, చిత్తశుద్ధిలేని వాడని అలాగే గత రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని మోసం చేసిందని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. తారువలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడిన ఉపముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయకపోగా జగన్ ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాలకు అడ్డుపడడం సబబు కాదని, అనూహ్య రీతిలో 151 స్థానాల్లో జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసి అనతికాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించిందని, జగన్‌కు చంబ్రాబుకు నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, పార్టీ జెండా మోసే వారికి లబ్ధి చేసే ప్రభుత్వం నుంచి అర్హతే ప్రమాణికంగా మార్చే ప్రభుత్వం ఏర్పడిందని, ఎక్కడ అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్న ప్రభుత్వం మాదేనని ఉప ముఖ్యమంత్రి అన్నారు. చిన్నారుల పౌష్టికాహారం నుంచి పాఠశాలలో నాడు నేడు కార్యక్రమాలు గాని అక్క చెల్లెమ్మలకు దివ్యాంగులకు వృద్ధులకు దీర్ఘకాలిక రోగులకు ఏ ఒక్కరిని వైసీపీ ప్రభుత్వం విమర్శించలేదని విస్మరించలేదని, అందరి కళ్ళల్లోనూ ఆనందం ముఖంలో చిరునవ్వు చూడాలని జగన్ ఆశయమని అన్నారు. మేము గ్రామాలకు వెళ్లిన సమయంలో జగన్ దయ వల్లే కరోనా లాంటి కష్టకాలం నుంచి కోలుకొని ప్రస్తుతం కూడా వారి దయవల్ల సుఖంగా జీవనం సాగిస్తున్నామని ప్రతి ఇంటి వారు చెబుతున్నారని మంత్రి అన్నారు. ప్రస్తుతం ప్రతి గడియ ప్రజలకు ఏవిధంగా మంచి చేయాలని తపిస్తుందని మంత్రి వెల్లడించారు.

## కులం.. మతం చూడం.. అర్హతే ప్రామాణికం.. అదే రాజన్న రాజ్యం

### విశాఖ పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



కులం.. మతం చూడం.. అర్హతే ప్రామాణికం అదే రాజన్న రాజ్యమని విశాఖ పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 400 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి, వారి సమస్యలను ఆడారి ఆనంద్‌కుమార్ అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. శుక్రవారం 62వ వార్డు నందు వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో త్రినాధపురం సచివాలయం నెంబర్ 1086347 పరిధిలో 28వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా డ్వాక్రా మిగతా 11లో



## సంక్షేమానికి చెదరని చిరునామా వైసీపీ ప్రభుత్వం

### ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుతో సర్పంచ్ దొరబాబు



కోటపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

సంక్షేమానికి చెదరని చిరునామ వైసీపీ ప్రభుత్వం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ప్రజల అవసరాలు బాధలు తెలిసిన ప్రభుత్వం కాబట్టే ప్రతి గడపకు మేలు చేశామని, ప్రజల వద్దకు ధైర్యంగా వెళ్లగలుగుతున్నామని పంచాయితీరాజ్ మంత్రి ముత్యాల నాయుడు అన్నారు.ఆయనతోపాటు లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు తో కలిసి పర్యటించారు. గవరపాలెం గ్రామం, కె కోటపాడు మండలంలో రెండవ రోజు జోరు వానలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అట్టహాసం జరిగింది. తొలుత ప్రాథమిక పాఠశాల మన బడి నాడు (నేడు ఫేజ్-1) 18, 11 లక్షల రూపాయలుతో ఆధునీకరించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి అనంతరం గ్రామంలోని పలు అభివృద్ధి పనులు నిమిత్తం 20 లక్షల రూపాయల మంజూరు చేసారు.



దీర్ఘకాలిక రోగులను పరామర్శించి వారికి భరోసా అందించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలో ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు ప్రతి గడపకు వెళ్ళి ప్రజలను పలకరించారు. గ్రామస్తులు సైతం వర్షాన్ని లెక్కచేయకుండా మంత్రి కి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపిపి రెడ్డి జగన్‌మోహన్, ఎమ్మార్వో ఎంపిడిఒ మండల, గ్రామ స్థాయి అధికారులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సింగీతం శ్రీనివాసరావుకు జాతీయ ప్రతిభా పురస్కార ప్రదానం

**వైభవంగా కొప్పరపు కవుల కళాపీఠం 20 వసంతాల వేడుక -పాలపర్తి, రామశర్మ, వద్దిపర్తి, ధూళిపాళలకు అవధాన పురస్కారాలు**

విశాఖపట్నం, సెప్టెంబర్10 ప్రభాతవార్త



ప్రతిష్ఠాత్మక కొప్పరపు కవుల కళాపీఠం ద్వాదశ వసంతాల వేడుక శుక్రవారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో కన్నుల పండుగగా సాగింది. సినీ చరిత్రలో ప్రయోగాత్మక చలనచిత్ర దర్శకులుగా కీర్తి గడించిన డా.సింగీతం శ్రీనివాసరావు(92) కొప్పరపు జాతీయ ప్రతిభా పురస్కారం అసంఖ్యాకంగా హాజరైన ఆహుతుల నడుమ స్వీకరిం చి కార్యక్రమానికి నిండుదనం చేకూర్చారు. కొప్పరపు కవుల సాహిత్య సర్వస్వం గ్రంథావిష్కరణ చేశారు. సభాధ్యక్ష బాధ్యతలు మహా సహస్రావధాని డా.గరికపాటి నరసింహారావు చేపట్టారు. అవ ధాన పురస్కారాలను డా.పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, డా.జి.ఎం.రామశర్మ, బ్రహ్మశ్రీ డా.వద్దిపర్తి పద్మాకర్‌లకు, అవధాన విద్యా వికాస విశేష కృషి పురస్కారాన్ని డా.ధూళిపాళ మహా దేవమణి వంటి లబ్ద ప్రతిష్ఠులకు అందజేశారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు డా.యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, గౌరవ అతిథి ఆంధ్రప్రదేశ్ పూర్వపు సభా పతి మండలి బుద్ధ ప్రసాద్, ప్రత్యేక అతిథిగా మహాకవి కాళ్లకూరి నారాయణరావు ముని మనుమడు జస్టిస్ కె.జి.శంకర్, ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి, పద్మశ్రీ డా.కూటికుప్పల సూర్యారావు, శుభోదయం గ్రూప్ సంస్థల ముఖ్య కార్య నిర్వహ ణాధికారి కలపటపు శ్రీలక్ష్మీ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి డా.కొమరగిరి సుహాసినీ ఆనంద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ ప్రారంభంలో హైదరాబాద్‌కు చెందిన మధురగాయిని ఆలమూరు రాధాకుమారి చేసిన కొప్ప రపు కవుల పద్యగానం వీనుల విందు చేసింది. రాంభట్ల నృసింహశర్మ తన సమయోచిత వ్యాఖ్యాన పటిమతో కార్యక్రమాన్ని విజయపథంలో నడిపించారు.

## నేడు ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

భీమునిపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు భీమిలి నియో జకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని చేతుల మీదుగా భీమిలి నియోజకవర్గం జీవిఎంసిలో ఆరోగ్య కేంద్రాలు కార్యక్రమాలు ప్రారంభోత్సవం ఆదివారం 11న జరుగునని భీమిలి నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షులు భీమిలి వైస్ఎంపిపి బోని బంగారు నాయుడు తెలిపారు. వారు మాట్లాడుతూ 6వ వార్డు పిఎం పాలెంలో మధ్యాహ్నం 2:30 గం.లకు, 3:30 గం.లకు కొమ్మాది ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం, 4గం.లకు 5వ వార్డు మారికవలస (రాజీవ్ గృహ కోలనీ)లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం సాయంత్రం 5గం.లకు 7వ వార్డు స్వాతంత్ర్య నగర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమాలు జరుపబడునని తెలిపారు. విశాఖ ఇన్‌చార్జ్ ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, నగర మేయర్ గొలగాని హరి కుమారి, జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునరావు, నగరకమిషనర్ లక్ష్మిషా హాజరవుతారని తెలిపారు.



## అన్నదాన కార్యక్రమం

భీమునిపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

శ్రీ వరసిద్ది వినాయక మహోత్సవాల సందర్భంగా భీమిలి చిన్న బజార్ క్రియేటివ్ బాయ్స్, కొంకి వీధి యువత ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త ముత్తంశెట్టి మహేష్, నాగవంశం కుల పెద్దలు ముత్యాలరావు కంటుభుక్త రామానాయుడు, గాడు సన్యాసి నాయుడు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## చేపల పంటకు నష్టం

భీమునిపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



తాటితూరు స్వదేశీయ పారిశ్రామిక సహకార సంఘం ఎ-59కు చెందిన చిట్టివలస గ్రామంలో చిట్టివలస పెద్దచెరువులో పెంచుతున్న మంచినీటి చేపలు ఈ రెండు రోజులు అకాల వర్షంతో నీటి ఒత్తిడి వలన సపట వద్ద భీమిలి రోడ్డుకు ఆను కొని ఉన్న తూములకు చేపలు బయటకు పోకుం డా వేసిన రక్షణ వలలు పడిపోవడంతో అధిక పంట నష్టం జరిగింది. స్వదేశీయ మత్స్యకారులు రెండు రోజులు నుంచి భీమిలి రోడ్డులో చిన్న పాటి గుడారం ఏర్పాటు చేసుకుని ఉన్న సంపదను కాపాడుకోవడం కోసం వర్షంలోనే ఉంటూ అక్కడే భోజనాలు చేస్తూ రోడ్డు పాలైన సంపద పరులు పాలవుతుంటే ఏమీ చేయలేని నిస్సాహాయ స్థితిలో ఉండిపోయారని ఈ రెండు రోజుల పంట నష్టం అంచనా విలువ రూ. 2లక్షల వరకు ఉండవచ్చని తెలిపారు.

## జాతీయ మత్స్యకార సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా వెంకటేష్

నక్కపల్లి, సెప్టెంబర్10 ప్రభాతవార్త



జాతీయ మత్స్యకార సంఘం నూతన అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా కోవిరి వెంకటేష్‌ను జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చింత కాయల ముత్యాలు నియమించారు. మత్స్యకారులు సమస్యపై మరింతగా పనిచేయాలని తెలిపారు. మత్స్యకారులు సమస్యలు, సంక్షేమం, సంఘ అభివృద్ధికై పనిచేయాలని అన్నారు. మత్స్యకార సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. ఈ మేరకు కోరి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాలుష్య పరిశ్రమల వల్ల నష్టపోతున్న సంపదను రక్షించే విషయంలో జాతీయ మత్స్యకార సంఘం తరపున గ్రామాల్లో మత్స్యకారులను చైతన్య పరిస్థితి తెలిపారు. రానున్న కాలంలో కాలుష్య పరిశ్రమలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని నిబంధనలు అధిగమించి వ్యవహరిస్తున్న ఔషధ పరిశ్రమలు వ్యతిరేకంగా రాష్ట్ర స్థాయిలో అధికారులు కలలు ఉన్నామని చెప్పారు. మత్స్యకారులకు న్యాయం జరిగేంత వరకు దశలవారీగా పోరాటం చేస్తామని వెంకటేష్ స్థానికులు తెలిపారు.

## కేజీబీవీ విద్యార్థినుల సమస్యలు తక్షణమే పరిష్కరించండి

**అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారాయణ**

పాడేరు, సెప్టెంబర్10, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు ప్రధాన కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాలలో జరిగిన సంఘటనలు చాలా బాధాకరమని అరకు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సత్య నారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవీబీవి పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించలేని స్థితిలో ప్రభుత్వం, అధికారులు ఉన్నారని విద్యార్థులు రోడ్డెక్కే స్థితికి తీసుకురావడం చాలా బాధాకరమన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయటం లేదని అధికారులు స్పందించి తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షాన విద్యార్థులతో కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామని అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సత్యనారాయణ హెచ్చరించారు.

## కేజిబివి విద్యార్థినుల సౌకర్యాల లేమిపై సమగ్ర నివేదిక సమర్పించండి

**బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం**

పాడేరు, సెప్టెంబర్10 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోని పాడేరు కేజీబివి విద్యార్థులు కనీస వసతులు లేమితో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసనకు దిగిన ఘటనపై విచారణ జరిపించి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా.గొండు సీతారాం జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా, పాఠశాలలో కనీస వసతులు కల్పించబడ్డయా, త్రాగునీటి సమస్యపై, సక్రమంగా భోజనాలు అందిస్తున్నారా లేదా అన్న విషయంపైన పూర్తి సమాచారం పొందుపరుస్తూ సమాచారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

## 141 కేజీల గంజాయి పట్టివేత

చింతపల్లి(నర్సీపట్నం) సెప్టెంబరు 10 ప్రభాతవార్త



చింతపల్లి వాహనాల తనీఖీలో భాగంగా గంజాయిని తరలిస్తున్న 7గురుని అరెస్ట్ చెసి రిమాండ్ కు తరలించామని ఇన్‌చార్జ్ సిఐ అశోక్ కుమార్ శనివారం తెలిపారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ చింతపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్‌కు వచ్చిన సమాచారం మేరకు ఆయన సిబ్బందితో చింతపల్లి టి.జంక్షన్‌లో వాహనాలను తనిఖీచేస్తుండగా ఢిల్లీకి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయిని పట్టుకొని వస్తుండగా వారిని పట్టుకొన్నామని తెలిపారు. వారి వద్ద నుంచి 30 కేజీలు గంజాయిని పట్టుకుని ఎక్కడ కొన్నారని అడగ్గా జి కే వీధి మండలం దారకొండ పంచాయితీ చెక్కలమద్ది గ్రామంలో కిముడు బుల్లి అనే వ్యక్తి దగ్గర కొన్నామని చెప్పారు. ముద్దాయి ఇచ్చిన సమాచారం మేరకు దారకొండ పంచాయితీ చెక్కలమద్ది గ్రామానికి వెళ్ళామని అక్కడ కిముడు బుల్లి అనే వ్యక్తితో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురిని పట్టుకోవడం జరిగిందని వారి వద్ద నుంచి 141 కేజీల గంజాయి పట్టుకున్నామని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ముగ్గురిని, ఢిల్లీ కి చెందిన ముగ్గురిని పట్టుకుని రిమాండుకు తరలించామని పట్టుకొన్న గంజాయి విలువ రూ.2 లక్షల 62 వేలు ఉంటుందని తెలిపారు.

## కస్తూర్బా గాంధీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**జిఎస్‌యు నాయకుల డిమాండ్**

పాడేరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కస్తూర్బా గాంధీ విద్యార్థులు అనేక సమస్యల పట్ల ఇబ్బంది పడుతున్నారని దానికి అధికారులు గుర్తించి వారి సమస్యలను పరిష్కారం చేయాలని జిఎస్‌యు నాయకులు డిమాండ్ చేయడమైందని తెలిపారు. ప్రధాన డిమాండ్లు ఏమనగా విద్యార్థులకు సరిపడా వంట కుక్‌లను నియమించాలని, విద్యార్థులు చదువుకోవడానికి టీచర్లను నియమించాలని విద్యార్థులకు బాత్రూంల సదుపాయం కల్పించాలని నూతనంగా ఏర్పడుతున్న కస్తూర్బా గాంధీ కళాశాల భవనంను త్వరగా పూర్తి చేయాలని జిఎస్‌యు నాయకులు బూడి సుమన్, బూడిద మాధవరావు, వెచ్చంగి నానిబాబు సవర రాజు తదితరులు డిమాండ్ చేశారు.

## పెద్దేరు ద్వారా మూడు విడతలుగా 790 క్యూసెక్కులు నీరు విడుదల

మాడుగుల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు మూడు విడుతలుగా 790 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. తొలిత ఉదయం 6 గం.లకు జలాశయం వద్ద 15 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా 401 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి చేరింది. దీంతో 370 క్యూసెక్కులు నీరు విడుదల చేశారు. అలాగే సాయంత్రం 495 క్యూసెక్కులు నీరు జలాశయంలోకి చేరగా, 120 క్యూసెక్కులనీరు కాలువల ద్వారా సాగునీరు అందించారు. ఇక రాత్రి 8 గంటలకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్టు పెద్దేరు ఎఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## వినాయక ఉత్సవాలలో పాల్గొన్న పైలా

మాడుగుల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మాడుగుల నియోజక వర్గంలో జరుగుతున్న వివిధ గణపతి ఉత్సవాలలో శనివారం మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్థానిక నాయకులతో సమస్యలపై చర్చించారు. దానిలో భాగంగా చీడి కాడ మండలం దిబ్బపాలెం, వింటిపాలెంలో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కూడా పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14న రష్యన్ ఎడ్యుకేషన్ ఫెయిర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్ అండ్ కల్చర్ (దక్షిణ భారతదేశంలోని రష్యన్ కాన్సులేట్ యొక్క సాంస్కృతిక విభాగం), రష్యన్ విశ్వవిద్యాలయాలకు అధీకృత భారతీయ ప్రతినిధి అయిన స్టడీ అబ్రాడ్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్‌తో కలిసి సెప్టెంబర్ 14 నుండి 16వ తేదీ వరకు వరుసగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు నగరాలలో రష్యన్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2022ను నిర్వహిస్తున్నది. ప్రవేశం ఉచితంగా ఉండే ఈ ఫెయిర్ ఉదయం 10 గం.ల నుంచి సాయంత్రం 5 గం.ల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుంది. రష్యన్ మెడికల్, ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 20వ ఎడిషన్ ఫెయిర్ రెండవ భాగం సెప్టెంబర్ 14న విశాఖపట్నంలోని హోటల్ దసపల్లాలో, సెప్టెంబర్ 15న విజయవాడలోని హోటల్ డివి మనోహర్‌లో, సెప్టెంబర్ 16న నెల్లూరులోని హోటల్ డి.ఆర్ ఉత్తమలో నిర్వహించనున్నారు.

## ఆత్మహత్యల నివారణకు పోలిస్ శాఖ కృతనిశ్చయంతో ఉంది

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

ఆత్మహత్యలను నివారించటానికి పోలీసు శాఖ కృతనిశ్చయంతో ఉందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. అంతర్జాతీయ ఆత్మహత్యా నివారణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ శాఖ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సంయుక్తంగా నగరంలో బీచ్ రోడ్, కాళీమాత ఆలయం వద్ద శనివారం ఉదయం ర్యాలీ నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ఆత్మహత్యా నివారణ దినోత్సవంలో పోలీసు శాఖ భాగం కావడం చాలా ఆనందం కలిగించిందని, ప్రభుత్వం సమాజంలోని ఆత్మహత్యలను తగ్గించాలనే కృత నిశ్చయంతో ఉండడం వలన ఈ దిశగా వైద్య, పోలీసు శాఖలు అడుగులు వేస్తున్నాయని, ఆత్మహత్య ఒక్కరితో పోయేది కాదని అది కుటుంబంతో పాటూ కావాల్సిన వ్యక్తులకు ఎంతో శోకం కలిగిస్తుందని, ఈ విషయాన్ని గుర్తించి ఎవరైతే మన చుట్టు ప్రక్కల నిరాశ, తీవ్ర ఒత్తిడిలో ఉన్నారో వారిని గుర్తించి సకాలంలో చర్యలు తీసుకున్నట్లయితే తప్పనిసరిగా ఆత్మహత్యలు నివారించిన వాళ్ళమవుతాం అలాగే వారి జీవితాన్ని, వారి కుటుంబాన్ని కూడా కాపాడిన వాళ్లమవుతాం అని తెలియజేశారు. నిరాశ, ఆత్మనూన్యత ఇతర మానసిక ఒత్తిడితో బాధ పడుతుంటే డాక్టరును సంప్రదించాలని, ఈ విషయంలో సోషల్ స్టిగ్మాను విడనాడాలని, మానసిక వైద్య నిపుణులను సంప్రదించాలని, ఆధునిక సమాజంలో వైద్య సదుపాయాలను వినియోగించుకోవడానికి సంసయించరాదని తెలిపారు. విశాఖపట్నంలో గత రెండు సంవత్సరాల కంటే ఈ సంవత్సరం ఆత్మహత్యలలో తగ్గుదల కనిపిస్తుందని ఇది కొంత ఆశాజనక విషయం అని, సమాజంలో మన బాధ్యత మనం తెలుసుకొంటూ వీటిని అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిరాశ నిస్పృహలలో ఉండి ఆత్మహత్యకు ప్రయత్నిస్తే డయల్ 100కు తెలియజేస్తే తక్షణమే స్పందించి వారి ప్రయత్నాన్ని నివారించడానికి కృషి చేస్తామన్నారు. ఇటీవల కాలంలో నలుగురు వ్యక్తులు బీచ్ నందు ఆత్మహత్యకు ప్రయత్నిస్తే వారి కుటుంబ సభ్యుల సహాయంతో వారిని కాపాడడం జరిగిందని, ఇటీవల కాలంలో ఆత్మహత్యకు పాల్పడే ముందు వారి కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు మెసెజ్ చేయడం చూస్తున్నామని, అవి వచ్చిన వెంటనే పోలీసులకు తెలియజేస్తే వెంటనే కాపాడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందులో పోలీసు శాఖను భాగస్వామ్యం చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డి.సి.పి సుమిత్ సునీల్ గరుడ్, డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, మానసిక వైద్య నిపుణులు డా.భాగ్యారావు, ఆంధ్రప్రదేశ్ ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ శాఖ నుండి అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ హెచ్.సి.స్వామి నాయుడుకి ప్రశంసల వెల్లువ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర ట్రాఫిక్ విభాగంలో ఎం.వి.పి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ స్వామి నాయుడుకి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గత నెలలో మద్దిలపాలెం వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో అటుగా వెళ్తున్న కాంక్రీట్ లారీ నుండి కాంక్రీట్ చిప్స్ పడ్డాయి. వాటి వల్ల కొందరు ద్విచక్ర వాహనదారులు జారి పడడం గమనించిన హెడ్ కానిస్టేబుల్ స్వామి నాయుడు ఒక చెక్కతో వాటిని పక్కకు తోస్తూ శుభ్రం చేస్తున్నాడు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న వాహనదారులు ఆ సన్నివేశాన్ని మొబైల్‌లో వీడియో షూట్ చేసి స్వామినాయుడుని అభినందిస్తూ యూట్యూబ్‌లో పోస్ట్ చేశారు. ఆ వీడియో బాగా వైరల్ అయ్యింది. ఆంధ్రప్రదేశ్ హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి తానేటి వనిత ఆ వీడియోని చూసి ప్రశంసించి నగర పోలీస్ కమిషనర్‌కి తెలి యజేసారు. ఈ విషయం తెలుసుకున్న నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ హెడ్ కానిస్టేబుల్ బి.స్వామినాయుడుని తన కార్యాలయాని కి పిలిచి రివార్డుతో పాటుగా ప్రశంశా పత్రం అందజేసి అభినందించారు.

## సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు

**ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలి -ప్రతీ సమస్యకు ఖచ్చితంగా పరిష్కారం ఉంటుంది -అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందని, సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని అనకా పల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి అన్నారు. శనివారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా అనకాపల్లి జిల్లా పోలీసు ఆధ్వర్యంలో అనకాపల్లి రింగ్ రోడ్డు నుండి ఫోర్ రోడ్ జంక్షన్ వరకు విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో అనకాపల్లి, విశాఖపట్నంలో వివిధ కళాశాల విద్యార్థులు, పోలీ సులు పాల్గొన్నారు. రింగ్ రోడ్డు నుండి ఫోర్ రోడ్ జంక్షన్ వరకు విద్యార్థులు ప్లకార్డులుతో ర్యాలీ గా వచ్చి మానవహారంగా ఏర్పడి ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు తదితర నినాదాలు చేశారు. ఆత్మహత్యలు నివారణ కొరకు ప్రజలకు, విద్యార్థులకు చైతన్యం, అవగాహన కల్పిం చడంలో భాగంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. అలాగే విద్యార్థులు ముఖ్యంగా చదువులో ర్యాంకులు, మంచి మార్కులు రావాలని చూడాలని, చదువు పైనే దృష్టి సారించాలని, ఎటువంటి వేరే ఆలోచనలు పెట్టుకోవద్దు అన్నారు. అలాగే మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సూచనలు, సలహాలు పాటిస్తూ ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. ఒకవేళ పరీక్షల్లో ర్యాంకులు రాకపోయినా, మార్కులు తక్కువ వచ్చినా దానిని పెద్ద సమస్యగా తీసుకొని బాధకుండా వాటిని పరిష్క రించుకొనేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమాజంలో ప్రతీ ఒక్కరికీ సమస్యలు ఉంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు పోవాలన్నారు. ప్రతీ సమస్యకు ఖచ్చితంగా పరిష్కారం ఉంటుందని, సమస్యకు ఆత్మహత్యలు పరిష్కారం కాదన్నారు. ఆత్మహత్య చేసుకునే వారిలో రెండు రకాలు వాళ్ళు ఉంటారని, వారిలో క్షణికావేశంతో చేసుకునే వారు ఆత్మహత్య చేసుకోవాలని ముందుగా అనుకునేవారు ఉంటారన్నారు. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడే వారిని ఆపగలిగితే తర్వాత వారే పశ్చాత్తాప పడతారన్నారు. మానసిక సమస్యలు, డిప్రెషన్‌తో ఆత్మహత్య చేసుకోవాలనే వారిని కుటుంబ సభ్యులు, స్నేహితులు గుర్తించి సానుభూతితో నీకు మేము ఉన్నాం అని ధైర్యాన్ని, భరోసానీ కల్పించాలన్నారు. అవసరమైన వారికి మానసిక వైద్యుడు వద్దకు తీసుకువెళ్లి కౌన్సిలింగ్ ద్వారా లేదా డిప్రెషన్ మెడిసిన్స్‌తో నయం చేసి రక్షించుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి బి.సునీల్, దిశ డిఎస్పి మల్ల మహేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు మోహన్ రావు, రవికుమార్, లక్ష్మి, శ్రీను, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో లీగల్ మెట్రాలజీ అధికారుల దాడులు

**పలు షాపింగ్ మాల్స్‌లలో విస్తృత తనిఖీలు -9 జిల్లాల నుండి 10 బృందాలు తనిఖీల్లో పాల్గొన్న వైనం -పలు వ్యాపార సంస్థలపై 61 కేసులు నమోదు**

(విశాఖ క్రైం - ప్రభాతవార్త)



విశాఖ నగర పరిధిలో షాపింగ్ మాల్స్ వ్యాపార సముదాయాలపై లీగల్ మెట్రాలజీ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పౌర సరఫరాల మంత్రి వెంకటేశ్వరావు ఆదేశాల మేరకు చేపట్టిన తనిఖిలలో శ్రీకాకుళం నుండి తూర్పు గోదావరి 9 జిల్లాలకు సంబంధిచిన తూనికలు కొలతల శాఖా అధికారులు 10 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వాల్-మార్ట్, మెట్రో, షాపర్స్ స్టాప్, డెకత్లాన్, క్రోమా, విశాల్ మార్ట్, లైఫ్ స్టైయిల్ మాల్స్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖిలలో వివిధ కంపెనీలు తయారు చేసిన ప్యాకేజీ వస్తువల పైన, లీగల్ మెట్రాలజి చట్టం, ప్యాకేజీ కమోడిటీస్ నిబంధనలు ప్రకారము తప్పని సరిగా ముద్రించవలసిన వివరములు, అనగా తయారీదారుని పేరు, చిరునామా, నికర బరువు, తయారు చేయ బడిన తేదీ, గరిష్ట చిలర అమ్మకపు ధర, మొదలగునవి తనఖీ చేశారు. ప్యాకేజీపైన ముద్రించి ఉన్న ధరకంటే ఎక్కువ ధరకు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖిలలో ప్యాకేజీ పైన ముద్రించిన నికర బరువు కలిగి ఉన్నదో లేదో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు అనం తరం వ్యాపార సంస్థలపై 61 కేసులు నమోదు చేసి సదరు ప్యాకేజీలను సీజ్ చేశారు. ఈ తనిఖీ లలో తూనికలు కొలతల శాఖ విశాఖపట్నం సంయుక్త నియంత్రకులు జి.రాజేష్ కుమార్, ఉప నియంత్రకులు బి.మధు సూధన్ రెడ్డి, విజయనగరం ఉప నియంత్రకులు ఎన్.జనార్ధన్, నెల్లూరు ఉప నియంత్రకులు కె.టి.రవి కుమార్, కాకినాడ ఉప నియంత్రకులు బి.మనోహర్ అధ్వర్యంలో 9 జిల్లాల సహాయ నియంత్రకులు పరిశీలకులు పాల్గొన్నారు.

## ఉమెన్ సేఫ్టీ, పోస్కో యాక్ట్‌పై అవగాహన కార్యక్రమం

**-విద్యార్థులచే దిశా యాప్ ఇన్‌స్టాలేషన్స్**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు శనివారం దిశా పోలీస్ స్టేషన్ ఎసిపి డాక్టర్ ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో దిశ పోలీస్ స్టేషన్ ఎస్సై పాపారావు పిఎంపాలెంలోని సాంకేతిక కళాశాల విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, ఉమెన్ సేఫ్టీ, పోస్కో యాక్ట్‌లపై వివరించారు. అలాగే దిశాయాప్ ప్రాముఖ్యత గురించి వివరించి వారితో దిశా యాప్ ఇన్‌స్టాల్ చేయించారు.

## భారీ లోన్ యాప్ మోసంలో మరో మహిళ అరెస్ట్

**జయ సింహారెడ్డి భార్యను విచారించి నిందితురాలిగా గుర్తించిన పోలీసులు -నెట్వర్క్ వెనకున్న ప్రధాన నిందితుడి కోసం లోతైన దర్యాప్తు**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

భారీ లోన్ యాప్ మోసంలో మరో మహిళను సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. హైదరాబాద్‌కి చెందిన జయ సింహారెడ్డిని గత నెల 30న అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించిన సైబర్ క్రైమ్ పోలీసులు తాజాగా అతని భార్య రాజు శ్వేత రెడ్డి(31) అదుపులోనికి తీసుకొని విచారించారు. ఈ మేరకు నిందితుడు జయ సింహారెడ్డితో పార్టనర్ నాలుగు ఫేక్ కంపెనీలని సృష్టించి బ్యాంక్‌లో కరెంట్ అకౌంటులు ఓపెన్ చేసి ట్రాన్సాక్షన్ చేయటం వల్ల రాజు శ్వేత రెడ్డిని కూడా రిమాండ్‌కి తరలించారు. ఈ ఖాతాలన్నీ చైనాకి చెందిన కెవిన్ వాంగ్‌కి చెందినట్టు నిర్ధారించారు. వివరాల్లోకి వెళ్తే విశాఖ నగరానికి చెందిన ఓ మహిళ తన అవసరం నిమిత్తం మే17న గూగుల్ ప్లే స్టోర్ నుంచి షటిల్ లోన్ అనే యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని రూ.5 వేలుకి అప్లై చేశారు. మరుసటి రోజున ఆమె అకౌంట్‌కి రూ.5 వేలను జమ చేశారు. అందులో రూ.3 వేలు తిరిగి చెల్లించుటకు మూడు రోజులు గడువు ఇచ్చారు. కానీ గడువు తేదీ రాకముందే లోన్ యాప్ ఇన్‌స్టాల్ చేసే క్రమంలో బాధితురాలు తన ఫోన్ నంబర్లు, గ్యాలరీ అలౌ అనే ఆప్షన్ను ఒకే చేసి అనుమతి ఇవ్వడంతో వారు ఫోన్ చేసి అదనంగా డబ్బులు కట్టమని వేధించారు. దానికి తోడు అసభ్యకరంగా మాటలు ఆడుతూ, ఆమె ఫోటోలని మార్ఫింగ్ చేసి ఆమె బంధువులకి, స్నేహితులకి పంపించారు. అంతటితో ఆగకుండా ఆమెకు ఫోన్ చేసి డబ్బులు కట్టని యెడల ఆమె గూగుల్ అకౌంటులో వున్న కాంటాక్ట్స్ అందరికీ ఫోటో పెడతానని బెదిరించారు. బాధితురాలు భయంతో వారు చెప్పినట్లుగానే డబ్బులు పంపించారు. మరుసటి రోజు కూడా వాట్స్ యాప్ నుంచి లోన్ డ్యూ కట్టాలిసి వుందని మెసేజ్ చేశారు. కట్టని యెడల ఫ్యామిలీ మెంబర్స్ అందరికీ ఫోన్లు చేస్తామని బెదిరించారు. దీంతో బాధిత మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఉత్తర్వులు మేరకు సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కేసు దర్యాప్తు చేసి ఆరా తీయగా ఆమె వేసిన డబ్బులు తెలంగాణ, నిజాంపేటలో వున్న కెనరా బ్యాంక్ అకౌంట్‌కి జమ అయిన్నట్లుగా గుర్తించారు. వెంటనే తన సిబ్బందితో రంగంలోకి దిగి, బ్యాంక్ ఉద్యోగులని సంప్రదించారు. కేవైసి ఆధారంగా ఆ ఖాతా ఒక ఫర్మ్ అకౌంట్‌గా తెరవబడినట్లు గుర్తించారు. ఆ ఖాతాకు లింకు అయి వున్న ఫోన్ నెంబర్ ఆధారంగా మరొక ఆరు నెంబర్లని గుర్తించి అందులో ఉపయోగంలో వున్న రెండు నెంబర్లతో రెండు బృం దాలుగా విడిపోయి మొబైల్ నెట్ వర్క్ ఆధారంగా జయ సింహ రెడ్డి అనే వ్యక్తిని అదుపు లోనికి తీసుకొని రిమాండ్‌కి తరలించిన విషయం తెలిసిందే. మొత్తంగా నేరస్తుడు జయ సింహారెడ్డి 11 ఫేక్ కంపెనీ పేర్ల మీద 14 కరెంట్ అక్కౌంట్స్‌ని చైనా వారికి అందించాడు. అందుకుగాను ఇప్పటి వరకు జేయసింహ రూ.కోటి పది లక్షల రూపాయలు లబ్ది పొందినట్లుగానూ గుర్తించారు. ఆ అక్కౌంట్స్ అన్నీ చైనా జాతీయులు లోన్ యాప్ ద్వారా వచ్చే డబ్బుల రికవరీ నిమిత్తం వాడుతున్నట్టు గుర్తించారు. ఈ నెట్‌వర్క్ వెనుక వున్న ప్రధాన ముద్దాయి కోసం లోతైన దర్యాప్తు చేస్తున్నారు.

## స్పాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

**-చట్టవిరుద్ధంగా స్పాలను నిర్వహిస్తున్నట్టు గుర్తింపు -డోర్లు అమర్చి గదుల లోపల క్రాస్ జెండర్ మసాజ్ చేయిస్తున్నట్టు నిర్ధారణ -నిర్వహకులపై పలు కేసులు నమోదు**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో టాస్క్ ఫోర్స్ అధికారులు స్పా సెంటర్లపై దాడులు నిర్వహించారు. మసాజ్ ముసుగులో వ్యభిచారం చేయిస్తున్నట్టు గుర్తించారు. సిటీ పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఎస్బి ఏడిసిపి ఆనందరెడ్డి సూచనల ప్రకారం టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జ్ ఏసీపీ గోవిందరావు తన బృందాన్ని రంగంలోకి దించి త్రీటౌన్ పోలీసులు సహాయంతో త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు స్పాలు, మసాజ్ సెంటర్‌లపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. పోలీసులు చేపట్టిన దాడుల్లో చట్టవిరుద్ధంగా స్పాలను నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. కొన్ని స్పా నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా డోర్లు అమర్చి గదులు లోపల క్రాస్ జెండర్ మసాజ్ చేయిస్తున్నట్టు గుర్తించారు. అంతేకాకుండా షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం కొన్ని స్పాలలోని సరైన అనుమతులు లేకుండా నడుపుతున్నట్టు నిర్ధారించారు. సదరు స్పా లపై షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, ఇమ్మోరల్ ట్రాఫికింగ్ యాక్ట్ సెక్షన్స్ 5, సెక్షన్ 188 ఐపిసి ప్రకారం నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. అనుమతులులేని స్పాలు నడిపే స్పా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జ్ ఏసీపీ గోవిందరావు హెచ్చరించారు.

## నేడు రాజయ్య పేటలో మెగా వైద్య శిబిరం

నక్కపల్లి, సెప్టెంబర్ 10 పభాతవార్త

మండలంలోని రాజయ్యపేటలో ఎజ్జల ముసలమ్మ జ్ఞాపకార్ధంగా కుటుంబ సభ్యులు యువకులు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ థైరాయిడ్ గుండెకి సంబంధించిన వ్యాధులు పరీక్షిస్తారని తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రజలు కూడా ఉపయోగించుకోవాలని కోరారు.

## యోగాసనా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మెగా పోటీలు



పరవాడ, సెప్టెంబర్10, ప్రభాతవార్త

విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పెంపొం దించి సన్మార్గంలో నడిపించే శక్తి మెగాకు ఉందని ఎంపిపి పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. అనకాపల్లికి చెందిన యోగాసన స్పోర్ట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలను శనివారం స్థానిక మరిడిమాంబ కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాల విద్యార్థులు యోగా పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. అంతర్జాతీయ యోగా పోటీల్లో బంగారు పతకం సాధించిన దేశపాత్రునివానిపాలెం సైన్సు ఉపాధ్యాయులు చక్రవర్తిని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, విశాఖజిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం మాజి కార్యదర్శి యంవి నాగేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లా రవిశంఖర్, అంజనేయులు, వర్కింగ్ ప్రెశిడెంట్ బి అన్నాజిరావు, కోశాధికారి లోవరాజు, ప్రతినిధులు కుమార్, శ్రీదేవి, తులసి, సత్యవతి, షమ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# గిరిజనుల సమస్యల పరిష్కారానికై స్పెషల్‌డ్రైవ్

## – రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ కుంబా హారిబాబు

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంబా రవిబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన ఆయన రెండవరోజైన శుక్రవారం సాయంత్రం జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వాడిగా వేడిగా జరిగిన ఈ సమావేశంలో కుంభా హరిబాబు జిల్లా పర్యటనలో తన దృష్టికి వచ్చిన గిరిజనుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమావేశానికి కొందరు అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తపరిచారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రాంతాలలో గిరిజనుల పిల్లలకు కనీసం ఆధార్‌కార్డులు లేవన్నారు. ఇక అనేక గిరిజన ప్రాంతాలలో రోడ్లు తదితర మౌళిక సదుపాయాలు లేవన్న ఆయన ఇందుకు కారణం జిల్లాస్థాయిలోని పాలనాపరమైన లోపాలేనన్నారు. ప్రభుత్వస్థాయిలో గిరిజనుల సంక్షేమానికి రూ. కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా క్షేత్రస్థాయికి ఆ నిదులు చేరడం లేదన్న ఎస్టీ కమీషన్ చైర్మన్ పాలనాపరమైన లోపాలే ఇందుకు కారణాలుగా కనిపిస్తున్నాయన్నారు. అదేవిధంగా బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ విషయంలోనూ జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతోందన్న ఆయన జిల్లా పర్యటనలో తన దృష్టికి వచ్చిన ఇటువంటి సమస్యలన్నీ రెండు నెలల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా గిరిజనులపై జరుగుతున్న దాడులపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులను ఆదేశించామన్న కుంభా హరిబాబు కావలిలో భూములు లేని నిరుపేద గిరిజనులకు భూములు పంపిణీ చేయాలని కలెక్టర్‌కు సూచించామన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగరపాలకసంస్థ కమీషనర్ హరిత, ఏఎస్పీ హిమవతి, ఐటిడిఏ పీఓ మందరాణి, ఎస్టీ కమీషన్ సభ్యులయిన మురళి, శంకర్, రామలక్ష్మి, లీలాసురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి నుండే పోటీచేస్తా.. అభివృద్ధి చేసి చూపిస్తా..

## జనసేన రాష్ట్ర పిఏసి చైర్మన్, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహార్

**కొల్లిపర,సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో మరలా తెనాలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ప్రజల అదరాభిమానాలతో మంచి మెజార్టీతో గెలిచి చూపిస్తానని జనసేన రాష్ట్ర పీఏసీ చైర్మన్,మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహార్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరలో సినీ నిర్మాత,జనసేన నాయకుడు వీఎస్.రామిరెడ్డి స్వగృహంలో జరిగిన సమావేశంలో నాదెండ్ల మాట్లాడుతూ అభివృద్ధి చేయటానికి చిత్తశుద్ధి ఉండాలే గాని ఉపన్యాసాలతో కాదన్నారు.గతంలో తాను ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొంది నియోకవర్గాన్ని రూ.1200 కోట్లతో అభివృద్ధి చేసానని..దానిలో ఒక్క కొల్లిపర మండలంలోనే రూ.600 కోట్లు ఖర్చు చేసి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసానని చెప్పారు.రాష్ట్రంలోనే కొల్లిపర మండలాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నానని స్పష్టం చేసారు.మండలాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించటానికి తనవంతు కృషి చేస్తానన్నారు.చాలా రోజులు తర్వాత కొల్లిపర మండలం రావటం జరిగిందని..తనపై కొల్లిపర మండల ప్రజలు చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరువనన్నారు.గతంలో కొల్లిపర మండలంలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా ప్రజల ఆనందోత్సహాల మధ్య జరిగేదని..మరలా ఆ రోజులు తిరిగి వస్తాయన్నారు.నిధులు సమీకరణ ఒక ఎత్తయితే అభివృద్ధి చేయటం మరొక ఎత్తన్నారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో భూగర్భజలాలు మెరుగుపర్చేందుకు చెడ్‌డ్యామ్ నిర్మించటానికి తన వంతు కృషి చేస్తానన్నారు.సమావేశంలో జనసేన రాష్ట్ర జాయింట్ కార్యదర్శి బండారు రవికాంత్,మండల పార్టీ అద్యక్షుడు యర్రు వెంకయ్యానాయుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తోటకూర వెంకటరమణారావు,జిల్లా కార్యదర్శి పెరికల రాంబాబు,మండల ప్రధాన కార్యదర్శి పోసా చౌడేశ్వరరావు,వివిధ గ్రామాల జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైల్వే కార్మికుల సంక్షేమమే ధ్యేయం

## - గుంతకల్లు సీనియర్ డిపిఓగా బాధ్యతలు చేపట్టిన చౌహాన్



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** "రైల్వే కార్మికుల సమస్యలను సానుకూల వాతావరణంలో, దృక్పథంతో పరిష్కరించడంతోపాటు, వారి సంక్షేమంకై కృషి చేయవలసిన బాధ్యత తమపై ఉందని గుంతకల్లు సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్ పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో సిబ్బంది వ్యవహారాల విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించడంతోపాటు ఇంకొందరికి ఖాళీల ప్రాతిపదికన స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఇక్కడ సీనియర్ డిపిఓగా పనిచేస్తున్న అనురాగ్ వాధ్వను భారతీయ రైల్వే అనుబంధ సంస్థ క్రిస్, హెచ్ఆర్ విభాగం అధికారిగా డిప్యూటేషన్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో, జయశంకర్ చౌహాన్‌ను సీనియర్ డిపిఓగా పదోన్నతి కల్పించి గుంతకల్లు డివిజన్‌కు బదిలీ చేశారు. గతంలో చౌహాన్, గ్రూప్ బి అధికారిగా ఎంపికై, గుంతకల్లు, విజయవాడ డివిజన్లలో ఎపిఓగా, సీనియర్‌స్కేల్ పదోన్నతిపై సికింద్రాబాద్‌లోని లాలాగూడ వర్క్‌షాప్ డబ్ల్యూపిఓగా, నాందేడ్ డివిజన్ డిపిఓ (కోఆర్డినేటర్)గా విధులు నిర్వర్తిస్తూ, ప్రస్తుతం జెఎ పదోన్నతిపై గుంతకల్లు డివిజన్ సీనియర్ డిపిఓగా నియమితులైన గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, మురళీకృష్ణ, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులను గౌరవ పూర్వకంగా కలిశారు. అలాగే తన విభాగం అధికారులు కిశోర్‌కుమార్, బరోసీ, ఆయా విభాగాల సీనియర్ సబార్డినేటర్లతో సమావేశమై రైల్వే కార్మికుల సమస్యలను సాధ్యమైనంత మేరకు సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నెస్ బుక్ విజేత దీపక్ రెడ్డికి సీఎం జగన్ అభినందనలు



**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిరంగంలోని తెలుగువారే విశ్వకీర్తిని సాధించాలనే ఆకాంక్షను ఏపీ సీఎం జగన్ వ్యక్తం చేసారు.ఫిలం డైరెక్టర్ దీపక్‌రెడ్డి "ఏమనసా నమహః" అనూ లఘుచిత్రం ద్వారా జాతీయ,.అంతర్జాతీయ స్థాయిలో 513 అవార్డులను అందుకున్నారు. ప్రపంచంలో మరే లఘుచిత్రానికి ఇన్ని అవార్డులు లభించలేదు.దాంతో దీపక్‌రెడ్డికి విశ్వవ్యాప్త గుర్తింపు లభించింది.ఆయనకు గిన్నెస్‌బుక్ ఆఫ్ రికార్డులో స్థానం లభించింది.ఈ సందర్భంగా శుక్రవారం దీపక్‌రెడ్డి శుక్రవారం సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్ దీపక్‌రెడ్డిని అభినందించారు.గిన్నెస్ బుక్ ఆఫ్ రికార్డుల సంస్థ అందించిన పత్రాన్ని,పుస్తకంలో తన పేరు నమోదు జరిగిన అంశాన్ని దీపక్‌రెడ్డి సీఎం జగన్‌కు చూపించారు.దీపక్ సాధించిన విజయాల పట్ల సీఎం జగన్ సంతోషపడ్డారు.ఈ క్రేడిట్ సాధించినందుకు దీపక్‌ను అభినందించారు.ఇంకా సృజనాత్మకతతో మంచి చిత్రాలను నిర్మించాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి

## త్వరలోనే టిఎస్‌ఆర్టీసిలో మరిన్ని సంక్షేమ పథకాలు: చైర్మన్ బాజిరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణకు అంకితం చేసిన మహనీయుడు కాళోజి అని టిఎస్‌ఆర్టీసి చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజాం దమననీతికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా హక్కుల కోసం పోరాడిన ప్రజలమనిషి కాళోజి అని కొని యాడారు. శుక్రవారం బస్‌భవన్‌లో ప్రజాకవి కాళోజి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల విమోచన కోసం గళమెత్తిన కాళోజి జన్మదినాన్ని సీఎం కేసీఆర్ తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి గౌరవించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరంగల్‌లో నెలకొన్న ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టడమే కాకుండా హన్మకొండ పట్టణంలో కాళోజి కళాక్షేత్రం నిర్మిస్తున్నారని తెలిపారు. ఒక గొప్ప వ్యక్తి ఆచరణలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. అతి త్వరలోనే టీఎస్ ఆర్టీసిలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామనీ, సీఎం కేసీఆర్ సహకారంతో ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకు వెళతామని చెప్పారు. టీఎస్ ఆర్టీసి ఇప్పుడిప్పుడే నష్టాల నుంచి బయటికి వస్తున్నదనీ, దీనికోసం ఆర్టీసిలోని ప్రతీ ఉద్యోగి సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న విసి, ఎండి విసి సజ్జనార్, ఇడిలు, ఇతర అధికారులను అభినందించారు.

# కంబదూరు చెరువును పరిశీలించి.. గంగమ్మ తల్లికి జలహారతి ఇచ్చిన మంత్రి ఉషాశ్రీ చరణ్

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** ఇటీవల కురిసిన భారీ వర్షానికి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు చెరువు పూర్తి స్థాయిలో నిండి మరువ పారడంతో శుక్రవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ కంబదూరు వద్దకు చేరుకుని చెరువునుపరిశీలించి అండేపల్లి గ్రామ సమీపంలోని మరువ దగ్గర గంగపూజ చేసి గంగమ్మ తల్లికి జలహారతి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పలువురు అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.



# వారంలో నీట్ రాష్ట్ర స్థాయి ర్యాంకుల ప్రకటన!

## 33 కాలేజీల్లో 5,965 ఎంబిబిఎస్ సీట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2022 ఫలితాలు బుధవారం వెలువడిన నేపథ్యంలో వారంలో రాష్ట్ర ర్యాంకులను విడుదల చేయడానికి కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ కసరత్తు ప్రారంభించింది. ఆలిండియా ర్యాంకులను ప్రకటించిన నేపథ్యంలో వారం రోజుల్లోనే రాష్ట్రస్థాయి ర్యాంకులను ప్రకటించడానికి చర్యలు చేపట్టినట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, మైనారిటీ కాలేజీల్లో కలిపి ఇప్పటి వరకు 5,965 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. మరో మూడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కూడా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ)అనుమతిస్తే మరో 300 సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలోని 33 ప్రభుత్వ, ప్రైవేటు, మైనారిటీ కాలేజీల్లో మొత్తం 5,965 సీట్లు అందుబాటులో ఉన్నాయి. గత ఏడాది వరకు 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 1765 సీట్లు అందుబాటులో ఉండగా.. 23 ప్రైవేటు, మైనారిటీ మెడికల్ కాలేజీల్లో 3,600 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇటీవల 3 ప్రైవేటు మెడికల్ కాలేజీలకు సంబంధించిన అడ్మిషన్లను రద్దు చేసిన నేపథ్యంలో 3600 సీట్లలో 450 సీట్లు తగ్గే అవకాశం ఉంది. వాటిని తీసేస్తే 3150 సీట్లు అందుబాటులో ఉంటాయి. వీటిలో ఒక ప్రైవేటు కాలేజీకి అడ్మిషన్ల ప్రక్రియ కంటే ముందే అనుమతి వచ్చే అవకాశం ఉంటుందని హెల్త్ యూనివర్సిటీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అడ్మిషన్ల ప్రక్రియ నాటికి ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 3,300 సీట్లు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఈ ఏడాది 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించాలని నిర్ణయించింది. వాటిలో సంగారెడ్డి, జగిత్యాల, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి మెడికల్ కాలేజీలకు ఇప్పటికే అనుమతులు వచ్చాయి. దీంతో 8 కాలేజీల్లో 900 సీట్లు అందుబాటులో రానున్నాయి. వీటితో కలిపితే మొత్తం 16 ప్రభుత్వ కాలేజీల్లో 2,665 సీట్లు అందుబాటులో ఉంటాయి. రామగుండం, మంచిర్యాల మెడికల్ కాలేజీలకు కూడా అనుమతులు వస్తే మరో 300 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని హెల్త్ యూనివర్సిటీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 85 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులతో భర్తీ చేయనుండగా.. మరో 15 శాతం సీట్లను నేషనల్ పూల్‌లో భాగంగా దేశంలోని ఇతర రాష్ట్రాల విద్యార్థులతో కన్వీనర్ కోటాలోనే సీట్లను భర్తీ చేయనున్నారు. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు, మైనారిటీ కాలేజీల్లోని ఎంబీబీఎస్ సీట్లలో 50 శాతం సీట్లను కన్వీనర్ కోటాలోనూ.. మరో 50 శాతం సీట్లను మేనేజ్‌మెంట్, ఎన్ఆర్ఐ కోటాలను భర్తీ చేయనున్నారు. ఈ ఏడాది నీట్ పరీక్షకు తెలంగాణ రాష్ట్రం నుంచి 61,207 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 59,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 35,148 మంది(59.27 శాతం) మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు తమకు వచ్చిన ఆలిండియా ర్యాంకులను చూసుకొని ఆందోళన చెందుతున్నారు. అయితే ఆలిండియా ర్యాంకులతో పోల్చితే రాష్ట్ర ర్యాంకులు చాలా తక్కువగా ఉంటాయన్నారు.

# సోమశిల జలాశయానికి భారీగా వరదనీరు



**అనంతసాగరం(నెల్లూరు) సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతాలైన కర్నూలు,అనంతపురం జిల్లాలో కురుస్తున్న వర్షాలతోపాటు కర్నాటకలో కురుస్తున్న వర్షాలతో సోమశిల జలాశయానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. గురువారం నాటికి 40 వేల క్యూసిక్కుల వరదనీరు వచ్చి చేరుతుండగా శుక్రవారం 51 వేల క్యూసిక్కులపైగా వరదనీరు వచ్చి చేరుతోంది.ప్రస్తుతం జలాశయంలో 72 టిఎంసిలు నీటి నిలువ వుండగా 5,6,7,8,11,12 క్రష్టగేట్లు ద్వారా 52 వేల 5 వందల క్యూసిక్కులు వరదనీటిని డెల్టాకు విడుదల చేస్తున్నారు.కండలేరు వరద కాలువద్వారా 7 వేల 9 వందలు,పవర్‌ప్లాంట్ ద్వారా 2 వేల 5 వందల క్యూసిక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

# హైటెక్ భద్రత మధ్య సాఫీగా గణేశ నిమజ్జనం

- అడుగడుగునా పోలీసు పహారా, ఎక్కడికక్కడ సిసి కెమెరాల ఏర్పాటు
- ఏరియల్ సర్వే ద్వారా నిమజ్జన దృశ్యాలను పరిశీలించిన మంత్రులు మహమూద్ అలీ, తలసాని, డిజిపి, సిటీ కొత్వాల్



**హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** జంట నగరాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం జరిగిన సామూహిక వినాయక నిమజ్జనం హైటెక్ భద్రత, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మధ్య సాఫీగా సాగింది. హైదరాబాద్ చరిత్రలో అంతర్భాగంగా మారిన గణేష్ నిమజ్జనం వేడుకలకు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన భారీ భద్రత, లక్షలాది సిసి కెమెరాల పర్యవేక్షణ, జియో టాగింగ్ పూర్తి స్థాయిలో ఫలితాలను ఇవ్వడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఓవైపు భారీ పోలీసు పహారా మరోవైపు అడుగడుగునా సిసి కెమెరాల పర్యవేక్షణ వున్నా ఏ విగ్రహం ఎక్కడ వుందీ...? ఏ ప్రాంతాల పోలీ సులు ఎక్కడ వున్నారు...? అనే అంశాలను తెలు సుకునేందుకు వాడిన జియో టాగింగ్‌తో పాటు కీలక విగ్రహాల కోసం రూపొందించిన యాప్ వల్ల భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ పోలీసులకు మరింత సులభమైంది. జంట నగరాల విషయం ఇలావుంచితే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిమజ్జన దృశ్యాలను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా డిజిపి కంట్రోల్ రూంలోని అధునాతన వ్యవస్థ ద్వారా డిజిపి మహేందర్‌రెడ్డి సహా ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించి స్థానిక అధికారులకు సూచనలు చేశారు. కాగా నిమజ్జన దృశ్యాలను హోంమంత్రి మహమూద్ అలీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, డిజిపి మహేందర్ రెడ్డి, సిటీ పోలీసు కమిషనర్ ఆనంద్, శాంతి భద్రతల అదనపు డిజి జితేందర్ హెలికాప్టర్ ద్వారా వీక్షించారు.

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, క్రౌడ్ కంట్రోల్ (మూకుమ్మడిగా ప్రజలు తరలి వచ్చినపుడు పరిస్థితులను అదుపులో వుంచడం) వంటి అంశాలలో టెక్నా లజిని వాడుతూ పరిస్థితులను చక్కదిద్దడంలో దేశంలోనే నంబర్ వన్‌గా వున్న తెలంగాణ పోలీసు శాఖ గణేష్ నిమజ్జనోత్సవాలు సాఫీగా సాగే విషయంలో మరోమా రు దీనిని నమ్ముకుని మెరుగైన ఫలితాలను సాధించింది. జంట నగరాలలో ఏర్పాటు చేసిన ఐదు లక్షలకు పైగా సిసి టివిలు, సాంకేతిక పరిజ్ఞానం వల్ల పోలీసుల విధి నిర్వహణ ఎంత సులభమవుతుందో ఈ ఉత్సవాలు తేటతెల్లం చేశాయి. ఐదేళ్ల క్రితం వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు శాఖ తొలిసారిగా టెక్నాలజిని, జియోట్యా గింగ్‌ను వాడడం వల్ల మంచి ఫలితాలను సాధించింది. ఆ తరువాత ఇదే పద్ధతిని మరింత విస్తరించడంతో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడడంలో వి జయం సాధించసాగారు. ఈ ఏడాది కూడా అదే పంథాను పోలీసులు ఎంచుకుని మరోమారు మెరుగైన ఫలితాలు అందుకున్నారు. జియో టాగింగ్ వల్ల విగ్రహం ప్రతిష్టించింది మొదలు ఆ ప్రాంతంలో ఏ నిమిషం ఏం జరుగుతుందనే దానిని కొత్తగా అందుబాటులోకి వచ్చిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు డిజిపి కంట్రోల్ రూంల లో వున్న సిబ్బంది అనుక్షణం తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఆదివారం నాటి నిమజ్జనంలో జియో టాగింగ్ మరింత ఉపయోగపడడంతో పాటు పోలీసుల వి ధి నిర్వహణ మరింత సులభతరం చేసింది. గతంలో ఒక వినాయక విగ్రహం ఎక్కడ వుందనే విషయాన్ని తెలుసుకునేందుకు పోలీసులు నానా తంటాలు పడడం తెలిసి ందే. అయితే జియో ట్యాగింగ్ వల్ల కంట్రోల్ రూంలలోని టివి తెరలపై గణేష్ విగ్రహాల కదలికలను, పోలీసుల పనితీరును వీక్షించేందుకు వీలు కలిగింది. ఇదే సమయ ంలో పోలీసు అధికారుల కోసం ఏర్పాటు చేసిన యాప్ వల్ల తమ సెల్‌ఫోన్లలో కూడా నిమజ్జనానికి వచ్చిన వినాయక విగ్రహాల కదలికలు నిరంతరం పర్యవేక్షించే అవ కాశం కలిగింది. ఇతర ప్రాంతాల విషయం అలావుంచితే పాతబస్తీ పోలీసులకు జియో టాగింగ్ చాలా వరకు మేలు చేసిందని చెప్పాలి. వినాయక నిమజ్జనంలో పాత బస్తీ కీలకంగా వుండడం విదితమే. దక్షిణ మండల పరిధిలోని అన్ని ప్రాంతాల విగ్రహాలు మొదటగా నిమజ్జనం అయ్యేందుకు అధికారులు ప్రాధాన్యం ఇస్తారు. అయితే జియో టాగింగ్ వల్ల పాతబస్తీ పోలీసులు నిమజ్జనానికి వచ్చిన విగ్రహాలను వెంటవెంటనే ట్యాంక్‌బండ్ వైపుకు తరలించేందుకు అవకాశం కలిగింది. జియో టాగింగ్ వల్ల వినాయక నిమజ్జనంపై పట్టు సాధించిన పోలీసు అధికారులు ఇదే సమయంలో ఆయా ప్రాంతాల సిబ్బంది సరిగ్గా విధులు నిర్వహించారా...? లేదా...? అనే దానిపై నా దృష్టి సారించకలిగారు. ప్రతీ మండపం వద్ద కేటాయించినంత సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారా...? లేదా...? అనే అంశాన్ని కూడా దీని ద్వారా తెలుసుకోగలిగా రు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు కూడా ఇదే పద్ధతిని ఎంచుకుని వాటిని డిజి కంట్రోల్ రూం నుంచి అజమాయిషీ చేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు పది లక్షలకు పైగా సిసి కెమెరాల ద్వారా గణేష్ ఉత్సవాలను ఆయా ప్రాంతాలలోని కమాండ్ కంట్రల్‌ల నుంచి అక్కడి అధికారులు పర్యవే క్షించారు.

### అడుగడుగునా పోలీసుల మొహరింపు

### కమాండ్ కంట్రోల్ రూం నుంచి నిరంతర పర్యవేక్షణ

ఇదిలావుండగా జంట నగరాలలో గణేష్ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు నగర వ్యాప్తంగా అడుగడుగునా పోలీసులను మొహరించారు. 25 వేల మందికి పైగా పోలీ సు బలగాలను రంగంలో దించగా ఇందులో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఐదు వేల మంది కూడా వున్నారు. పాతబస్తీలో నాలుగు వేల మంది పోలీసులను మొహరించారు.

# రాష్ట్రవ్యాప్తంగా సిఎం ఫ్లెక్సీలకు వినతిపత్రాలు

## విఆర్ఎల వినూత్న నిరసన

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టిన వీఆర్ఏలు వినూత్న రీతిలో ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం ఫ్లెక్సీలకు వినతి పత్రాలు అందజేసి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వీఆర్ఏ జెఏసి పిలుపులో భాగంగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు వీఆర్ఏలు అందరికీ పే స్కేల్ అమలు చేస్తామని రెండేళ్ల క్రితం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ వినతి పత్రాలు ఇచ్చారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జూలై 25 నుంచి విధులు బహిష్కరించి సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. ఇంటర్మీడియట్ విద్యార్హతతో పదోన్నతి అవకాశం ఉన్నప్పటికీ వీఆర్వో వ్యవస్థ రద్దు వల్ల పదోన్నతి లేకుండా పోయిందనీ, దీంతో వీఆర్ఏల భవిష్యత్తు అంధకార బంధురమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జిల్లాల పెంపు వల్ల పెరిగిన ఖాళీలు పెంచని కారణంగా రద్దయిన విఆర్వో విధులు తామే నిర్వహిస్తు న్నామనీ పేర్కొన్నారు.

# టాలీవుడ్ హబ్‌ను ఏర్పాటు చేయాలి

## రాజసభసభ్యుడు ప్రసాద్‌కు ప్రొడ్యూసర్స్ గిల్డ్ సన్మానం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలుగు చలనచిత్ర పరిశ్రమ (టాలీవుడ్) హబ్‌ను ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు, సినీ రచయిత, దర్శకులు రాజమౌళి తండ్రి కెవి విజయేంద్ర ప్రసాద్ సూచించారు. హైదరాబాద్ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి (ప్రొడ్యూసర్స్ గిల్డ్) కార్యాలయంలో విజయేంద్ర ప్రసాద్‌కు ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్స్ గిల్డ్ గౌరవ కార్యదర్శులు టి ప్రసన్న కుమార్, వడ్లపట్ల మోహన్ ఆయన్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన హబ్‌ను ఏర్పాటు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకుగాను దక్షిణ భారత చలన చిత్ర ప్రముఖ నిర్మాతలు, దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులను అహ్వానించి ఒక మహత్తరమైన సభను నిర్వహించాలని చెప్పారు.

శ్రీకాకుళం వార్త

# మానవతా దృక్పధాన్ని చాటుకున్న ఎస్ఐ హరిక్రిష్ణ

## అత్యవసర రోగికి రక్తదానమిచ్చిన వైనం



వీరఘట్టం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఓ అత్యవసర రోగికి తన మానవతా దృక్పధంతో రక్తాన్ని అందించి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు అధికారి. విధినిర్వహణలో వుంటూ తనకు తోచిన సహాయాన్ని అందించి ఓ ప్రాణాన్ని నిలబెట్టారు. అతనే పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలంలో స్టేషన్ హౌస్ అధికారిగా పనిచేస్తున్న మరడాన హరిక్రిష్ణ. కొమరాడ మండలం దలాయిపేట గ్రామానికి చెందిన నిండు గర్భిణి మంతిని దుర్గా అలియాస్ కె.త్రిలోచనకు ఆపరేషన్ నిర్వహించగా బిడ్డ చనిపోవడంతో పాటు గర్భసంచిన కూడా తొలగించాల్సి వచ్చింది. జిల్లా వైద్యబృందం,వైద్యసిబ్బంది ఆమె ప్రాణాన్ని కాపాడారు. ఆమెకు గురువారం ఓ నెగిటివ్ బ్లడ్ మూడు యూనిట్లను వాడగా శుక్రవారం మరో యూనిట్ ఓ నెగిటివ్ బ్లడ్ అత్యవసరమైంది. దీంతో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచనల మేరకు వీరఘట్టం సబ్ఇన్స్పెక్టర్ మరడాన హరిక్రిష్ణ వెంటనే స్పందించారు. తనది ఓ నెగిటివ్ బ్లడ్ అని తెలిపి శుక్రవారం పార్వతీపురం వచ్చి బ్లడ్ బా ్యంక్ ఇన్చార్జి డాక్టర్ జి.స్వరూప ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. అనంతరం రోగి వద్దకు వెళ్లి పరిస్థితిన తెలుసుకుని ఆమె కుటుంబసభ్యులకు ధైర్యాన్ని నింపారు. దీంతో త్రిలోచన ఆరోగ్య పరిస్థితికి ఇబ్బంది లేదని వైద్యసిబ్బంది చెప్పి రక్తాన్ని ఎక్కించారు. దీంతో చివరినిముషంలో రక్తాన్ని అందించి ఆమె ప్రాణాలకు ముప్పువాటిల్లకుండా స్పందించిన హరిక్రిష్ణ ఇటు పోలీస్ అధికారులతో పాటు వైద్యాధికారులు అభినందనలు తెలిపారు. అలాగే త్రిలోచన కుటుంబీకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అయితే హరిక్రిష్ణ తాను రక్తదానం చేయడం ఇది నాలుగోసారి అని ఎన్నిమార్లు అయినా ఆపదలో ఉన్నవారికి అందించేందుకు సిద్ధమని నవ్వుతూ బదులిచ్చారు.

# బూర్జ పోలీస్స్టేషన్ ఘటనలో ముగ్గురి సస్పెన్షన్ : జిల్లా ఎస్పీ నుండి ఆదేశాలు

పాలకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ పోలీస్స్టేషన్లో అనుమానస్పద మృతి ఘటనలో ఎస్ఐతో పాటు మరో ఇద్దరిని సస్పెండ్ చేస్తూ శుక్రవారం జిల్లా ఎస్పీ జిఆర్.రాధిక ఆదేశాలు జారీ చేశారు. మెజిస్ట్రీరియల్ విచారణ తరువాత ఈ కేసులో సంబంధం ఉందని బాధ్యులను చేస్తే స్టేషన్ హౌస్ అధికారి మహమ్మద్ యాసిన్, హెచ్సి పి.లక్ష్మణరావు(రైటర్), మహిళా కానిస్టేబుల్ రాజేశ్వరమ్మలపై సస్పెన్షన్ వేటు వేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈనెల 6వ తేదీన మురపాక మహేష్ అనే దళిత వ్యక్తి బూర్జ పోలీస్స్టేషన్లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తెలిసిందే. అయితే ఈ సంఘటన జిల్లాలో తీవ్ర సంచలనమైంది. గతంలో మహేష్ భార్య బూర్జమండలం సుంకరి పేట గ్రామానికి చెందిన శ్రీదేవి ఆత్మహత్యకు పాల్పడిన కేసులో పోలీసులు మహేష్ను విచారణ చేస్తున్న సమయంలో. మహేష్ పోలీస్స్టేషన్లో, పోలీసుల ముందే ఆత్మహత్యకు పాల్పడడం మరణించడం జరిగింది. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు పోలీస్శాఖ నానా అగచాట్లు పడడం, రెండు జిల్లాల్లో వున్న పోలీస్ బలగాలను మొత్తం రప్పించి కావలా కాయించడం, చివరకు మెజిస్ట్రీరియల్ విచారణలో కూడా మహేష్ ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎసీ స ఎస్టీ సెల్ డిఎస్పి బాలరాజు ధృవీకరించారు. అయితే కేసు విచారణ అనంతరం శుక్రవారం జిల్లా ఎస్పీ ఈ ఘటనను బాధ్యులను చేస్తూ ఎస్ఐతో పాటు హెచ్సి, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయంతో ఆత్మహత్య ఘటనపై అనుమానాలు,సందేహాలకు నివృతి తీరినట్టు అయింది. ఏది ఏమైనా చట్టం తన పని తాను చేసుకుపోతుంది అనడానికి ఈ ఘటన ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

# కిరాణాషాపులపై విజిలెన్స్ ఆకస్మిక దాడులు

## పరుగులంకించుకున్న వ్యాపారస్తులు -పలు షాపులపై కేసులు నమోదు

పాలకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలో కిరాణాషాపులను విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సంయుక్త దాడులు నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో తూనికలు కొలతలు శాఖ, ఆహార భద్రత శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా పలు కిరాణాషాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అయితే అధికారుల సోదాల విషయం తెలుసుకున్న పలు షాపుల యాజమానులు షాపులు కట్టి పరుగులంకించుకున్నారు. పట్టణంలో స్థానిక పోస్టాఫీసు రోడ్డులో సుమారు 15 షాపులను సందర్శించి అక్కడి షాపు యాజమాన్యం అమ ్మకాలు చేస్తున్న విధివిధానాలు, ధరల పట్టిక, షాపుల లైసెన్సుల వివరాలు తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. శ్రీకాకుళం యూనిట్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ బి.సింహాచలం, పార్వతీపురం జిల్లా తూనికలు కొలతలు శాఖ ఇన్స్పెక్టర్ రత్నరాజు, పార్వతీపురం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రమణ తమతమ సిబ్బందితో వచ్చి పలు షాపులను సోదాలు చేపట్టారు. ముఖ్యంగా ధరల పట్టికలు లేకపోవడం, వాటిప్రకారం ఎంఆర్పి ధరలకు విక్రయిస్తున్నదీ లేనిదీ కనుగొన్నారు. ఈ దాడుల్లో మూడు షాపులపై కేసులు నమోదు చేశారు. మార్కెట్లోని అనంతరామ కిరాణా జనరల్స్టోర్స్, శ్రీ కోటదుర్గ కిరాణా, షిర్డిసాయి దుర్గా ట్రేడర్స్ షాపులపై కేసు నమోదు చేశారు. కందిపప్పు, మినపప్పు, పామాయిల్ రేట్లుపై తేడా వున్నట్టు గుర్తించి కేసు నమోదు చశామన్నారు. ఈ దాడుల్లో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోండి : జిల్లా మలేరియా అధికారి పైడిరాజు



పాలకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

పాలకొండ మండలంలో డెంగ్యూ జ్వరాలు ఎక్కువగా వున్నాయని, డెంగ్యూ జ్వరాలు సోకిన వెంటనే నయం అయ్యేలా, మరణాలు సంభవించకుండా తగు ముందు జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి పైడిరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళాపోలస్, ఎఎన్ఎంలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యంగా పట్టణంలోనే ఎక్కువ డెంగ్యూ కేసులు ఉన్నట్టు గుర్తించామన్నారు. గ్రామీణాల్లో ఆరోగ్యసిబ్బంది డెంగ్యూ, మలేరియా జ్వరాలు సోకకుండా ప్రజలకు అప్రమత్తం చేయడం మంచిదన్నారు. ఎంపిడిఒ డి.త్రినాధులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్, మంచినీటి కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్, క్లోరినేషన్ వంటి కార్యక్రమాలు చేపడితే జ్వరాలను అరికట్టవచ్చున్నారు. ఎం.సింగుపురం, అన్నవరం పిహెచ్సి వైద్యాధికారులు మాట్లాడుతూ జ్వరపీడితులను వెంటనే గుర్తించి ఆసుపత్రులకు వస్తే తగిన వైద్యసేవలు అందించేందుకు వీలుంటుందన్నారు. తహశిల్దార్ పి.సోమేశ్వరరావు, మలేరియా సబ్యూనిట్ అధికారి మోహనరావు, ఇఒ మల్లేశ్వరరావు, సీతంపేట వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, వైస్ ఎంపిపి కనపాక సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్య

పాతపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బాలాజీ నగర్2 లో విషాదం చోటు చేసుకుంది. విద్యార్థిని సారా (25) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే సిసెట్ పరీక్షలో ఫెయిలవ్వడంతో యువతి సారా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన సి-సెట్ ఫలితాల్లో తోటి స్నేహితులు అర్హత సాధించి, సారా క్వాలిఫై కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై బెడ్రూంలో సీలింగ్ ఫ్యాన్కు ఉరి వేసుకుందని తల్లిదండ్రులు తెలిపారు. సారా ఎప్పటికీ తలుపు తీయకపోవడంతో కుటుంబ సభ్యులు కిటికీలోంచి గమనించగా సారా విగతజీవిగా కనిపించడంతో తలుపులు పగులగొట్టి సారాను బయటకు తీసారు. సారా ఎమ్మెస్సీ, బిఇడి పూర్తి చేసింది. ఆమె తండ్రి దమ్మార్ బహదూర్ స్థానిక అంబేద్కర్ గురుకల పాఠశాలలో రికార్డు అసిస్టెంట్గా పని చేస్తున్నారు. సారాకు అమ్మ, ఇద్దరు వివాహిత అక్కలు, తమ్ముడు ఉన్నారు. ఎస్సై ఎన్.కామేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశుధ్యం మెరుగుకే అధిక ప్రాధాన్యత



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని కురుడు పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ కోతి చిన్నారావు, వార్డు సభ్యులు రొక్కం ఆదిబాబులు అన్నారు. గురువారం బాలాజీపేట, శుక్రవారం కురుడు గ్రామంలో మురికి కాలువల్లోని చెత్తను తొలగించి పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. గత కొన్ని నెలలుగా పేరుకుపోయిన చెత్తను జంగిల్ను తొలగించారు. అలాగే శానిటేషన్ కూడా చేయించారు. మండల అభివృద్ధి అధికారికి, ఆర్డబ్ల్యుఎస్ జెఇకి విషయాన్ని తెలియజేశారు. ఈ గ్రామంలో ఈ పనులు చేపట్టినందుకు గాను గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# నెట్వర్క్ను రెట్టింపు చేయనున్న ఇన్స్యూర్ టెక్ రెన్యూబై

శ్రీకాకుళం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ భీమా సలహాదారుల నెట్వర్క్ ఇన్స్యూర్ టెక్ రెన్యూబై 2023 చివరి నాటికి భీమా సలహాదారుల వర్క్ఫోర్స్ బలాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు రెన్యూబై సిఇఒ బాలచందర్ శేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ సలహాదారుల బేస్ను లక్షకు పెంచుకోవాలని యోచిస్తోందన్నారు. గుర్గావ్ ప్రధాన కార్యాలయం గల సంస్థ దేశవ్యాప్తంగా సుమారు 70 శాఖలకు కలిగి వుందన్నారు. కంపెనీ ప్రారంభించిన ఆరు సంవత్సరాల్లో రెన్యూబై 780 జిల్లాల్లో సుమారు 95వేల మంది సలహాదారులతో కూడిన జాతీయ భీమా సలహాదారుల నెట్వర్క్ను నిర్మించిందని పేర్కొన్నారు. టెక్ డెవలప్మెంట్, ప్రొడక్ట్ ఆఫర్లు, యాక్సిలరేటెడ్ కన్స్యూమర్ ఔట్రీచ్ దేశవ్యాప్తంగా భీమా సలహాదారుల సముపార్జన పరంగా కంపెనీ తన సాంకేతికతను పెంచడానికి కృషిచేస్తుందని స్పష్టం చేశారు.



# జనావాసాల్లోకి అలుగు

## -స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు

పాతపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అడవుల్లో ఉండాల్సిన అలుగు జంతువు జన సంద్రంలోకి వచ్చింది. హిరమండలం మండలం రుగడ గ్రామ పొలాల్లో చిప్పల అలుగు దర్శనమిచ్చింది. జీవిని చూసిన స్థానికులు అటవీ అధికారులకు సమాచారం ఇవ్వగా అటవీశాఖ అధికారులు వచ్చి అలుగును పాతపట్నం ఫారెస్ట్ ఆఫీసుకు తీసుకువెళ్లారు. దాన్ని సమీపంలోని అడవిలో వదిలిపెడతామని సెక్షన్ ఆఫీసర్ ఎస్.ఎస్.వి. బీట్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు మీడియాకు తెలిపారు.

# సారూ.. నీరు వృధా కాకుండా చూడరూ!

రేగిడి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని మజ్జి రాముడుపేట, చిన్నయ్యపేట సమీపంలో ఉదయం 11 గంటల సమయంలో పైప్లైన్ ద్వారా నీరు పైకి చిమ్మడంతో ఆ నీరు రోడ్డుపైకి రావడంతో వాహనదారులు, పాదచారులు ఇతరులు తడిచి ముద్దయిన సందర్భం శుక్రవారం ఉదయం ఎదురైంది. తాగడానికి నీటి కోసం ప్రజలు అలమటిస్తుంటే ఇలా నీరు వృధా కాకుండా చూడకుండా అధికారులు నిర్లక్ష్యం నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుందని వాహనదారులు, పాదచారులు, స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని నీరు వృధా కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# మండపల్లిలో లడ్డు వేలం

కంచిలి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

కంచిలి మండలం మండపల్లి పంచాయతీ ఒరియా నారాయణపురం గ్రామంలో లడ్డు వేలంపాట జరిగింది. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వినాయక విగ్రహం వద్ద లడ్డు పాట పెట్టారు. గ్రామానికి చెందిన పుడియా పున్ని అనే మహిళ 30,300కు వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. ఆమెను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## బల్యాపుట్టుగ కాలనీలో అన్నదానం

బల్యాపుట్టుగ కాలనీలో అన్నదాన కార్యక్రమం జరిగింది. శుక్రవారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కమిటీ సభ్యులు భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పిఎసిఎస్ అధ్యక్షులు గమ్మిడి రాందాసు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి పైల దేవదాసురెడ్డి, కొత్తకోట చంద్రశేఖరం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపిపి ప్రతినిధిని ఎమ్మెల్సీ దువ్వాడ పరామర్శ

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



స్థానిక ఎంపిపి ప్రతినిధి రోణంకి మల్లేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురై శ్రీకాకుళంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది తన స్వగృహం గంగరాంను చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గురువారం సాయంకాలం మల్లేశ్వరరావును పరామర్శించి అనారోగ్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి రోణంకి ఉమా, వైసిపి నాయకులు పేడాడ వెంకటరావు ఉన్నారు.

# రూ.39 కోట్లుతో 2856 పనులు

## -కొనసాగుతున్న ప్రజావేదిక -3 సంవత్సరాల పనులకు ఒకేసారి తనిఖీలు



వీరఘట్టం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి ప్రజావేదికపై చర్చ కొనసాగుతూనే ఉంది. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గత మూడేళ్లుగా చేపట్టిన పనులపై చర్చ జరుగుతూనే ఉంది. మండలంలో గతంలో ఉన్న 26 పంచాయతీలలో జరిగిన ఉపాధిహామీ పథకం పనులను 16 మంది డిఆర్పిలు 14 రోజుల పాటు గ్రామాల్లో తిరిగి తనిఖీలు చేపట్టిన అనంతరం మండలస్థాయిలో జరిగిన పనుల తీరుపై సమీక్ష జరిపారు. 2856 పనులకు 38,88,24,221 రూపాయలు వెచ్చించి ఉపాధిహామీ పనులను చేపట్టారు. వీటికి మూడేళ్ల అనంతరం తనిఖీలు చేపట్టారు. ఈ ప్రజావేదికకు హాజరైన ఎంపిపి దమలపాటి వెంకటరమణ నాయుడు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం పనులు తనిఖీలు పారదర్శకంగా కొనసాగాలని, తప్పులుంటే ఎత్తి చూపాలని అన్నారు. జరిగిన పనులకు ప్రతి ఏడాది తనిఖీలు జరిగితే నిజనిజాలు నిగ్గు తేలుతాయని అన్నారు. ప్రతి ఒక్కరికి పని కల్పించే దిశగా అధికారులు కార్యాచరణ ప్రణాళికలతో ముందుకెల్లాన్నారు.జెడ్పీటిసి జంపు కన్నతల్లి, పిడి కె.రామచంద్రరావు, ఎపిడిలు చంద్రమ్మ, జి.శ్రీహరిరావు, ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు, ఎపిఓ జి.సత్యంనాయుడు, ఎస్టిఎం కె.సత్యన్నారాయణ, ఎస్ఆర్పి ఎస్.మీరావతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మరింత చేరువలో వ్యవసాయం

వీరఘట్టం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



రైతులకు మరింత చేరువలో వ్యవసాయ రంగం పరుగులు పెట్టాలని, ఇందుకు వ్యవ సాయ సలహా మండళ్లు చురుగ్గా పని చేయాలని వ్యవసాయశాఖ ఎడి కె.రత్నకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కర్రి లీలాప్రసాదరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వారి అభ్యున్నతి కోసం ఎన్నో సరికొత్త పథకాలను తీసుకువచ్చిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సలహా మండళ్లు రైతులకు మేలు చేకూరే ్చ సలహాలను అందివ్వాలన్నారు. ఎంపిపి దమలపాటి వెంకటరమణ నాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి వ్యవసాయాధికారి కె.మన్మధరావు, ఎఇఒ బి.కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్న గిరిజనం



కొత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ప్రాణాలు అరచేతిలో పట్టుకుని గిరిజనులు ప్రయాణాలు సాగిస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకునే పరిస్థితులు లేకపోవడం శోచనీయమని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మన అప్పన్న ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో గల చిన్నరాజపురం గిరిజన గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రయాణ సమయాల్లో గిరిజనుల అవస్థలు వర్ణనాతీతమన్నారు. రహదారి మార్గంలో రాళ్లు తేలిపోయి ఉండడంతో ప్రయాణాలు ఎలా చేయాలో తెలియక గిరిజనులు తలలు పట్టుకుంటూ ప్రయాణ సమయంలో నరకాన్ని చూస్తున్నారని ఆయన తెలిపారు. ప్రధానంగా అనారోగ్య, అత్యవసర పరిస్థితుల్లో పైనుంచి దిగువ ప్రాంతానికి రావాలన్నా, కింద నుంచి పైకి వెళ్లాలన్నా ప్రమాదాలతో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మార్గ మరమ్మతులకు ఎవరూ స్పందించకపోవడంతో స్వయంగా గ్రామస్తులే రంగంలోకి దిగి ప్రయాణానికి వీలుగా రాళ్లు తొలగించడం విశేషం. కావున తక్షణమే చిన్నరాజపురం గిరిజన గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించి గిరిజనులకు మేలు చేయవల్సిందిగా గిరిజన సంఘం (కొత్తూరు మండల కమిటీ) తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని యెడల ప్రత్యక్ష పోరాటానికి వెనుకాడబోమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. సవర రామకృష్ణ, సవర ప్రభాస్, సవర చిరంజీవి, తదితర గిరిజన యువకులు, చిన్నరాజపురం గిరిజన గ్రామస్తులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

రాజాం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రాజాం బుక్కావీధిలో వినాయక చవితి సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత నెల ఆగస్టు 31న వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసి గణనాధుని భక్తిశ్రద్ధలతో పూజించి తదుపరి నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అదే మండపం వద్ద ఈ శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 4వేల మంది పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలవలస శ్రీను, వాకచర్ల రాజా, బెజ్జి గౌరీనాయుడు, షన్ముఖ నారాయణ, వెంకటేష్, నవీన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మడ్డువలస ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే జోగులు

వంగర, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

వంగర మండలం మడ్డువలస గొర్ల శ్రీరాములునాయుడు ప్రాజెక్టును రాజాం నియోజకవర్గం శాసనసభ్యులు కంబాల జోగులు శుక్రవారం సందర్శించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా మడ్డువలస జలాశయం నీటిమట్టం పెరగడంతో ఆయన ఆకిస్మకంగా ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు పరిస్థితులు పట్ల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ప్రాజెక్టు పరిసర ప్రాంత గ్రామాల భూములకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టు వలన ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే వెనువెంటనే ఎప్పటికప్పుడు తెలియజేయాలని సంబంధిత యంత్రాంగానికి, మండలస్థాయి అధికారులకు, మండల నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఐజాక్, ఎంపిడిఓ బిహెచ్.శంకరరావు, పలువురు సర్పంచ్లు, ఎంపిటిసిలు, పార్టీనాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సారిపల్లి

కొత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటు పడుతున్న ప్రస్తుత బలద ఎంపిటిసి సారిపల్లి ప్రసాదరావు ఇది వరకు పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగిన సంగతి తెల్సిందే. గురువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయం పాతపట్నంలో జరిగిన కొత్తూరు మండల వైకాపా నాయకులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో మండల వైకాపా నాయకులంతా కలిసి ఏకగ్రీవంగా సారిపల్లి ప్రసాదరావును పార్టీమండల అధ్యక్షులుగా ఎన్నుకోవడంతో మండలంలో సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా సారిపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ ముఖ్యంగా మండలంలోఉన్న వైకాపా నాయకులందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్యకర్తలందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి అవిశ్రాంతంగా పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల మాదిరిగానే రానున్న ఎన్నికల్లో పార్టీ జెండా రెపరెపలాడేలా పాటుపడుతూ పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మ అఖండ గెలుపునకు కృషి చేస్తూ మండలంలోపార్టీ సత్తా ఏమిటో చూపిస్తానని ఈ సందర్భంగా ప్రభాతవార్తకు తెలిపారు. అలాగే నాపై నమ్మకంతో తిరిగి పార్టీ మండల అధ్యక్ష పగ్గాలు అప్పగించినందుకు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మకు సారపల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మరో ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

# డిగ్రీ కాలేజీలో సైన్స్ గ్రూపు ఏర్పాటు చేయాలి



ఆమదాలవలస, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

విద్యావ్యవస్థపై చర్చలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ సువ్వారి సువర్ణ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం ఆమదాలవసలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేశారన్నారు. కానీ ఇప్పటి వరకు ఆర్ట్స్ గ్రూపులు తప్ప సైన్స్ గ్రూపులు లేక పేద విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిపై ముఖ్యమంత్రి, విద్యాశాఖామంత్రి స్పందించి ఆమదాలవలస డిగ్రీ కాలేజీలో సైన్స్ గ్రూపులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే జిల్లాలో గల అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరించాలని కోరారు.

# కొన్ని గంటల పాటు వాహనదారులకు ఇక్కట్లు

రేగిడి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని సిర్లాం గ్రామం వద్ద వీచిన గాలి వానకు భారీ వృక్షం ప్రధాన రహదారి మార్గంపై నేలకొరగడంతో వందలాది మంది వాహనదారులకు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాసరావుకు సమాచారం అందించగా సిఐ నవీన్కుమార్, స్థానిక ఎస్సై తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పొక్లినర్ తీసుకు వచ్చి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చెట్లు తీయించారు. వాహనదారులు కొన్ని గంటల పాటు ఇబ్బందికి గురయ్యారు. పోలీస్సిబ్బంది స్పందించి అంతరాయం లేకుండా చూసినందుకు వారికి వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు.

# రైతులకు సంఘాల ద్వారా పరపతి : ఏపిఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవడానికి వారి సంఘాలుగా ఏర్పాటు చేసి వారి అవసరాలను తీర్చుకోవడానికి ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకుల ద్వారా పరపతిని కల్పించి ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు వివరించారు. కలివరం పంచాయతీలో మహిళా రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు ఉత్పత్తిదారులను సంఘాలుగా ఏర్పాటు చేసి రైతాంగానికి అధునాతన, నూతన పోకడలు తెలియపర్చడం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై నిపుణులతో శిక్షణ ఇప్పించడం, రైతులకు అవసరమైన విజ్ఞాన యాత్రల ద్వారా అవగాహన కల్పించడం, అవసరమైన పనిముట్లు సమకూర్చుకోవడానికి వ్యవసాయ యాంత్రీకరణ, వారి వ్యవసాయ ఉత్పత్తుల సమకూర్పులో ఖర్చులను తగ్గించడంతో పాటు వారి ఆస్తులను ఇన్సురెన్స్ చేయించడం తదితర సేవలను ఉమ్మడిగా పొందడానికి అర్హత గల ప్రతి మహిళా రైతు కూడా ఈ రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు, రమణ, గ్రామ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మడ్డువలస ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుదల

వంగర,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మడ్డువలస గొర్లెశ్రీరాములునాయుడు ప్రాజెక్టులు నీటి మట్టం పెరిగింది. ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా నీటిమట్టం పెరగడంతో మూడు ప్రధాన గేట్లు ఎత్తి 39,600 క్యూసెక్కుల నీటిని నాగావళి నదిలోకి విడిచిపెడుతున్నట్లు సంబంధిత ప్రాజెక్టు ఇంజనీర్లు శుక్రవారం తెలిపారు. ప్రాజెక్టు షిండే ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా సువర్ణముఖి, వేగవతి నదుల గుండా 40,360 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో రూపంలో వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్ట్ ఎఇ నితిన్కుమార్ తెలిపారు. ప్రాజెక్ట్ నీటిమట్టం మరింత పెరిగే అవకాశాలు ఉన్నందున్న మరిన్ని ప్రధాన గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడం కొరకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రాజెక్ట్ పరిస్థితులు వంగర ఎంపిపి సురేష్ముఖర్జీ, తహశీల్దార్ డి.ఐజాక్, ఎంపిడిఓ బిహెచ్ శంకరరావు, ఎస్సై లోకేశ్వరరావు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మడ్డువలస ఎగువ ప్రాంతాలైన కొప్పర, కొండచాకరాపల్లి, గీతనాపల్లి, కొత్తవలస, తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేయడానికి ఏర్పాట్లు చేశారు.

# వడ్డితాండ్రలో మెగా పారిశుధ్య కార్యక్రమం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర గ్రామ పంచాయతీపరిధిలో శుక్రవారం జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మెగా పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. అలాగే రహదారులు, వీధుల్లో పేరుకుపోయిన తడి,పొడి చెత్తలను తొలగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సంకల్పంపై పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డితాండ్ర, కోటపాడు సర్పంచ్లు అట్టాడ రమణమ్మ, కోత ఇందిర, వైస్ ఎంపిపి ప్రతినిధి పొందల రామకృష్ణ, సర్పంచ్ ప్రతినిధి అట్టాడ తిరుపతిరావు, ఉపాధి ఎపిఓ వాసునాయుడు, వడ్డితాండ్ర కార్యదర్శి జి.తులసి,కోటపాడు కార్యదర్శి కె.వాసవి, చిన్నతుంగం కార్యదర్శి డి.శ్రీను, తాళ్లవలస కార్యదర్శి జి.విజయ్కుమార్, యమాలపేట కార్యదర్శి బి.కేశవ దండుగోపాలపురం బి.సాయి సిద్దార్ధ, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

# అధికారులు సమయపాలన పాటించాలి

జలుమూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించినట్లు ఎఓ కె.సరేష్ తెలిపారు. ఎంపిపి వాన గోపి అధ్యక్షత వహిస్తూ రైతులకు విత్తనము నుంచి విక్రయం వరకు అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద లభ్యమగునని తెలిపారు. ప్రతి వ్యవసాయ సహాయకులు ఈక్రాప్ తప్పులు లేకుండా చేసి ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అదే విధంగా అధికారులు సమయ పాలన పాటించాలని తెలిపారు. ఈ సమావేశానికి నరసన్నపేట సబ్ డివిజన్ సహాయకురాలు కె.రవీంద్రభారతి, సర్పంచ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మన్మధరావు, ఎంపిడిఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈక్రాప్ కోసం నేడే చివరి అవకాశం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలో వరిసాగు చేస్తున్న రైతులందరూ వేసిన పంటను ఈక్రాప్ చేసుకోవడానికి శనివారంతో ముగుస్తుందని మండల వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి తెలిపారు. ఇంత వరకు ఈక్రాప్ చేయని రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. రైతులు తమ పంటపై ఈక్రాప్ నమోదు చేసుకోవడం వలన, పండించే పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని లేని యెడల అమ్ముకోవడం కుదరదని ఏఓ అన్నారు. కావున రైతులందరూ చివరి రోజున ఈక్రాప్ నమోదు అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఆడిట్ను పరిశీలించిన ఎఓ కామేశ్వరరావు

జలుమూరు/నరసన్నపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

నరసన్నపేట, పోలాకి మండలంలోని ప్రభుత్వ పాఠశాల 2021-22 విద్యా సంవత్సరంనకు గల ఆడిట్ను తనిఖీ చేసినట్లు నరసన్నపేట మండల విద్యాశాఖాధికారి ఉప్పాడ శాంతారావు తెలిపారు. ఆడిట్ను సమగ్ర శిక్షా ఎఓ కామేశ్వరరావు వచ్చి పరిశీలించారు. ఆడిట్ చేసేవారికి కొన్నిసూచనలు ఇచ్చారు. నరసన్నపేట 36, పోలాకి 20 స్కూల్స్ యొక్క ఆడిట్ చేసినట్లు ఆడిట్ అధికారి కె.సతీష్ తెలిపారు. ఈ ఆడిట్ ప్రధాన అంశాలు స్కూల్ గ్రాంట్స్ (నిధులు) రికార్డులు, బిల్లుల తనిఖీ చేశారు. నిధులు ఖర్చు పెట్టినవి సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ఆడిట్ వారికి సహకరించిన సత్యం, పాల్గొన్నారు.

# మంచు విష్ణు 'జిన్నా' టీజర్ రిలీజ్



మంచు విష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'జిన్నా'.. అవా ఎంటర్‌టైన్‌మెంట్ , 24ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై రూపొందుతున్న ఈచిత్రానికి ఈశాన్ సూర్య దర్శకత్వం వహిస్తున్నారు. భారీ తారాగణం, బడా సాంకేతిక నిపుణులతో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటోంది.. పాయల్ రాజ్‌పుత్ , సన్నీ లియోన్‌ల అందం ఈచిత్రానికి అదనపు ఆకర్షణ కానుంది.. జి.నాగేశ్వర్‌రెడ్డి కథ అందించిన ఈచిత్రానికి కోన వెంకట్ స్క్రిప్టు అందించటంఒతపాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. టీజర్ రిలీజ్ వేడుకను హైదరాబాద్‌లోని ఎఎంబి సినిమాస్‌లో జరిగింది.. ఈ వేడుకలో విష్ణు , పాయల్‌రాజ్‌పుత్, సన్నీలియోన్, కోన వెంకట్, అనూప్ రూబెన్స్ తదితరులు పాల్గొన్నారు. తాజాగా విడుదలైన టీజర్ ఆకట్టుకుంది.. ఇందులో విష్ణు డైలాగ్ డిక్షన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. టీజర్‌ను బట్టి చూస్త ఇదొక యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా అన్పిస్తున్నప్పటికీ టీజర్ చివరలో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సర్‌ప్రైజ్ చేస్తున్నాయి.. విష్ణు మాట్లాడుతూ, అభిమానుల ప్రేమ, అభిమానం కోసమే మేం సినిమాలు చేసేది అన్నారు. అభిమానులు లేకపోతే తాము లేమని అన్నారు. నా మనసుకు దగ్గరైన సినిమా అన్నారు. ఇందులో ఎన్నో విశేషాలు ఉన్యాన్నారు. నా బంగా రు తల్లులు అరియనా, విరియనా పాట పాడారని అన్నారు. కార్యక్రమంలో పాయల్ రాజ్‌పుత్, సన్నీలియోన్, డైరెక్టర్ సూర్య, కోన వెంకట్ తదితరులు మాట్లాడారు.

# 'కే3 కోటికొక్కడు' గీతాలు

కన్నడ స్టార్ హీరో కిచ్చాసుదీప్ హీరోగా శివ కార్తిక్ దర్శకత్వంలో రూపొందిన భారీ చిత్రం కే3 కోటికొక్కడు. గుడ్ సినిమా గ్రూప్ బ్యానర్‌పై శ్రేయాస్ శ్రీనివాస్, దేవేంద్ర డీకే సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే కన్నడలో విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకుంది.. దాదాపు 60 కోట్ల పైన వసూళ్లు సాధించింది.. సుదీప్ కెరీర్‌లోనే అత్యధిక వసూ ళ్లు సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించిన ఈ చిత్రాన్ని తెలుగు కూడలో కూడ భారాగా విడుదల చేస్తున్నారు నిర్మాతలు.. మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రాన్ని సెప్టెంబర్ 16న విడుదల చేస్తున్నారు.




తాజాగా ఈచిత్రం ఆడియోను విడుదల చేశారు. శ్రేయాస్ శ్రీనివాస్, సాయికృష్ణ, గాయకుడు సింహా తదితరులు మాట్లాడారు. కాగా సెప్టెంబర్ 13న ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించనున్నారు. సెప్టెంబర్ 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# త్వరలో 'శ్రీవల్లి కళ్యాణం'

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావుతో తాను నిర్మించే శ్రీవల్లి కళ్యాణం త్వరలో మొదలై.. వచ్చే ఏడాది విడుదల కానుందని భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ అన్నారు. తాజాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో మాట్లాడారు. సుమన్-రవళి జంటగా రూపొందిన ఎస్.పి. సింహాతో నిర్మాతగా నా కెరీర్ చిన్నగా మొదలైందన్నారు. రామ్‌గోపాల్‌వర్మ ఐస్‌క్రీమ్ పార్ట్, 1, పార్ట్2 లతో



పుంజుకుంది.. సూర్య ట్రాఫిక్,అజిత్ తమన్నా వీరుడొక్కడే , కిచ్చాసుదీప్- జగపతిబాబు బచ్చన్, ఉదయనిధి స్టాలిన్ నయనతార శీనుగాడి లవ్‌స్టోరీ తదితర అనువాద చిత్రాలు లాభాలతో పాటు ఆత్మసంతృప్తిని ఇచ్చాయన్నారు. ఈఏడాది యండమూరి దర్శకత్వంలో సునీల్, బిగ్‌బాస్ కౌశల్‌తో తాను నిర్మించిన అతడు ఆమె ప్రియుడు విడుదలైందన్నారు. యండమూరి కథతో ఆర్జీవీ డైరెక్షన్‌లో తులసి తీర్థం త్వరలో మొదలు కానుందన్నారు. అలాగే నా డ్రీమ్ ప్రాజెక్టు దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావుతో 'శ్రీవల్లి కళ్యాణం' ప్రీప్రొడక్షన్ పనులు పూర్తికావచ్చాయన్నారు. త్వరలోనే సెట్స్ కు వెళ్లనుందని తెలిపారు.

vaartha.com



న్యూ ఫొటోలుక్ సురభి

# ఆడియెన్స్‌కు కృతజ్ఞతలు..

యంగ్ హీరోశర్వానంద్ 30వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఒకే ఒక జీవితం.. నూతన దర్శకుడు శ్రీకార్తీక్ దర్శకత్వం వహించారు. అమల అక్కినేని, రీతూవర్మ, ప్రియదర్శి, వెన్నెల కిశోర్, కీలకపాత్రలు పోషించారు. విభిన్నమైన కథాంశాలతో ప్రేక్షకులను అలరించే ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్, ఈచిత్రంతో తెలుగులో అడుగుపెట్టింది.. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించిన ఈచిత్రం సెప్టెంబర్ 9న థియేటర్లలో విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది.. ఈనేపథ్యంలో చిత్రం యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. శర్వానంద్, అమల అక్కినేని, నిర్మాత ఎస్ఆర్ ప్రభు, వెన్నెల కిశోర్, శ్రీకార్తిక్, సుజీత్ పాల్గొన్నారు. శర్వానంద్ మాట్లాడుతూ, ఈసినిమా చూసిన తర్వాత థియేటర్ మొత్తం లేచి చప్పట్లు కొడుతున్నారని అన్నారు. ఇంతకంటే విజయం ఏముంటుంది దీని కోసమే కథా చిత్రాల్లోకి వచ్చామనిపించిందన్నారు ఈసినిమా ఎంత విజయం సాధిస్తుంది. ఎంత కలెక్ట్ చేసనందనేది అటుంచితే థియే టర్‌లో చప్పట్లు వినాలన్పిం చిందన్నారు, ప్రేక్షకులు నేను కోరుకున్న ప్రేమను అందిం చారన్నారు. సినిమా చూసి అందరూ హత్తుకున్నారన్నారు.. ఇంతకంటే ప్రేమ ఏం కావాలి.. నాచుట్టూ పక్కల



ఉన్నవాళ్లంతా నేను సక్సెస్ కొట్టాలని కోరుకున్నారని అన్నారు.. ఇదే నా మొదటి సక్సెస్. వంశీశేఖర్ చాలా ఆప్యాయంగా హత్తుకున్నారని అన్నారు. అమల అక్కినేని మాట్లాడుతూ, ఒకే ఒక జీవితం ప్రేక్షకులకు నచ్చిందన్నారు. అందరూ సినిమాను ప్రశంసిస్తున్నారని తెలిపారు. శర్వానంద్ పరిపూర్ణ నటుడు అన్నారు. శర్వాతో వర్క్‌చేయటం ఆనందంగా ఉందన్నారు.. అందరూ చక్కగా నటించారని అన్నారు. నిర్మాత ఎస్ఆర్ ప్రభు, వెన్నెల కిశోర్, శ్రీకార్తీక్, సుజీత్ తదితరులు మాట్లాడారు.

# 'మిస్టర్ కింగ్' టీజర్ రిలీజ్

దివంగత దర్శకురాలు విజయ నిర్మల మనుమడు శరణ్‌కుమార్ హీరోగా పరిచయం అవుతున్నారు. సీనియర్ నటుడు నరేష్‌కు అల్లుడు శరణ్‌కుమార్ హీరోగా మిస్టర్ కింగ్ చిత్రం తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని హన్వికక్రియేషన్స్ పతాకంపై బిఎన్‌రావు నిర్మిస్తున్నారు. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా టీజర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. కార్యక్రమంలో శరణ్‌కుమార్ మాట్లాడుతూ, మిస్టర్ కింగ్ నుంచి విడుదలైన నేనెరుగని



దారేదో పాటకు మంచి స్పందన వస్తోందన్నారు. ఇపుడు టీజర్‌ను లాంచ్ చేస్తున్నామని అనానరు. లాక్‌డౌన్ ఛాలెంజింగ్ సమయంలో ఒక సవాల్ తీసుకుని ఈసినిమాను చేశామన్నారు. శశిధర్ చాలా అద్భుతమైన కథ చేశారన్నారు.నిర్మాత ఎక్కడా రాజీపడకుండా సినిమాను తెరకెక్కించారని అన్నారు. మణిశర్మగారు మంచి మ్యూజిక్ ఇచ్చారన్నారు. సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు. అందరికీ సినిమా కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. దర్శ కుడు శశిధర్ మాట్లాడుతూ, ఈచిత్రానిక ప్రధాన బలం మా నిర్మాత అన్నారు. ఎక్కడా రాజీపడకుండా నిర్మించా రన్నారు.. శరణ్‌కుమార్‌కు తండ్రి పాత్రలో రియల్ ఫాదర్ రాజ్‌కుమార్‌గారు చక్కగా చేశారన్నారు.హీరోయిన్లు నిష్కల, ఊర్వశి అద్భుతంగా చేశారన్నారు. త్వరలోనేచిత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు.. కార్యక్రమంలో నిర్మాత బిఎన్‌రావు, రాజ్‌కుమార్, నటుడు రోషన్, డివోపి తన్వీర్, సుధాకర్, రవికిరణ్, సూర్య కిరణ్, సాగర్, అంజలి మాట్లాడారు.

# కృష్ణ వ్రింద విహారి..

హీరో నాగశౌర్య డిఫరెంట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ కృష్ణ వ్రింద విహారి... రెండు వారాల్లోపు థియేటర్లలోకి రానుంది.. ఇప్పటికే ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. ఐరా క్రియేషన్స్ పతాకంపై అనీష్ ఆర్.కృష్ణ దర్శకత్వం వహించిన ఈసినిమా టీజర్, పాటలు యూత్ ను బాగా ఆకట్టుకున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి థియేట్రికల్ ట్రైలరన వినోదం, గ్లామర్, రొమాన్స్, యాక్షన్, భావోద్వేగాలతో ఆకట్టుకుంది..కృష్ణ (నాగ శౌర్య) అగ్రహారం బ్రాహ్మణ కుర్రాడు.. ఎంఎన్సీ కంపెనీలో ఉద్యోగం సంపాదించి సిటీకి వస్తాడు. అక్కడ అందమైన అమ్మాయి వ్రింద ను కలుస్తారు. వ్రిందను ఇష్టపడతాడు. అ అమ్మా యిని ఆకర్షించటానికి కృష్ణ చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వాళ్లిద్దరూ కలిసి ప్రతి క్షణాన్ని ఆనందిస్తారు. కృష్ణది సనాతన కుటుంబం..వ్రింద మోడరన్ దుస్తులు ధరించే అర్బన్ గర్ల్.. ఇది కాకుండా వీరి పెళ్లికి మరో సమస్య ఉందని ట్రైలర్‌ను చూస్తుంటే తెలుస్తోంది. నాగశౌర్య పెర్ఫామెన్స్, కామిక్ ట్రైమింగ్ అవుట్‌స్టాం డింగ్‌గా ఉంది.. బ్రాహ్మణ గెటప్‌లో సంప్రదాయబద్ధంగా కన్పిస్తున్నారు.ఫార్మల్స్, ఫ్యాషన్ కాస్ట్యూమ్స్ సూపర్ కూల్, ట్రెండీగా ఉన్నారాయన.. రాధికా శరత్ కుమార్ తల్లిగా కన్పించింది. శంకర్ ప్రసాద్ ముల్పూరి సమర్పణలో ఉషా ముల్పూరి నిర్మిస్తున్న చిత్రం ఈనెల 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



# 'మరింత పెద్ద విజయం సాధిస్తుంది'

కొత్తకొత్తగాను సూపర్‌హిట్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు.వర్డ్ ఆఫ్ మౌత్‌తో సినిమా మరింత పెద్దవిజయం సాధిస్తుందని కొత్తకొత్తగా సక్సెస్‌మీట్‌లో యూనిట్ పేర్కొం ది. ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వచ్చింది.. ఘనవిజయం సాధించింది. ఈనేపథ్యంలో సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు.. కార్యక్రమం లో అజయ్, వీర్తి, దర్శకుడు హనుమాన్ వాసంశెట్టి, నిర్మాత తదితరులు మాట్లాడారు. సినిమాకు అన్ని



అజయ్ , వీర్తి వఘాని, హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వంలో మురళీధర్‌రెడ్డి ముక్కర నిర్మించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ కొత్తకొత్తగా.. బిజి గోవిందరాజు చిత్రాన్ని సమర్పించారు.. సెప్టెంబర్ 9న ఈచిత్రం ప్రేక్ష కుల ముందుకు ప్రాంతాలనుంచి మంచి స్పందన వస్తోందని, మేం అనుకున్న దానికంటే ఎక్కువ కలెక్షన్లు వచ్చాయన్నారు. పంపిణీదారులు ఆనందంగా ఉన్నారని, కొత్తకొత్తగా కొత్త అనుభూతిని ఇచ్చే సినిమాగా చెప్పారు .ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లలో చూడాలని కోరారు.

# 'పుష్ప'తో మంచి గుర్తింపు: అక్షర

తెలుగమ్మాయి అక్షర నటన పట్ల ఆసక్తితో సినీ పరిశ్రమలో అడుగుపెట్టింది.. మొదటగా కళ్యాణ్ రామ్ ఎంత మంచి వాడవురా సినిమాలో పెళ్లి కూతురు పాత్రలో నటించింది.. ఆ తర్వాత రామ్ రెడ్ మూవీలో నటించింది.. ఈ మూవీ తర్వాత



అల్లు అర్జున్, సుకు మార్ పుష్ప సినిమాలో హీరో వదిన పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే పుష్ప పార్ట్2లో కూడ అక్షర పాత్ర కొనసాగుతుంది.. రవితేజ సుధీర్‌వర్మ కాంబినేషన్‌లో వస్తున్న రావణాసుర చిత్రంలో ఒక విభిన్న రోల్‌లో నటిస్తోంది.. టాలెంట్ ఉంటే తెలుగు పరిశ్రమలో అవకాశాలు ఎపుడూ తలుపు తడుతూనే ఉంటాయి అంటోంది అక్షర.. నటనకు ప్రాధాన్యం ఉన్న మరిన్ని మంచి రోల్స్ చేయాలనేది అక్షర లక్ష్యంగా తెలిపింది.. తనలోని టాలెంట్ చూసి ఆడిషన్స్ చేసి తనకు అవకాశాలు ఇస్తున్న దర్శక,నిర్మాతలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.. త్వరలో మరిన్ని వైవిధ్యమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను అలరించనున్నారామె.

# కంటెంట్ ఓరియెంట్ సబ్జెక్టుతో 'గీత సాక్షిగా'....

సినిమా.. ఒక శక్తివంతమైన కళారూపం..సమాజంలోని సత్యాన్ని, కఠినమైన వాస్తవాలను ప్రేక్షకులకు తెలియజేయటానికి ఇప్పటి వరకు ఎంతోమంది చిత్ర నిర్మాతలు చేసిన ప్రయత్నాలకు ప్రేక్షకుల నుంచి గుర్తిం చడటమే కాకుండా ప్రేక్షకుల, ప్రేమ, అదరణతో వారు తీసిన ఎన్నో చిత్రలు బాక్సా ఫీసు వద్ద విజయవం తమయ్యాయి.. ఇపుడు అదే తరహా కంటెంట్ ఓరి యెంటెడ్ సబ్జెక్టుతో వస్తున్న చిత్రమే గీత సాక్షిగా.. పుష్పక్, జెబిహెచ్‌ఆర్ఎన్‌కెఎల్ సమర్పణలో చేతన్‌రాజ్ ఫిలిమ్స్ పతాకంపై ఆదర్శ్, చిత్ర శుక్లా, రూపేష్‌శెట్టి, శ్రీకాంత్ అయ్యంగార్, భరణి శంర్, జయలలిత, జయశ్రీ ఎస్‌రాజేష్, అనిత చౌదరి, సుదర్శన్ , రాజా రవీంద్ర , శ్రీనివాస్ ఐఎఎస్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రానికి అంథోని మట్టిపల్లి స్క్రీన్‌ప్లే రాసుకుని మొదటిసారి మెగాఫోన్ పట్టారు. చేతన్‌రాజన ఈసినిమాకు కథను అందిస్తూ , ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. సంచలన సంగీత విద్వాంసుడు గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్‌కు సంబంధించిన ప్రీ అనౌన్స్‌మెంట్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది.. పోస్టర్‌లో కోర్టు, పోలీసు విచారణకు సంబంధించిన విషయాలను చూపిస్తూ నేరం మరియు న్యాయంపై ఆధార పడిన బలమైన సబ్జెక్టు ఉన్న చిత్రంగా అగుపిస్తోంది. ఫస్ట్‌లుక్ పోస్టర్ కూడ ఆకట్టుకునే విధంగా ఉంది.. ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే చిన్నారి తప్పించు కోవటానికి ప్రయత్నించటం , అదే చిన్నారి పోస్టర్‌పై పెద్దల నీడ కన్పించటంతో ఈ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.. సెకండ్ లుక్‌ను పోస్టర్‌లో శ్రీకాంత్ అయ్యం గార్ లాయర్ వేషంలో ఎంతో సీరియస్‌గా ఉన్నట్టు తన ముఖం కన్పిస్తోంది.. పోస్టర్‌పై నిజ జీవిత సంఘటనల ఆధారంగా.. అనే క్యాప్షన్ ఉండటంతో అందరూ ఈసినిమా కోసం ఆసక్తిగా ఉన్నారు.



## నీట్‌లో జ్యోతిర్మయి ప్రతిభ



గజపతినగరం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

నీట్ ఫలితాల్లో స్థానిక పురిటిపెంట న్యూకాలనీకి చెందిన చందక జ్యోతిర్మయి తన ప్రతిభ చూపారు. జాతీయ స్థాయిలో 45, 263వ ర్యాంకు సాదించారు. జ్యోతిర్మయి 720 మార్కులకు గాను 555 మార్కులు సాదించారు. సెంట్రల్ జాబితాలో 20,077 ర్యాంకులో నిలబడ్డారు. విజయనగరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల డేస్ స్కాలర్‌గా చదివిన జ్యోతిర్మయి మంచి ర్యాంకు సాదించడం పట్ల యాజమాన్యం శుక్రవారం సత్కరించింది. జ్యోతిర్మయి తండ్రి రామకృష్ణ ప్రైవేటు ఉద్యోగి కాగా తల్లి బాగ్యలక్ష్మి కుమారి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. తమ కుమార్తె సాదించిన ర్యాంకు పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైద్యురాలుగా పేద ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే తన లక్ష్యమని జ్యోతిర్మయి ఈ సందర్భంగా విలేకర్లకు తెలిపారు.

## రోటరీక్లబ్ నేషన్ బిల్డర్ అవార్డుకు రవిబాబు ఎంపిక



బాడంగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

విద్యారంగంలో చేస్తున్న విశేష సేవలకు గాను బాడంగి మండలం పింద్రంగివలస పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న వై.రవిబాబును ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ వారు ప్రతిష్టాత్మక నేషన్ బిల్డర్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును రోటరీ ఇంటర్నేషనల్‌కు అనుబంద సంస్థ అయిన రోటరీక్లబ్ బొబ్బిలిలో ఈ నెల 10వ తేదీన శనివారం ఉదయం లోకబందు రెసిడెన్సీలో ఏర్పాటు చేస్తున్న అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో అందుకోనున్నారు. రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ 209 దేశాల్లో ఏడు విభాగాల్లో విశేష సేవలు అందించిన వ్యక్తులకు అవార్డులు ప్రదానం చేస్తుంది. ఏడు విభాగాల్లో విద్యారంగం ఒకటి. ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ నెలలో విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులను అందిస్తోంది. దానిలో భాగంగానే పింద్రంగి వలస ప్రదానోపాధ్యాయులు రవిబాబుకు ఎంపిక చేశారు. ఈ అవార్డుకు ఎంపికైన రవిబాబుకు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు అబినందనలు తెలిపారు.

## పంచాయతీ కార్యాలయం ముందే కానరాని పారిశుద్ధ్య పనులు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గ్రామాభివృద్ధికి, ప్రజల సమస్యలు పరిష్కారానికి పాటుపడాల్సిన గ్రామ పంచాయతీ పెద్దలే తమ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందే పెద్ద సమస్య భూత అద్దంలో కనబడినా పట్టించుకోకపోవడం విశేషం. ఎస్.కోట నియోజకవర్గంలోని నియోజకవర్గ కేంద్ర బిందువైన ఎస్.కోట మేజర్ పంచాయతీ కార్యాలయం ముందే ఈ సమస్య చోటు చేసుకుంది. పంచాయతీ కార్యాలయం ముందే పెద్ద మురుగు నీటి కాలువ, అందులో పెద్దఎత్తున పేరుకుపోయిన చెత్తచెదారం, దీంతో పూడికతీతలు ఎప్పటికప్పుడు చేపట్టక పోవడంతో నిండుకుండలా మురుగునీటి కాలువ దర్శనమిస్తుంది. ఇక కాలువ నుంచి పెద్దఎత్తున దుర్వాసన రావడంతో చుట్టు పక్కల ఉన్న స్థానిక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం లేకపోలేదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి పంచాయతీ కార్యాలయంలో ముందుఏ ఇలా అపారిశుద్ధ్యం నెలకున్నా పంచాయతీ పెద్దలే పట్టించుకోకపోతే మరి ఇక పట్టణ వీధుల్లో అపారిశుద్ధ్యం ఏ మేరకు తాండవిస్తుందో ఆలోచించాల్సిందే. అందుకే ముందు ఇంట గెలిచి రచ్చ గెలవమంటారు. మరి పంచాయతీ పెద్దలు, అధికారులు ఏ మేరకు స్పందిస్తారో ఏ మేరకు చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే

## 13లోగా ఇ-క్రాప్ నమోదు చేసుకోవాలి

బొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



ఈ నెల 13వతేదీలోగా రైతులు ఇ-క్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ సలహ మండలి చైర్మన్ తాళ్ళపూడి కృష్ణ కోరారు. మండలంలోని గొట్లాం గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి పి.వి.మల్లికార్జునరావు అద్యక్షతన గొట్లాం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న సలహా మండలి చైర్మన్ తాళ్ళపూడి కృష్ణ మాట్లాడుతూ రైతులందరూ సకాలంలో తమ పంటను ఇ-క్రాప్ నమోదు చేసుకోవాలని, పి.ఎం కిసాన్ పతకమునకు అర్హులైన రైతులు ఇకెవైసి తప్పక చేసుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయం సంబందిత సేవలను రైతుభరోసా కేంద్రాలు ద్వారా పొందాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ మహంతి రమణ మాట్లాడుతూ రైతులకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా పంట రుణాలను అందిస్తామన్నారు. వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న పథకాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవనాధికారి రాజశేఖర్, సలహమండలి సభ్యులు సత్యనారాయణ, శ్రీను, అప్పారావు, మహిళా సభ్యురాలు లక్ష్మి, మీసాల తులసీరావు, మాజీ ఎంపిటిసి మండల రామునాయుడు, వ్యవసాయ విస్తరణాధికారి సంతోష్, గ్రామ ఉద్యానవన సహయకులు సిరి చందన, పలువురు రైతులు పాల్గొన్నారు.

## జోరువానలో గడప గడపకు డిప్యూటీ సిఎం



సాలూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా జోరుగా కురుస్తున్న వర్షం వలన కనీసం ఎవరు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. కానీ ఇవేవీ పట్టించుకోకుండా గిరిజన సంక్షేమశాఖ మంత్రి, డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర మండలంలో ఉన్న కూర్మరాజుపేట గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం ఆ గ్రామంఆనికి చేరుకున్న డిప్యుటీ సిఎం వైకాపా నాయకులు, కార్యకర్తలు గ్రామ సచివాలయ సిబ్బందితో ఇంటింటికి వెళ్ళి వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. వారు చెప్పిన సమస్యలను తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎప్పుడూ అండగా ఉంటారనడానికి జోరు వానను లెక్క చేయకుండా డిప్యుటీ సిఎం గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొనడం ఆయన ఒక్కరికే సాధ్యమని అందుకే రాష్ట్రంలోనే సాలూరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమం రాజన్నదొర ఆధ్వర్యంలో నెంబర్‌వన్‌గా నిలిచిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి, రెడ్డి సురేష్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ అధికారులు అండగా నిలవాలి

నెల్లిమర్ల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రైతులకు వ్యవసాయ అధికారులు ప్రయోజనకరమైన సూచనలు ఇవ్వాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ సుధారాణి మాట్లాడుతూ అవసరమైన ఎరువులను తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములు నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ రమణరాజు,మండల వ్యవసాయ అధికారిణి ఎం.పూర్ణిమ, కమిటి సభ్యులు కంది శ్రీనివాస రావు, నడుపూరి పరిసినాయుడు, నీటిపారుదల ఇంజినీర్ పి.శ్రీనివాసరావు, ఎంఇఓ ఎ.కృష్ణారావు పాల్గొన్నారు.



## శృతి మించుతున్న శృంగార నృత్యాలు

### గతి తప్పుతున్న నిమజ్జనోత్సవాలు

గరివిడి, పెస్టెంబర్ 9 ప్రభాతవార్త

గణనాధుని నిమజ్జనోత్సవాల్లో శృంగార నృత్యాలు శృతిమించుతున్నాయి. అసభ్య ప్రదర్శనలతో సభ్యసమాజం తలదించుకుంటోంది. మద్యం మత్తులో యువత చేస్తున్న అశ్లీల ప్రదర్శనలు సామాజికులను ఇబ్బందికి గురిచేస్తున్నాయి. రణ గొణ ధ్వనుల మద్య పూటుగా మద్యం సేవనంతో యువత చేస్తున్న నృత్యాలు సనాతన సంప్రదాయాలను మంటగలుపుతున్నాయి. వినాయక నిమజ్జనోత్సవాలు సాంప్రదాయ బద్దంగా దేవుని స్మరణతో భక్తి ప్రపత్తులతో నిర్వర్తించుకోనాల్సిన స్థితిలో అందుకు విరుద్దంగా యువత ఆటపాటలతో అశ్లీల నృత్య ప్రదర్శనలతో నిర్వహిస్తుండటం గర్హణీయం. పండగలు సంప్రదాయ బద్దంగా ఆనందోత్సహాలు మద్య నిర్వర్తించుకుని దేవుని అనుగ్రహం పొందాల్సి ఉంది. భక్తితత్వంతో గణనాధుని పూచించుకొనాల్సిన యువత అందుకు బిన్నంగా వ్యవహరిస్తూ సంప్రదాయాలను మంట గలపడం బాధాకరం. నేటి తరం యువతీ, యువకులు ఆటపాటలతో నిమజ్జనోత్సవంలో కలిసి చిందువేయడం ఎంతైనా సిగ్గు చేటు పలువురు మహిళలు సైతం ఈ నిమజ్జనంలో నృత్యాలు చేయడం, తమ అవయవ ప్రదర్శనలు, కదలికలతో చూపరులకు రెచ్చగొట్టే విధంగా ఉండటం ఎంతైనా గర్హనీయం. ఉత్సవాలు ఆనందోత్సహాలు మద్య సంప్రదాయబద్దంగా నిర్వర్తించుకుని సత్‌సంప్రదాయాన్ని సనాతన దర్మాన్ని విలువలను కాపాడే ప్రయత్నంలో యువత ముందుకు వెళితే భవిష్యత్ తరాలకు ఉత్తమ సందేశం ఇచ్చేవారమవుతామనన విషయాన్ని యువత గ్రహిస్తుందని ఆశిద్దాం, మద్యం మత్తు అశ్లీల ప్రదర్శనలు విడనాడి దేవుని సంబరాలు నేత్ర పర్వంగా నిర్వహించుకుంటారని ఆశిద్దాం. తమ పిల్లలకు విలువలు, సంప్రదాయాలు, సనాతన దర్మం పట్ల తల్లిదండ్రులు ఇతోపదేశం చేయాలని ఆకాంక్షిద్దాం.

## నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవు



పాచిపెంట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలో రైతుల పంటలను ఈ పంట నమోదులో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సాలూరు వ్యవసాయ సహయ సంచాలకులు మధుసూదనరావు హెచ్చరించారు. పనుకువలస, ఎ.కొనవలస రైతుభరోసా కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాలకు వచ్చిన పొటాసు ఎరువు వేసుకోవాలని ఆయన రైతులను కోరారు. పణుకువలస రైతుభరోసా కేంద్రానికి 15 టన్నులు పి.కోనవలస రైతు భరోసా కేంద్రానికి 15 టన్నులు పోటాష్ ఎరువు వచ్చిందని బస్తాఎరువు ధర 1700 రూపాయలని చిరు పొట్టదశలో పోటాష్ వేసుకుంటే తెగుళ్ల నివారించవచ్చని ఆయన అన్నారు. నాణ్యత దిగుబడి పెరుగుతాయని సాధారణంగా వరిపంటలో దమ్ములో 20 కిలోల పొటాష్ వేసుకుని మళ్ళీ చిరుపొట్టదశలో 15 నుంచి 20 కిలోల వరకు వేసుకుంటే సరిపోతుందని మెట్టు పంటలలో కూడా విత్తనం వేసే దశలో తప్పనిసరిగా పొటాష్ ఎరువు వేసుకోవాలని పనుకువలస రైతుభరోసా కేంద్రంలో రైతులను ఉద్దేశించి అన్నారు. అలాగే ప్రస్తుతం ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని విచక్షణారహితంగా యూరియా ఎరువును వాడవద్దని రైతులకు సూచించారు. రైతులు తమ పంటలను తప్పనిసరిగా ఈ కర్షక్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆర్.ఒ.ఎఫ్.ఆర్ రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలను మంజూరు చేసేటట్లుగా చూడాలని వ్యవసాయ సిబ్బంది ఆదేశించారు. పి.కోనవలస రైతుభరోసా కేంద్రానికి వచ్చిన ఎరువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, ఎఇఒ హైమ గ్రామ వ్యవసాయ సహయకులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరిచేను.. రైతుల గగ్గోలు



మెంటాడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గడచిన రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాలువలకు గండ్లు పడి వరిచేను నీటమునిగాయి. మెంటాడ అనంతసాగరంనకు వచ్చే బట్టి కాలువ గండిపడి వర్షపునీరుతో పాటు కాలువ నీరు పంటపొలాలు పూర్తిగా వరిచేలు నీట మునిగాయి. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో గగ్గోలు పెడుతున్నారు. ఎకరాకు వేలాది రూపాయలు మదుపులు పెట్టిన రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మండలంలో పిట్టాడ, చింతలవలస, జయతి, ఇప్పలవలస గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తుఫాన్ వలన నష్టం సంభవించిన నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని ఆదిరెడ్డి దేవుడు, కెంగువ శంకరరావు, సిరిపురం రామ తదితరులు కోరుతున్నారు.

## పంటలో పూతపిందె రాలకుండా జాగ్రత్త పడాలి



రామభద్రపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలస్థాయి వ్యవసాయ సలహ మండలి సమావేశం శుక్రవారం ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయాధికారి పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితిపై వివరించి పత్తి పంటలో పూత పిందే రాలకుండా ముందుగా పొలంలో నీరు నిల్వ ఉంచకుండా చూడాలి. తరువాత ఒక బస్తా యూరియా లేదా సింగిల్ సూపర్ పాస్పెట్‌ని వెదజల్లుకోవాలన్నారు. కాపర్ ఆక్షిక్లోరైడ్ పొడిని లీటరు నీటికి మూడు గ్రాములు మందుని ఎకరాకు 200 లీటర్లు ద్రావణాన్ని మొక్క మొదళ్ళ వరకు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతిరైతు కూడా పంట నమోదు చేసుకోవానలి తెలియజేశారు. ఈ సమావేశంలో సలహ మండలి సభ్యులు, ఎంపిడిఒ రమామణి, రైతులు పాల్గొన్నారు.

## మడ్డువలస ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే జోగులు

వంగర, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



వంగర మండలం మడ్డువలస గొర్ల శ్రీరాములునాయుడు ప్రాజెక్టును రాజాం నియోజకవర్గం శాసనసభ్యులు కంబాల జోగులు శుక్రవారం సందర్శించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా మడ్డువలస జలాశయం నీటిమట్టం పెరగడంతో ఆయన ఆకిస్మకంగా ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు పరిస్థితులు పట్ల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ప్రాజెక్టు పరిసర ప్రాంత గ్రామాల భూములకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టు వలన ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే వెనువెంటనే ఎప్పటికప్పుడు తెలియజేయాలని సంబంధిత యంత్రాంగానికి, మండలస్థాయి అధికారులకు, మండల నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఐజాక్, ఎంపిడిఓ బిహెచ్.శంకరరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీనాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

## రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

### సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ ఫర్ బాయ్స్ అండ్ గర్ల్స్-2022 పోటీలకు బయలుదేరి వెళ్లిన జిల్లా క్రీడాకారులు



విజయనగరం (ప్రభాతవార్త)

ఈనెలలో 25వ సబ్ జూనియర్, 32వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్స్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ ఫర్ బాయ్స్ అండ్ గర్ల్స్-2022 పోటీలు ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాజమండ్రిలోని బొమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగనున్నాయి. ఈ పోటీలలో పాల్గొనేందుకు విజయనగరం జిల్లా నుండి సబ్ జూనియర్ విభాగంలో బాలురు ఐదుగురు, బాలికలు ఐదుగురు, సీనియర్ విభాగంలో బాలురు ఐదుగురు, బాలికలు ఐదుగురు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి సి.హెచ్.వేణుగోపాల్, విజయనగరం జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వై.రాజేష్, రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులతో పాటు కోచ్‌గా జె.రామారావు, మేనేజర్‌గా బి.భవానీ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు క్రీడాకారులను అభినందించారు.

## నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించాలి

### భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి -రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం (ప్రభాతవార్త)

భోగాపురం విమానాశ్రయ నిర్వాసితులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలని, అధికారులను రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. కాలనీల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన నవంబర్ నాటికి పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల భూసేకరణ, ట్రైబల్ యూనివర్సిటీ, సాగరమాల, భోగాపురం విమానాశ్రయ భూసేకరణపై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ఇప్పటి వరకు జరిగిన భూసేకరణ ప్రక్రియను, కోర్టు వివాదాలను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విమానాశ్రయానికి సంబంధించి మొత్తం భూసేకరణను వీలైనంత త్వరగా పూర్తి చేసి, శంకుస్థాపనకు సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్వాసితుల పునరావాస కాలనీలను నవంబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. వారికి రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, కాలువలు తదితర అన్ని మౌలిక వసతులతో పాటు అవసరమైన చోట పాఠశాలల ఏర్పాటుకు సర్వే చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి చేపట్టిన భూసేకరణ ప్రక్రియపై ఆరా తీశారు. ఇప్పటికే దాదాపు భూసేకరణ ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చిందని, దీనిలో వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తారకరామతీర్ధ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై సమీక్షిస్తూ సారిపల్లి గ్రామ సమ్యలపై చర్చించారు. సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి గ్రామస్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ సూర్యకళ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యుఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు, తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం

పలాస, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలోజిల్లా సమీక్షా మండలి సమావేశాన్ని జిల్లా ఇన్‌చార్జ్. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లాపరిషత్ అధ్యక్షులు పిరియా విజయ, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌తో పాటు రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి, కాకినాడ ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో ఉన్న భూములకు సాగునీరు అందించే అవకాశాన్ని గురించి చర్చించారు. డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ పోలాకి మండలంలో ఇంత వరకుకొన్నిభూముల్లో వరినాట్లు జరగలేదని, సముద్రతీర ప్రాంత గ్రామాల్లో పంట పొలాల్లోకి సముద్రం నీరు వస్తుందని, వరినారు ముదురుపోయిందని చెప్పగా బూస్టర్‌డోస్ వేయాలని, ఎరువులు రెండుసార్లు వేయాలని, శాస్త్రవేత్తలను తీసుకు వస్తామని జెడి చెప్పారు. జిలా్ల కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ తీర ప్రాంత రైతులకు ఒక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన పర్చాలని జెడిని ఆదేశించారు. అలాగే హైస్కూల్ అప్‌గ్రేడ్ చేసి జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసిన వాటి గూర్చిమాట్లాడడం జరిగింది. పలాస మండలంలో రెండు హైస్కూళ్లు అప్‌గ్రేడ్ కోసం ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి సీదిరి అప్పలరాజు చెప్పారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, జిల్లాఎస్పీ రాధిక, శాసనసభ్యులు రెడ్డి శాంతి, శాసన మండలి సభ్యులు పివిఎన్ మాధవ్, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, డిసిఎంఎస్ అధ్యక్షులు చల్లా సుగుణ, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు,జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.సువర్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.విజయ సునీత, వ్యవసాయశాఖ జెడి శ్రీధర్, వంశధార ఎస్ఇ డోల తిరుమలరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వరప్రసాద్, సమగ్ర శిక్ష ఎపిసి జయప్రకాష్, గృహ నిర్మాణ శాఖ పడి గణపతిరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మతిభ్రమించిన చంద్రబాబు, లోకేశ్



తాడేపల్లిగూడెంలో శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

## తెలుగుదేశం ముగిసిన అధ్యాయం
## పాదయాత్రను సమర్థించడం అశాంతిని ప్రోత్సహించడమే
## అశాంతి, అలజడులతో శాంతిభద్రతల విఘాతానికి కుట్ర: ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,సెప్టెంబరు10,ప్రభాతవార్త:** తెలుగుదేశం అనేది ముగిసిన అధ్యాయమని, చంద్రబాబు, లోకేష్ లకు మతి భ్రమించిందని, వారిని ఆసుపత్రిలో చూపించవలసిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అశాంతి, అలజడులు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి తెలుగుదేశం, పచ్చ మీడియా కలిసి కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే మంచి ఉద్దేశ్యంతో మూడు రాజధానులకు వైకాపా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, ముఖ్యమంత్రి జగనో మ్హన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ రాజధాని దోహదపడుతుందని ఆ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అలాంటి ఆ ప్రాంతంలో అమరావతి రాజధానిగా కావాలంటే ఆ ప్రాంత ప్రజల స్పందన ఎలా ఉంటుందనేది పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇది ఎన్టీఆర్ పెట్టిన ఒరిజినల్ తెలుగుదేశం పార్టీ కాదని, ఇపుడున్నది ఫేక్ తెలుగుదేశం పార్టీ అని మంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శించారు. నేడు తెలుగుదేశం పార్టీ బ్రోకర్లకు, జోకర్లకు నిలయంగా మారిందన్నారు. చంద్రబాబు రాజకీయ చరిత్ర చూసినట్లయితే మొదట్నుంచి వెన్నుపోట్లు, ఆడవాళ్లను అడ్డు పెట్టుకుని ముందుకు వెళ్లిన చరిత్ర ఉందన్నారు. కాంగ్రెస్ లో ఉండగా ఎన్టీఆర్ కూతురుని వివాహం చేసుకుని ఆమెను అడ్డం పెట్టుకుని తెలుగుదేశం లోకి వచ్చారని, ఆ తర్వాత లక్ష్మీపార్వతి ని అడ్డం పెట్టుకుని సొంత మామకు వెన్నుపోటు పొడిచి తెలుగుదేశం పార్టీని అన్యాయంగా చేతుల్లోకి తీసుకున్నారన్నారు. అంతటితో ఆగకుండా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు రాజకీయాల్లోకి వస్తే తనకు మనుగడ ఉండదనే ఉద్దేశ్యంతో బాలకృష్ణ కుమార్తె బ్రాహ్మణి ని కోడలుగా చేసుకున్నారన్నారు. అలాగే ఇటీవల కూడా భువనేశ్వరిని ఎవరూ ఏమీ అనకుండానే ఏదో అన్నట్లు చిత్రీకరించి అసెంబ్లీలో మొసలి కన్నీరు కార్చి రాజకీయ సానుభూతి పొందాలని పెద్ద డ్రామా ఆడిన నీచ చరిత్ర చంద్రబాబు కు ఉందని మంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇలా ప్రతీ స్థాయిలోను ఆడవాళ్లను అడ్డం పెట్టుకుని చంద్రబాబు రాజకీయంగా ఎదగాలని చూసారన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పోలిస్తే ఢిల్లీ ఎంత అని, అలాంటి ఆ రాష్ట్రంలో లిక్కర్ స్కాం లోకి భారతమ్మను లాగాలని చూడడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. వీళ్లకు కనీసం భారతమ్మ పేరును ఉచ్ఛరించే అర్హత కూడా లేదన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ఒకే మాట, ఒకే బాటగా 51 శాతం ఓట్లుతో 151 ఎమ్మెల్యేలను గెలిపించి వైకాపా కు పట్టం కట్టారన్నారు. దేశ చరిత్రలో ఏక్కడా ఏ పార్టీకి ఇంతటి ఘన విజయం దక్కిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పథకాలు, పరిపాలన పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ఇది తేటతెల్లమవుతుందన్నారు. ఈ పరిపాలన ఇలాగే కొనసాగితే ఇక తమకు రాజకీయ మనుగడ ఉండదనే ఆక్రోశంతో తెలుగుదేశం పార్టీ పచ్చ మీడియాను అడ్డం పెట్టుకుని ఎలాగైనా అధికారంలోకి రావాలని అడ్డదారులు తొక్కుతూ అభాసుపాలవుతుందన్నారు. పాదయాత్ర ను సమర్థించడం అశాంతిని ప్రోత్స హించడమే అన్నారు. తెలుగుదేశం, పచ్చమీడియా, దత్తపుత్రుడు వీళ్లంతా రాష్ట్రంలో అశాంతి, అలజడులతో శాంతి భద్రతలకు భంగం వాటిల్లాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అశాంతి సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తారా అని ప్రశ్నించారు. కోర్టు తీర్పును గౌరవించాల్సి న అవసరం ఉందన్నారు. జగన్ తలపెట్టిన యజ్ఞంతో లోక కళ్యాణం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, గత ఎన్నికల్లో రావాలి జగన్..కావాలి జగన్... అని కోరుకుంటే ఇప్పుడు మళ్లీ నువ్వే కావాలి..నువ్వే రావాలి...నువ్వే ఉండాలి.... అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని, వైకాపా పాలనను ప్రజలు కోరుకుంటున్నారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, వైకాపా నాయకులు కొలుకులూరి ధర్మరాజు, గుండుబోగుల నాగు, వెల్నాటి సత్తిబాబు, రాజా త్రినాథ్, శీలి వెంకటేశ్వరరావు, చింతకాయల సత్యనారాయణ పాల్గొన్నారు.



# కోచ్‌గా ద్రవిడ్‌కు ముగిసిన హనీమూన్
## బిసిసిఐ మాజీ సెలక్టర్ సబా కరీమ్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో టీమిండియా ఘోరవైఫల్యం నేపథ్యంలో జట్టుకోచ్ రాహుల్‌ద్రవిడ్, కెప్టెన్ రోహిత్‌శర్మలపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అనవసర ప్రయోగాలతో జట్టుకు తీరని నష్టంచేస్తున్నారని మాజీలు మండిపడుతున్నారు. అనవసరప్రయోగాలు ఇకపై ఆపేసి అసలుసిసలైన జట్టును తయారుచేయాలని చెపుతున్నారు. ఇక టైటిల్‌ఫేవరేట్‌గా ఆసియాకప్‌బరిలోకి దిగిన టీమిండియా ఇంటిదారిపట్టింది. సూపర్‌ఫోర్‌దశలో పాక్ శ్రీలంకపై ఓడి భారత అభిమానుల ఆశలను గల్లంతుచేస్తూ టైటిల్ రేసునుంచి నిష్క్రమించింది. లప్‌కమింగ్ టి20 ప్రపంచకప్‌ముందు భారత జట్టుకు ఈ ఓటమి మేలుకొలుపులాంటిదని దిగ్గజ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే బిసిసిఐ మాజీ సెలెక్టర్ సబా కరీమ్ రాహుల్‌ద్రవిడ్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలుచేసాడు. కోచ్‌గా ద్రవిడ్ హనీమూన్‌కాలం ముగిసిందని, ఇక జట్టుపై తీవ్రస్థాయిలో ఫోకస్‌పెట్టాలని అన్నారు. ద్రవిడ్‌పనితీరుపై సబీ కరీమ్ మాట్లాడుతూ ద్రవిడ్‌పై ఎన్నో అంచనాలు నెలకొన్నాయని, కోచ్‌గా హనీమూన్‌కాలం ముగిసిందని ద్రవిడ్‌కూ తెలుసని ఆతను తన ఉత్తమప్రదర్శనను అందించేందుకు సాయశక్తులాప్రయత్నిస్తున్నాడని, అయితే జట్టులో ఆఫలితం మాత్రం కనిపించడంలేదన్నారు. ఇది ఆతనికి కఠిన సమయం అని ఆతని కోచింగ్‌లో టీమిండియా దక్షిణాఫ్రికాతో టెస్టుసిరీస్, ఇంగ్లండ్‌తో చివరిటెస్టులో విజయం సాధించాల్సిందని కానీ అలా జరగలేదన్నాడు. అసలు ఛాలెంజ్ ఇపుడే ఉందని, టి20 ప్రపంచకప్ త్వరలో వస్తోందని, వచ్చే ఏడాది వన్డేవరల్డ్‌కప్‌కూడా ఉందని, ఈరెండు పెద్ద ఐసిసి ఈవెంట్లను భారత్ గెలిస్తే కోచ్‌గా అందించిన సేవలతో ద్రవిడ్‌కు సంతృప్తి చెందుతాడని అన్నాడు. ఐసిసి ఈవెంట్లలో భారత్ నంబర్‌వన్‌గా నిలిచి, టెస్టుసిరీస్‌లను గెలవడంద్వారా కోచ్‌గా తన పదవీకాలం విజయవంతం అవుతుందనే విషయాన్ని రాహుల్ అర్థంచేసుకోగలడని కరీం వివరించారు.

# పొగాకు సాగులో 'ప్రొట్రే' విధానం అనుసరించాలి: సిటిఆర్ఐ డైరెక్టర్ దామోదర్‌రెడ్డి




**జీలుగుమిల్లి, సెప్టెంబర్-10, ప్రభాతవార్త:** పొగాకు సాగులో ఉత్తమ వ్యవసాయ పద్ధతులతో పాటు ప్రొట్రే పద్ధతిని అనుసరిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని కేంద్రీయ పొగాకు పరిశోధన సంస్థ రాజమండ్రి డెరెక్టర్ డా.దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సిటిఆర్ఐలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక2022-23 రైతు శిక్షణా కార్యక్రమంలో ప్రొట్రే పద్ధతిలో పొగాకు నారు పెంచు విధానంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో డా.దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు సాగులో మంచి విత్తనం వాడితే సాగు లాభసాటిగా మారుతుందని అన్నారు. కర్ణాటకలో ఇప్పటికే నారుమళ్ళు పూర్తి అయ్యాయన్నారు. అక్కడి పొగాకు రైతులంతా ప్రొట్రేలు వాడుతున్నారని అన్నారు. ప్రొట్రే విధానం వ్యయంతో కూడింది కాదని, ఇది అపోహ మాత్రమేనని అన్నారు. ఈ విధానంలో మంచి విత్తనం వాడటం వల్ల మొక్క యూనిఫాంగా ఎదుగుతుందని అన్నారు. అంతే కాకుండా ఈ విధానంలో భూమి నుండి వచ్చే వ్యాధులు తక్కువగా సక్రమిస్తాయన్నారు. పైగా ఇది చాల సులభమైన పద్ధతి అని అన్నారు. అయితే ప్రొట్రే పద్ధతిలో మొక్కను చిన్న పిల్లలను ఎలా సంరక్షిస్తామో అంతే విధంగా సంరక్షించుకోవాలని అన్నారు.

**దళిత, గిరిజన రైతులకు చేయూత:**

పొగాకు సాగులో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దళిత, గిరిజన రైతులకు సిటిఆర్ఐ అండగా ఉంటుందని డా.దామోదర్‌రెడ్డి అన్నారు. దళిత, గిరిజన రైతుల ఆర్థిక సమస్యలను గ్రహించి ఉప ప్రణాళిక ద్వారా ప్రొట్రేలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క ట్రేలో 72 మొక్కలు పెంచవచ్చని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులంతా పొగాకు సాగులో లాభాల బాటలో ప్రయణించాలనే ఉద్దేశ్యంతో సీడ్,ట్రేలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులంతా పొగాకు సాగు ద్వారా లాభాలు ఎలా? పొందాలో ఆలోచించాలని అన్నారు. రైతు కూడ వ్యాపారస్తుడు లాగా ఆలోచన చేయాలని సూచించారు. పొగాకు సాగులో శాస్త్రీయంగా సిటిఆర్ఐ ద్వారా అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులు వాడాలని డా.దామోదర్‌రెడ్డి సూచించారు. అనుమతి లేని విత్తనాలు వాడటం వలన ఏమైన వ్యాధులు సంక్రమిస్తే అవగాహన ఉండదని అన్నారు. కనుక సిటిఆర్ఐ శాస్త్రజ్ఞులు రూపొందించి, వారు అనుమతించిన వంగడం వాడటం వలన తమ శాస్త్రజ్ఞులకు పూర్తి అవగాహన ఉంటుందని అన్నారు.

# వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, సెప్టెంబరు 10:** ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు భారీగా కనిపిస్తున్నాయి. గత వారం రోజుల క్రితం ఒక్కసారిగా భారీగా తగ్గిన గోల్డ్ ధరలు తాజాగా మళ్లీ పెరుగుతూ వస్తున్నాయి.

గడచిన రెండు రోజుల్లో తులం బంగారంపై రూ.380 పెరగ్గా తాజాగా శనివారం కూడా బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. దేశ రాజధాని ఢిల్లీలో శనివారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,990గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,150గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51వేలుగా ఉంది. తమిళనాడు రాజధాని చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,680గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.52,010గా ఉంది. కర్ణాటక రాజధాని బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,800గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,050గా ఉంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,000గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51వేలుగా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51వేలుగా ఉంది. వెండి కూడా బంగారం దారిలోనే కొనసాగింది. కిలో వెండిపై ఏకంగా రూ.800 పెరిగింది. శనివారం ఢిల్లీలో కిలో వెండి ధర రూ.55వేలుగా ఉండగా, ముంబైలో 55 వేలుగాఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖ పట్నంలో శనివారం కిలో వెండి ధర రూ. 60,300గా నమోదైంది.



# ప్రభుత్వ ఆఫీసులు ఖాళీ చేస్తున్న ఎయిరిండియా



**ముంబై, సెప్టెంబరు 10:** ప్రైవేట్ దిగ్గజం టాటా గ్రూప్‌లో భాగమైన నేపథ్యంలో విమానయాన సంస్థ ఎయిరిండియా ప్రభుత్వ అధీనంలోని ప్రాపర్టీల నుంచి ఖాళీ చేయాలని నిర్ణయించు కుంది. విస్తార సహా గ్రూప్‌లోని ఇతర ఎయిర్‌లైన్స్‌తో పాటు వచ్చే యేడాది మార్చి నుంచి ఒకే దగ్గర నుంచి కార్యకలాపాలు నిర్వహించనుంది. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ ఎయిర్ఇండియాను టాటా గ్రూప్ ఈ యేడాది జనవరిలో రూ.18వేల కోట్లకు కొనుగోలు చేసిన విషయం విది తమే. అప్పటి నుంచి ఎయిరిండియా, ప్రభుత్వ భవంతుల్లోనే కార్యకలాపాలు సాగిస్తోంది. ఢిల్లీ, ముంబై సహా వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వానికి చెందిన హౌసింగ్ కాలనీల నుంచి ఖాళీ చేయాలంటూ తమ సిబ్బందికి ఎయిరిండియా మే నెలలోనే సూచించింది. తాజాగా ఈ నెల నుంచి ఖాళీ చేసే ప్రక్రియ ప్రారంభం అవుతుందని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ కార్యాలయాల్లోని సిబ్బంది తాత్కాలికంగా గురుగావ్‌లోని కార్యాలయం నుంచి పనిచేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కొత్తగా నిర్మిస్తున్న వాటికా కాంప్లెక్స్‌కి వచ్చే యేడాది తొలినాళ్లలో మార తారు. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లతో పాటు టాటా గ్రూప్‌నకు విస్తార విమానయాన సంస్థలో 51 శాతం, ఎయిర్ ఏసియా ఇండియాలో 83.67శాతం వాటాలున్నాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 111 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 133 |
| విత్ స్కిన్ | (with skin) | 193 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 219 |

# ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 35.46% వృద్ధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** దేశంలో ప్రత్యేపన్నుల వసూళ్లు 35.46 శాతం పెరిగాయి. 6.48 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్థికశాఖ ప్రకటించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు ఎనిమిదవ తేదీ వరకూ పన్ను వసూళ్లలో వృద్ధినమోదయిందని వెల్లడించింది. ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 5.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. 30.17శాతం గత ఏడాది నికర వసూళ్లకంటే ఎక్కువ ఉన్నాయి. ప్రత్యక్ష పన్నుల వసూళ్లపరంగా బడ్జెట్ అంచనాలకంటే 37.24 శాతం ఎక్కువ ఉన్నట్లు వెల్లడి అయింది. అలాగే పన్ను రీఫండ్‌లు కూడా 1.19 లక్షల కోట్ల వరకూ ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ వరకూ పన్ను వసూళ్లు ఎక్కువ ఉన్నట్లు తేలింది. 65.29శాతం వృద్ధినమోదు చేసింది. ఇక కార్పొరేట్ ఆదాయపు పన్నుపరంగాను, వ్యక్తిగత ఆదాయపు పన్ను పరంగాను స్థూలంగా చెప్పాలంటే కార్పొరేట్‌రంగంలో 25.95 శాతం, వ్యక్తిగత విభాగంలో 44.37శాతం పన్నువసూళ్లు పెరిగాయి. వీటిలో సెక్యూరిటీ లావాదేవీల పన్ను కూడా ఉంది. రీఫండ్‌ల తర్వాత నికర కార్పొరేట్ వసూల్లు 32.73శాతం కాగా వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 28.32శాతం పెరిగినట్లు ఆదాయపు పన్నుశాఖతో పాటు ఆర్థిక మంత్రిత్వశాఖ వెల్లడించింది. సవాళ్లు ఎదురవుతున్నా ప్రత్యక్షపన్నుల వసూళ్లపరంగా పారదర్శకత పెరగడంతోనే వసూళ్లు వృద్ధి చెందినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ చెపుతోంది.

# అదానీ చేతికి ఎన్‌డిటివి ఇక లాంఛనమే !




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ఎన్‌డిటివిలో అదానీ గ్రూప్ వాటాల వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. విశ్వప్రధాన్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్(విసిపిఎల్)కు చెందిన వారంట్స్‌ను ఈక్విటీ షేర్లుగా మార్చడానికి ఎన్‌డిటివికి చెందిన ప్రమోటర్ గ్రూప్ అయిన ఆర్ఆర్‌పిఆర్‌కు తమ నుంచి ఎలాంటి అనుమతులూ అవసరం లేదని ఆ శాఖ పేర్కొంది. స్టాక్ ఎక్చేం.ఈ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని విసిపిఎల్ తెలియచేసింది. రాధికారాయ్, ప్రణయ్ రాయ్‌కు చెందిన ప్రమోటర్ గ్రూప్ నుంచి వారంట్స్ మార్చే విషయంలో స్పష్టత కోసం సెప్టెంబరు 7న ఆదాయపు పన్ను శాఖను వివరణ కోరగా, ఆ శాఖ అదనపు కమిషనర్ ఆ మేరకు స్పష్టత ఇచ్చినట్లు విసిపిఎల్ పేర్కొంది. దీంతో అదానీ గ్రూప్ చేతికి ఎన్‌డిటివి వెళ్లడం లాంఛనంగా కనిపిస్తోంది. ఎన్‌డిటివి మెజారిటీ వాటా కొనుగోలు చేయనున్నట్లు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ ఆగస్టు 23న ప్రకటించిన విషయం విదితమే. గతంలో అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన విశ్వ ప్రధాన్ కమర్షియల్ (విసిపిఎల్)కు చెల్లించాల్సి న రుణాన్ని ఎన్‌డిటివిలో 29.18శాతం వాటాగా మార్చుకుంటామని అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. తమకు సమాచారం ఇవ్వకుండానే ఇదంతా చేశారని ప్రమోటర్లు అయిన రాధికా, ప్రణయ్ రాయ్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఆర్ఆర్‌పిఆర్ లిమిటెడ్‌లో ప్రమోటర్ల వాటాలను కైవసం చేసుకునేందుకు విసిపిఎల్‌కు సెబి అనుమతి అవసరమని ఎన్‌డిటివి ఎక్చేంజీకిచ్చిన ఫైలింగ్‌లో వారు పేర్కొన్నారు. అలాంటి అవసరం లేదని సెబి అధికారులు పేర్కొనడంతో ఈ డీల్‌కు ఐటి శాఖ నుంచి అనుమతులు అవసరమని మరోసారి రాయ్ దంపతులు ఎక్చేంజీకిచ్చిన సమాచారంలో పేర్కొన్నారు. ఐటి శాఖ అధికారులు కూడా అలాంటి అనుమతులేవీ అవసరం లేదని పేర్కొనడంతో వారి ముందు ఇప్పుడు మరో దారిలేకుండా పోయింది. దీంతో వాటాలను అదానీ గ్రూప్‌నకు అప్పగించాల్సి ఉంటుంది.

# డోలో తయారీ సంస్థకు ఫార్మా సంఘం క్లీన్ చిట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** సాధారణ జ్వరం, నొప్పి నివారణ ఔషధమైన డోలో 650 తయారీ సంస్థ, బెంగళూరుకు చెందిన మైక్రోల్యాబ్స్‌కు ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలియన్స్ (ఐపిఏ) క్లీన్ చిట్ ఇచ్చింది. డోలో 650 మాత్రలను సిఫారసు చేసినందుకు గాను వైద్యులకు మైక్రోల్యాబ్స్ పెద్ద మొత్తంలో ప్రోత్సాహ కాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటుండడం విదితమే. రూ.1000 కోట్ల వరకు ఇచ్చిందన్న వార్తలు రాగా, డోలో 650 విక్రయాలనే అన్ని లేవని మైక్రోల్యాబ్స్ ఖండిం చడం విదితమే. దీనిపై ఒక నివేదికను డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్‌స, నేషనల్ ఫార్మాస్యూటి కల్స్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్ పిపిఎ)కి ఐపిఎ సమర్పిం చింది. ఫార్మాస్యూటికల్ మార్కెటింగ్ విధానాల మార్గదర్శకాలను మైక్రోల్యాబ్స్ అనుసరించినట్లు తన నివేదికలో ఐపిఎ తెలిపింది.

# కస్టమర్లకు ఆర్‌బిఐ కొత్త రూల్స్



**ముంబై, సెప్టెంబరు 10:** బ్యాంకింగ్ రంగంలో మోసాలు పెరిగిపోతున్నాయి. దీంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోంది. వినియోగ దారులు మోసాల్లో పడకుండా కొత్త కొత్త నిబంధనలు తీసుకువస్తుం టుంది. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు వివరాలు సురక్షితంగా ఉండేందుకు కార్డు టోకనైజేషన్ విధానాన్ని తీసుకువస్తోంది ఆర్‌బిఐ. దీంతో కార్డుదారులు తమ కార్డును టోకెన్‌గా మార్చుకోవాలి. వ్యాపారి, చెల్లింపు గేట్‌వే కంపెనీ కార్డు చెల్లింపు సమయంలో మీ డేటా, కార్డు వివరాలు సేవ్ చేయలేరు. వీటికి బదులుగా వారు టోకెన్ వివరాలను సేవ్ చేస్తారు. అయితే వాటిని మీరే సృష్టించుకోవచ్చు. ఇందుకు సంబంధించిన తేదీన ఆర్‌బిఐ ఖరారు చేసింది. ఇప్పటి వరకు వచ్చిన అప్‌డేట్ ప్రకారం, ఈ కొత్త నిబంధన అక్టోబరు 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. మీరు కార్డు ద్వారా చెల్లింపులు జరిపినట్లయితే కార్డు వివరాలను టోకెన్‌తో భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ నియమం అమలు చేయాలంటే కొంత సమ యం పడుతుంది. మీరు ఎప్పుడైనా కార్డు చెల్లింపును ప్రాసెస్ చేసిన ప్పుడు కార్డునంబర్, కార్డు సివివి నంబర్, ఎక్స్‌పయిరీ తేదీ వంటివి సులభంగా, వేగంగా చెల్లింపుల కోసం వివరాలు డేటాబేస్‌లో స్టోర్ చేయబడి ఉంటాయి. కానీ భద్రతాపరంగా సురక్షితంకాదు. వినియోగదారుల డేటాను హ్యాకర్లు సులభంగా తెలుసుకునే ప్రమాదం ఉంది. దీని వల్ల హ్యాకర్లు మీ అకౌంట్లో ఉన్న మొత్తాన్ని చోరీ చేసే ప్రమా దం ఉంది. దీంతో ఆర్‌బిఐ ఈ టోకన్ విధానాన్ని తీసుకువస్తోంది. అయితే ఈ విధానం గత నెలకే గడువు ఉండగా, ఇప్పుడు సెప్టెంబరు 30 వరకు పొడిగించింది ఆర్‌బిఐ. ఇక అక్టోబర్ నుంచి అమల్లోకి రానుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.